సెప్టెంబర్ - 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్




# అంతా 'యాప్' మయం! చదువంతా 'ఫ్లాప్' మయం!



ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖమంత్రి సమావేశంలో
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి



డిప్యూటీ సిఎం తో చర్చిస్తున్న జెఏసి నాయకత్వం



సమస్యలపై కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేస్తున్న ఫ్యాప్టో నాయకత్వం



విద్యాశాఖామంత్రితో చర్చిస్తున్న ఫ్యాప్టో నాయకత్వం



ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సిఇఓ తో చర్చలలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



సిపిఎస్ రద్దుపై విద్యాశాఖమంత్రితో జెఏసి నాయకత్వం

## రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం









# ఐక్య ఉపాధ్యాయ

**విద్యా విషయక మాసపత్రిక**

**సెప్టెంబర్ - 2019**

**సంపుటి-45** **సంచిక : 09**



## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ప్రధాన సంపాదకులు

**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు
**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు
**కె.సంజీవరెడ్డి** సంపాదకవర్గ సభ్యులు
**యం.వెంకటేశ్వరరెడ్డి** సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ | - 05 |
| అందరికీ ఆదర్శం | - 06 |
| కాశ్మీర్ - నెల రోజుల తరువాత | - 07 |
| హెల్త్‌కార్డుపై అన్ని రకాల వైద్య సేవలు | - 09 |
| శ్రీశ్రీ చిన్ననాటి చదువులు | - 10 |
| భయపెడుతున్న ఆర్థిక మాంద్యపు భూతం | - 11 |
| ఏపి ఎస్ఇఆర్ & ఎంసి | - 13 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 29 |
| ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు | - 30 |
| జిల్లాల మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 34 |
| సదస్సులు - సమావేశాలు | - 36 |
| గ్రామ / వార్డు సచివాలయాల సదస్సులు | - 44 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 47 |
| నిరసనలు - ధర్నాలు | - 52 |
| ఫ్యాప్టో నిరసనలు | - 54 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**
A/c No.**346402010025027**
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : **www.aputf.org.**
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉపాధ్యాయ వృత్తిని గౌరవించాలి

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఆయన గౌరవార్థం ప్రతియేటా సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఆ రోజున కొందరు ఉపాధ్యాయులను శాలువాలు, దండలతో సత్కరించడం, పొగడ్తలతో ముంచెత్తడం ఒక తంతుగా నిర్వహించడం జరుగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఉపాధ్యాయ ఉద్యమం కారణంగా బతకలేకని బడిపంతులు నుండి సౌకర్యవంతమైన స్థితికి చేరుకోవడం జరిగింది. నాడు జీవన పోరాటంగా జరిగిన ఉద్యమం నేడు బడిపంతులుగానే ఉండనివ్వండి అని పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. బోధనేతర కార్యక్రమాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వైనం. నిత్యం పలు విధాలైన యాప్‌లతో బోధనకు దూరంగా గడపవలసిన పరిస్థితి వచ్చింది.

జాతి నిర్మాణం తరగతి గదులలోనే రూపుదిద్దుకుంటుంది అనే కొఠారి మాటలు నిజం కావటానికి అసలు ఉపాధ్యాయులను తరగతి గదులలో ఉండనిస్తే కదా!

నాటి ఉపాధ్యాయులు సమాజం తలలో నాలుకలా ఉంటే నేటి ఉపాధ్యాయులను సమాజం ముందు దోషిలా నిలబెడుతున్న పాలకుల తీరుని గమనించాల్సిన అవసరం వుంది.

విద్యాపరమైన నిర్ణయాలు చేయవలసిన సమయంలో తాత్సారం చేయడం, ఉపాధ్యాయుల మధ్య వైషమ్యాలు పెరగడానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. కొందరు ఉపాధ్యాయులు సైతం పాలకుల విధానాలు అర్థం చేసుకోలేక ప్రభుత్వం మీద వెళ్ళగక్కాల్సిన కోపాన్ని సంఘాలపై చూపిస్తున్నారు.

పేద బిడ్డలకు నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతులలేమితో ఉపాధ్యాయుల కొరతతో విలవిల్లాడుతుంటే వాటిని అభివృద్ధి చేయాల్సిన పాలకులు తల్లులకు డబ్బులిచ్చేస్తాం, మీ బిడ్డల చదువు మీరే చూసుకోండి అనటం బాధ్యత నుండి తప్పుకోవడమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహించడమే అవుతుంది.

పరీక్షల విధానం లోపభూయిష్టంగా వుంది. ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ ప్రశ్నాపత్రం ఏ విధంగా ఉండబోతోందో నేటివరకు ప్రభుత్వం అధికారికంగా స్పష్టం చేయలేదు. విద్యార్థు లలో, ఉపాధ్యాయులలో ఈ విషయంలో ఆందోళన పెరిగిపోతోంది.

పాఠశాలలను పర్యవేక్షించాల్సిన అధికారుల పోస్టులు ఇన్‌చార్జ్‌లతో నెట్టుకొస్తున్నారు. సర్వీస్ రూల్స్ సాధనలో కోర్టు కేసుల పరిష్కారంలో చూపవలసిన చొరవ చూపడం లేదు. ప్రధానోపాధ్యాయులైతే నిరంతరం వివిధ రకాలైన వివరాలు, యాప్‌లలో భర్తీ చేయడంలోనే మునిగి తేలుతున్నారు. పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్లు లేరు కాని ప్రతి ఒక్కటి కంప్యూటర్ ద్వారా పంపవలసిన పరిస్థితిలో పాఠశాలలో బోధన మీద కానీ, పర్యవేక్షణ మీద కాని దృష్టి పెట్టలేని పరిస్థితిలో వున్నారు.

విద్యాహక్కు చట్టం ప్రకారం ఎన్నికలు, సెన్సెస్ విధులకు మాత్రమే పరిమితం కావలసిన ఉపాధ్యాయులు, రకరకాల పరీక్ష విధులు, అక్రమ డెప్యుటేషన్లతో పాఠశాలలకు దూరంగా ఉంటున్నారు. దీనివలన సమాజంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల స్థానం పలుచన అవుతుంది.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మొక్కుబడిగా, వ్యక్తులుగా గౌరవిస్తే సరిపోదు. మొత్తం ఉపాధ్యాయ వృత్తినే గౌరవప్రదంగా మార్చవలసిన అవసరం వుందని ప్రభుత్వాలు గుర్తెరగాలి. ☯

# జాతీయం అంతర్జాతీయం



సిహెచ్.శ్రీహరి
రాష్ట్ర కార్యదర్శి

### ఆర్టికల్ 370 రద్దు

హఠాత్ పరిణామంగా, ఏదో పిడుగు పడ్డట్టుగా ఆర్టికల్ 370 రద్దు సంఘటన ఆగస్టు 5, 2019 న జరిగింది. దీంతో దేశవ్యాప్తంగా అనేక వాదోపవాదాలకు, చర్చోపచర్చలకు తెరలేచింది. " కాశ్మీర్ మనలో అంతర్భాగమే కదా కలిపేసుకుంటే తప్పేమిటి"అని కొందరంటే, "ఇప్పటికే కలిసే ఉంది కదా, వాళ్లకున్న ప్రత్యేక హక్కును కాలరాయడమే కదా ఇది" అని మరి కొందరు అంటున్నారు. కాశ్మీర్ కళ్ళు, చెవులు, నోరు మూసేసి ఉన్న స్థితిలో (ఒక కోటి ఇరవై లక్షల జనాభాకు 9.5 లక్షల సైన్యం అక్కడ ఉంది) కాశ్మీరీయులు ఏమనుకుంటున్నారో బయటకు ఇంకా ఏమీ తెలీదు. రాళ్లకు తుపాకులకు మధ్య జరిగే యుద్ధ సంఘటనలు తప్ప.

కాశ్మీరీయత్ వారి సంస్కృతి. దాన్ని కాపాడుకోవడానికి వాళ్లకు ప్రాణప్రదమైనవి ఆర్టికల్ 370, 35 (ఏ)లు. అవి రెండూ ఇప్పుడు రద్దు చేయడం జరిగింది. నాలుగు దశాబ్దాలుగా జెకెఎల్ఎఫ్, ఆఫ్ఘనిస్తాన్ ఫండమెంటలిస్ట్‌లు, లష్కరే తోయిబా తదితర గ్రూపులతో అతలాకుతలమైన కాశ్మీర్ పరిణామంతో ఏ మలుపు తీసుకుంటుందో చూడాలి. ప్రచార హోరుల మధ్య, ప్రగల్భాల మధ్య, వక్రీకరణల మధ్య "నడుస్తున్న చరిత్ర" ఏమిటో మధ్యతరగతి బుద్ధిజీవులుగా మనం తెలుసుకోవాలి. భవిష్యత్తులో ఇతర ప్రత్యేక హోదాలు ఉన్న వాటి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

### గ్రీన్ ల్యాండ్‌ను కొంటానంటున్న ట్రంప్!

"గ్రీన్ ల్యాండ్‌ను అమ్మకానికి పెట్టామన్న మాట అర్థరహితం"అని డెన్మార్క్ ప్రధాని ఫెదరిక్సన్ స్పష్టం చేశారు. గ్రీన్లాండ్ దీవిని కొనుగోలు చేసే అంశాన్ని తాము పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పైవిధంగా డెన్మార్క్ ప్రధాని స్పందించారు." గ్రీన్ ల్యాండ్ అమ్మకానికి సిద్ధంగా లేదు. గ్రీన్ ల్యాండ్ డెన్మార్క్ ది కాదు. గ్రీన్ ల్యాండ్ గ్రీన్ ల్యాండ్ దే" అంటూ వివరించారు.

గ్రీన్లాండ్ దీవిని అమ్మడం ఏమిటి? ట్రంప్ కొనడం ఏమిటి? అని మనకు విడ్డూరంగా అనిపించవచ్చు. అమెరికా తన ఆధిపత్య రాజకీయ చదరంగంలో భాగంగా ఇటువంటి పనులు గతంలో చాలానే చేసింది. 1917లో వర్జీనియా దీవుల్ని 25 మిలియన్ల డెన్మార్క్ కరెన్సీ కి (నేడు 500 మిలియన్ల) కొనింది. రష్యా నుండి అలస్కాను 1867 లో 7.2 మిలియన్ల డాలర్లకు, లూసియానా ప్రాంతాన్ని ఫ్రాన్స్ నుండి 1803లో 15 మిలియన్లకు కొనింది.

గ్రీన్ ల్యాండ్ ప్రపంచంలో పెద్ద దీవి అయినా మంచు కారణంగా జనసాంద్రత ఇక్కడ చాలా తక్కువ. మొత్తం జనాభా 56 వేలు మాత్రమే. 88శాతం స్థానిక తెగలు, 12 శాతం డేనిష్ ప్రజలు నివసించే ఈ దీవి డెన్మార్క్ పాలిత ప్రాంతంగా ఉంది. ఆయిల్ నిక్షేపాలు, ఖనిజాల పట్ల ఆసక్తితో ఈ దీవిని అమెరికా 1.3 బిలియన్ల డాలర్లకు సరిపడా బంగారం ఇచ్చి కొంటానంటోంది. 2020 ఎన్నికల్లో కూడా ఈ అంశం తనకు సానుకూలంగా ఉంటుందనేది ట్రంప్ వ్యూహం.

### ఔషధ నిరోధక శక్తిని పెంచుకుంటున్న బ్యాక్టీరియా

యాంటీ బయాటిక్స్‌ను ఎదుర్కొనే శక్తిని బ్యాక్టీరియా శీఘ్రగతిన పెంచు కుంటున్నట్లు ఇటీవల ఒక అధ్యయనంలో బయటపడింది. 99 శాతం కేసుల్లో యాంటీ బయాటిక్సును తట్టుకొనే శక్తిని (drug resistance) బ్యాక్టీరియా పొందినట్లు తేలింది. Sulfamethaxozoleకు వ్యతిరేకంగా 99.8% బ్యాక్టీరియాలు నిరోధక శక్తిని సంతరించుకోగా, neomycin కి 4% మాత్రమే నిరోధకశక్తిని కలిగి ఉన్నాయి. 1980 నుండి 2015వరకు పరిశీలించగా 1980లలో కొన్ని యాంటీ బయాటిక్స్ మాత్రమే బ్యాక్టీరియాను ఎదుర్కొనే శక్తిని తక్కువ మోతాదులో కలిగి ఉండగా,2014 -15 వచ్చేసరికి దాదాపు అన్ని యాంటీ బయాటిక్స్ ను ఎదుర్కొనే శక్తి చాలా ఎక్కువ స్థాయిలో (extensively drug resistence) బ్యాక్టీరియా పొందినట్లు డాక్టర్ బబదోష్ దాస్ పేర్కొన్నారు. ఇది చాలా ప్రమాదకర సంకేతం.

ఔషధాలను ఎదుర్కొనే గుణాన్ని బ్యాక్టీరియా పొందడం యాంటీ బయాటిక్స్‌ను పద్ధతి లేకుండా ఒక వాడడం మూలాన జరిగిందని తెలుస్తోంది. ఇది భవిష్యత్తులో వైద్యానికి పెను సవాలుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

### RBI నిర్వీర్యం!

ఆగస్టు26న రిజర్వు బ్యాంకు తన నిల్వల్లో 1.76 లక్షల కోట్లను కేంద్రానికి బదలాయించింది. ఇలా చేయడం కొత్తేమి కాదు. కానీ ఇంత మొత్తం బదలాయించడమే ఆందోళన కలిగించే అంశం. గత సంవత్సరం 50000కోట్లు, దానికి ముందు సంవత్సరం (2016-17)31000 కోట్లు బదలాయింపు చేయగా ఈ సంవత్సరం ఒక లక్షా 76 వేల కోట్లు బదలాయించారు. ఇది గత సంవత్సరం కంటే 146.8% ఎక్కువ.

సంక్షోభాల నుండి నిలదొక్కుకోడానికి,రూపాయి విలువ స్థిరంగా ఉంచుకోవడానికి ఆర్బీఐ దగ్గర కనీసం ఉండాల్సిన మొత్తంలో నిల్వలు ఉండాలి. భీమన్ జలాన్ కమిటీ 25.4% నుండి 20.8% వరకు ఉండాలని చెప్పింది. ప్రస్తుతం 23.3%నిల్వలు ఉన్నా ఇంత మొత్తంలో గుంజుకోవడం ఆర్బీఐ శక్తిసామర్థ్యాలను బలహీనపరచడం అవుతుంది. ఈ విషయంలోనే గతంలో గవర్నర్ గా పనిచేసిన ఉర్జిత్ పటేల్, డిప్యూటీ గవర్నర్ గా పనిచేసిన విరాల్ ఆచార్య లు ఇంత మొత్తాల బదలాయింపుకు అంగీకరించక రాజీనామా చేశారు. ప్రజలకు సేఫ్ గార్డ్‌గా ఉన్న వ్యవస్థలని నిర్వీర్యం చేస్తున్న క్రమంలో, కాలంలో భాగంగా ఈ సంఘటనను అర్థం చేసుకోవాలి.




# సిపిఎస్ రద్దు చేయాలి - పండిట్, పిఇటి పోస్టులలో ప్రమోషన్లు ఇవ్వాలి

## యుటియఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ డిమాండ్

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు ఆగష్టు 8న గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగాయి. తొలుత యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంతాప తీర్మానాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రవేశ పెట్టారు. సాబ్జీ అధ్యక్షోపన్యాసం చేస్తూ మౌలిక వసతులకోసం ప్రభుత్వం కేటాయించిన 1500 కోట్లు సరిపోవని నిధులు పెంచాలని కోరారు. 2018 జులై నుండి పిఆర్‌సి అమలు ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. అమ్మఒడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2019 ముసాయిదాలో ప్రతిపాదనలు కేంద్రీకరణ దిశగా ఉన్నాయని అన్నారు. విద్యపై కేంద్ర పెత్తనం పెంచేవిధంగా, మత భావనలు చొప్పించేందుకు అనుగుణమైన ప్రమాదకర ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం పన్నుల విధానంలో మార్పు, వైద్య విద్య కమీషన్ ఏర్పాటు, ఆర్‌టిఐలో సవరణలు, నూతన విద్యా విధానం ఇలా అన్ని రంగాల్లో కేంద్రం పెత్తనం పెంచుకోవడానికి ప్రయత్ని స్తోందన్నారు.

భారత లౌకిక తత్వానికి బిజెపి విధానాలు భంగకరమన్నారు. జాతీయ విద్యా విధానం ముసాయిదా ప్రకారం ఉన్నత విద్య ప్రైవేటీకరణ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అనుబంధ కళాశాలల రద్దు చేయాలనే ప్రతిపాదన ప్రైవేటీకరణకు దారి తీస్తుందన్నారు. యుజిసి, ఎన్‌సిటిఇ రద్దు వంటివి కూడా ప్రైవేటీకరణను ప్రోత్సహించడానికే అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం తన గుప్పెట్లో తీసుకోవాలనే ప్రయత్నం ప్రమాదకరమన్నారు. ఆర్టికల్ 370 రద్దు గురించి మాట్లాడుతూ ఇది ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమన్నారు. సమాఖ్య విధానానికి తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వ చర్య ఉందని, జమ్మూకాశ్మీర్ ప్రజల మనోభావాలను చర్చించలేదని అన్నారు. ప్రజా సమస్యల నుండి దృష్టి మరలించడానికే ఇటువంటి అంశాలు ముందుకు తీసుకు వస్తున్నా రన్నారు.

అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో ప్రమాదకర మార్పులు తెస్తున్నారని, ఉపాధ్యాయ ఉద్యమం అప్రమత్తంగా ఉండాలన్నారు. యుటియఫ్ స్వతంత్రంగాను, ఐక్య ఉద్యమాల్లోనూ చురుకుగా ఉందని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పాఠశాలల అభివృద్ధికి యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అంకితమై పని చేయాలని అన్నారు. మారుతున్న పరిణామాల పట్ల ఉపా ధ్యాయులను చైతన్య పరచాలని, విస్తృతంగా సభలు, సమావేశాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. ఇటీవల విద్యాశాఖ తీసుకునే నిర్ణయాలు, ఇచ్చే ఉత్తర్వులు ఉపాధ్యాయుల మధ్య విభేదాలు సృష్టించేవిగా ఉన్నాయని అన్నారు. కొందరు సమస్యల వారీ సంఘాలు పెట్టడం పాలకులకు కొందరు అధికారులకు ప్రయోజనకరంగా ఉందని ఉపాధ్యాయులు ఐక్యంగా ఇటువంటి పరిణామాలన్ని ఎదుర్కో వాలని అన్నారు.

రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు ఆర్థిక నివేదికను, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు స్టడీ సర్కిల్ నివేదికను, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ రిపోర్టును, ఐక్య ఉపాధ్యాయ నివేదికను ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు ప్రవేశ పెట్టారు.

తదుపరి నివేదికలపై జిల్లాలవారీగా చర్చలలో పాల్గొన్నారు. ఎస్.మురళీమోహనరావు(విజయనగరం), ఎస్.వి.వి.రమణయ్య (అనంతపురం), రెడ్డి మోహనరావు (శ్రీకాకుళం), ఎస్.జాబీర్ (కడప), జి.చిన్నబ్బాయి (విశాఖపట్నం), జె.యల్లప్ప(కర్నూలు), టి.కామేశ్వరరావు (తూర్పుగోదావరి), జి.వి.రమణ (చిత్తూరు), బి.గోపీమూర్తి

**(తరువాయి 8వ పేజీ )**



# అందరికీ ఆదర్శం... కాజులూరు. శ్రీరామనగర్ కాలనీ... పాఠశాల

ఇది గత ఆరేళ్ళక్రితం వరకు అన్ని పాఠశాలల్లాగే ఉపాధ్యాయులు రెండు తరగతి గదులతో కూడిన ఒక సాధారణ పాఠశాల. కానీ ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న అత్యుత్తమ పాఠశాలల్లో ఒకటిగా నిలు స్తోంది. ఈ ఆరేళ్ళలో ఈ మార్పు ఎలా వచ్చిందో ఒకసారి చూద్దాం... 2013 సం॥ మే నెలలో జరిగిన బదిలీలలో ఈ పాఠశాలకు ప్రత్తి పాడు మండలం నుండి ఎస్.ఎస్.వి.చలపతి అనే ఉపాధ్యాయుడు బదిలీపై వచ్చి ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు తీసుకున్నారు. జూన్ నెలలో బడి తీసేటప్పటికి పాఠశాలలో మిగిలిన పిల్లలు 35 మంది. ఆ సంవత్సరం వేసవి సెలవుల్లోనే అంగన్వాడీ టీచర్ మరియు గ్రామ పెద్దల సహకారంతో కాలనీ అంతా తిరిగి పిల్లల సంఖ్యను 48కి తీసుకువెళ్ళారు. అంతే అక్కడి నుండి ప్రతి సంవత్సరం పిల్లల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తూనే ఉంది. 2013-14లో 48; 2014-15 సం॥లో 54; 2015-16 సం॥లో 63; 2016-17లో 72; 2017-18 సం॥లో 78; 2018-19 సం॥లో 87 మరియు ఈ సంవత్సరం 135గా నమోదు అయింది. 2015లో పిల్లల సంఖ్య పెరగడంతో ప్రభుత్వం మూడవ పోస్ట్ మంజూరు చేయడంతో ఉపాధ్యాయుల సంఖ్య మూడుకి పెరిగింది. 2016-17 విద్యా సంవత్సరంలో అప్పటి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.నరసింహారావు ఈ పాఠశాల ఉపాధ్యాయుల కోరికమేరకు ఆంగ్ల మాధ్యమం మంజూరు చేయడంతో పిల్లల సంఖ్య బాగా పెరిగింది. ప్రస్తుతం పాఠశాలలో లేని సదుపాయం అంటూ ఏమీ లేదు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎస్.వి.చలపతి తన తండ్రి శిష్టా సత్యనారాయణ మూర్తి పేరు మీద ఏర్పాటు చేసిన "శిష్టాస్ చారిటీస్" అనే సంస్థ ద్వారా మరియు కాజులూరు గ్రామానికి చెందిన విశ్రాంత గ్రంథాలయ అధికారి అన్యం గోవిందు కుమార్ మరియు లండన్‌లో నివసిస్తున్న అన్యం శ్రీరామచంద్రమూర్తి.... అమెరికాలో నివసిస్తున్న చలపతి మాస్టారు బాల్య స్నేహితుడు దేవులపల్లి వెంకట రమణమూర్తి... న్యూజిలాండ్‌లో నివసిస్తున్న కంచర్ల సత్యనారాయణ అనే మరో మిత్రుడి సహకారంతో... మరియు ఓఎన్‌జిసి వంటి సంస్థల ఆర్థిక సహకారంతో ... మరియు కాలనీ యువకులు సలాది వీరబాబు, నామా శ్రీనివాసు, పాఠశాల యాజమాన్య కమిటీ మరియు గ్రామస్తుల సహకారంతో ఇప్పటివరకు సుమారు 18 లక్షలకుపైగా అభివృద్ధి కార్యక్రమాలు పాఠశాలలో అమలు చేసారు.


విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఫర్నిచర్, మినరల్ వాటర్, కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ సదుపాయం, 56 అంగుళాల కలర్ టి.వి., డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన, పాఠశాలలో లక్ష రూపాయలతో నిర్మించిన ఆడిటోరియం (కళా వేదిక), పాఠశాలలో విద్యార్థులు నడవడానికి వీలుగా సిమెంట్ రోడ్డు, చక్కని రంగుల బొమ్మలతో కూడిన ప్రహరీగోడ, పాఠశాల లోపల ఉపాధ్యా యులు స్వయంగా తయారుచేసిన టి.ఎల్. ఎమ్. పాఠశాలలో గాంధీజీ, సరస్వతి, వివేకానంద, నాలుగు సింహాలు, భారత దేశం వంటి విగ్రహాలు, సిమెంట్‌తో నిర్మించిన జారుడుబల్ల పాఠశాల అంతా రకరకాల చెట్లతో పచ్చదనం, పాఠశాలలో చేపలు, తాబేళ్ళ కోసం ఒక కొలను, విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్‌లు, నోటు పుస్తకాలు, ఇతర విద్యా సంబంధ వస్తువులు, ప్రతి సంవత్సరం పాఠశాల కార్యక్రమాలతో కూడిన క్యాలెండర్ ఇలా అన్ని సదుపాయాలతో ఉన్నది.

ఈ పాఠశాలలో ఇంకా చెప్పుకోదగిన విషయం ఏమిటంటే పాఠశాల నిజాయితీ దుకాణం. పాఠశాల విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పుస్తకాలు, పలకలు వంటి పాఠశాల నిజాయితీ దుకాణంలో ఉంచి అక్కడ ఒక డ్రాప్ బాక్స్ పెట్టి ఉంచుతారు. వస్తువుల యొక్క రేట్లు అక్కడ నమోదుచేసి ఉంచారు. విద్యార్థులు తమకు కావలసిన వస్తువును తీసుకుని ధరల పట్టిక ప్రకారం డ్రాప్‌బాక్స్‌లో డబ్బులు వేసి ఆ వస్తువును తీసుకుంటారు. విద్యార్థులలో నిజాయితీ పెరగ డానికి ఇది ఎంతో తోడ్పడుతుంది. పాఠశాలలో అమలు చేస్తున్న సంచయిక పథకం పిల్లల్లో పొదుపు చేసే లక్షణాన్ని పెంపొందిస్తోంది. అదే విధంగా పాఠశాలలో చాకొలెట్ బాక్స్ ప్రారంభించి పిల్లలకు ఇవ్వడం, తీసుకోవడం అనే భావాన్ని పెంపొందిస్తున్నారు. అదే విధంగా విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న యూనిఫారంతో బాటు ప్రతి బుధవారం తెలుపురంగు యూనిఫారం మరియు తెలుపు రంగు బూట్లతో పాఠశాల వస్తారు. విద్యార్థులు బాగా పెరగడంతో ఈ సంవత్సరం విద్యాశాఖాధికారులు మరొక ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యుటేషన్ మీద ఈ పాఠశాలకు మంజూరు చేసారు.

సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులు ఆటోలమీద వెళ్తుంటారు. కానీ చుట్టుపక్కల నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఊళ్ళనుండి కూడా ఈ పాఠశాలకు 70మంది విద్యార్థులు ఆటోలు కట్టించుకుని మరీ వస్తున్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో వున్న తరగతి గదులు చాలకపోవడంతో ఇక పాఠశాలలో సీట్లు లేవు, విద్యార్థులను చేర్చుకోలేము అని బోర్డు పెట్టారు. ఈ పాఠశాలను మన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావులు కూడా సందర్శించి అభినందించారు.

ఇప్పటివరకు ఈ పాఠశాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర విద్యాశాఖాధికారులు ఈ పాఠశాల ఇతర పాఠశాలకు మార్గదర్శకం అనే కితాము ఇచ్చారు. అందుకే యస్.ఆర్.నగర్ పాఠశాల అందరికీ ఆదర్శం. ☯

# కాశ్మీర్ - నెల రోజుల తర్వాత




2019 ఆగస్టు ఐదున కాశ్మీరు రాష్ట్ర హోదా కోల్పోయింది. రెండు ముక్కలైంది. ప్రత్యేక హోదాను, స్వయంప్రతిపత్తిని కూడా కోల్పోయింది. '70 ఏళ్లుగా ఎవ్వరూ చేయలేకపోయిన ఘనకార్యాన్ని మేం చేయగలిగాం.' అని జబ్బలు చరుచుకున్నారు మోడీ, షా ద్వయం. ఈ ఘనకార్యాన్ని సాధించినందుకు వారిని దేశంలో అభినందించిన వారూ తక్కువేమీ కాదు. ఆ తర్వాత కొద్ది రోజులకే మోడీ దేశాన్ని ఉద్దేశించి టివిల్లో ప్రసంగించారు. ఈ ప్రసంగంలో రాబోయే రోజుల్లో కాశ్మీరు వేగంగా అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని, కేంద్రప్రభుత్వం వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు కాశ్మీరువైపు ప్రవహించేటట్టు చేస్తుందని, వేల ప్రభుత్వోద్యోగాలను కల్పించనుందని, కాశ్మీరు ప్రజలు సుఖసంతోషాలతో జీవించ బోతున్నారని... ఇలా చాలా చెప్పారు.



ఎం.వి.ఎస్.శర్మ
మాజీ శాసనమండలి సభ్యులు

2014 ఎన్నికల సందర్భంగా తిరుపతి సభలో ఆంధ్రప్రజలకూ ఇలాంటి కబుర్లే చాలా చెప్పారు మోడీ. ప్రత్యేక హోదా కల్పిస్తామని, నిధుల వరద పారబో తోందని... ఇలా చాలా చెప్పిపోయారు. తీరా గెలిచాక గుప్పెడు మట్టి, ముంతతో నీళ్లు మన మొఖాన కొట్టి వాటితో సరిపెట్టుకోమన్నారు. అందుచేత మోడీ ప్రసంగాలకు తెలియని జనమెవరన్నా మోసపోవచ్చు గానీ, తెలిసి బుర్రలు బొప్పి కట్టించుకున్న తెలుగు వాళ్లు మరిచిపోగలరా?

పెద్ద నోట్ల రద్దు ప్రకటన చేశాక కూడా మోడీ దేశ ప్రజల నుద్దేశించి చేసిన ప్రసంగాన్ని ఎవరైనా మరిచిపోగలరా? నల్లడబ్బు వెలికి తీస్తానన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తానన్నారు. ప్రతి పేదవాడి ఖాతాలోనూ వేల రూపాయలు జమ చేస్తామన్నారు. 'ఏభై రోజుల్లో నేను చెప్పింది చేయలేకపోతే నన్ను ఉరి తీయండి!' అని కూడా అన్నారు. ఈ మాటల్ని ఇప్పటికీ చెప్పుకుంటున్నాం కదా!

ఐనా, మన బలహీనత ఏమిటో బాగా తెలుసు. 'దేశభక్తి' పేరు చెప్పి తాను ఏంచేసినా ఆ భరతమాతను తల్చుకొని ఉప్పొంగిన గుండెలతో మనం మోడీని క్షమించేసి, అక్కడితో ఆగకుండా ఇంద్రుడనీ, చంద్రుడనీ పొగిడేసి... ఇంకా ఏదైనా చేసిపారేస్తాం అని మోడీకి తెలుసు. అమిత్ షాకూ తెలుసు. అజిత్ ధోవల్‌కీ తెలుసు.

ఇంతకీ కాశ్మీర్ మీద నిర్ణయం జరిగిపోయి నెల రోజులైంది. ఈ కాశ్మీరీయులు – మన సోదర భారతీయులు ఎలా ఉన్నారు?

తొమ్మిది లక్షల ఏభై వేల మంది సాయుధ బలగాలు కాశ్మీర్ రాష్ట్రంలో మోహరించి ఉన్నాయి. నేటికీ ఒక్క దళాన్ని కూడా వెనక్కి తేలేదు. కాశ్మీరు ప్రజలు సంతోషంతో, ఆనందంతో ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించినది నిజమే అయితే, ఇంతమంది సాయుధ సైనికులెందుకు? పాకిస్తాన్‌తో యుద్ధం జరిగినప్పుడు కూడా ఇంతమంది లేరు.!

మన భారతీయ మీడియా... కాశ్మీర్‌లో అంతా ప్రశాంతంగా ఉందని, ప్రజలు మామూలు జీవితాలనే హాయిగా గొడవలు లేకుండా గడుపుతున్నారని తెగ ప్రచారం చేసేసింది. టీవీల్లో యాంకర్ ఒకపక్క పరిస్థితి సజావుగానే ఉందంటూ చెప్పేస్తూ ఉంటే, వెనుక చూపించే విజువల్స్‌లో బందుపడిన దుకాణా సముదాయాలు, రోడ్లమీద బారికేడ్లు, వాటిపక్కన యూనిఫారాల్లో ఆర్మీ, నిర్మానుష్యంగా రోడ్లు కనబడుతూనే ఉన్నాయి.

ఇదీ ప్రశాంతత!

కానీ, విదేశీ ఛానళ్లలోని వార్తా కథనాల్లో నిబద్ధతకు కట్టుబడిన బిబిసి వంటి ఛానళ్లు ఊరుకోలేదు. రాయిటర్స్ వార్తా సంస్థ ఆగస్టు తొమ్మిదో తేదీన ప్రచురించిన వార్తలో శ్రీనగర్‌లోని 'సోరా' ఏరియాలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పదివేల మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చారని, టియర్ గ్యాస్, పిల్లెట్ గన్స్‌తో ఆర్మీ వారిని ఎదుర్కొందని తెలిపారు. ఈ వార్త శుద్ధ అబద్ధం అని ప్రభుత్వ హోంశాఖ ప్రతినిధి ఆ మర్నాడు ఖండించారు. ఇదే వార్తను బిబిసి కూడా ప్రసారం చేసింది. ఆ వార్తతోపాటు వీడియో క్లిప్పింగులనూ ప్రసారం చేసింది. ప్రభుత్వం ఖండించినా, బిబిసి మాత్రం తాము ప్రసారం చేసిన వార్తకే కట్టుబడి ఉన్నామంటూ సవాలు చేసింది. రాయిటర్స్, బిబిసి, ఎసోసియేటెడ్ ఫ్రీ ప్రెస్ వంటివి గట్టిగా నిలబడటంతో ప్రభుత్వం తిరిగి ఆగస్టు 13న సోరాలో నిరసన ప్రదర్శనలు జరిగిన మాట నిజమేనని అంగీకరిస్తూ ప్రకటన చేయాల్సి వచ్చింది. కాశ్మీర్‌లోయ నుండి దేశరాజధానికి వచ్చి ఇక్కడ ప్రతిపక్షనేతలను కలిసి తమగోడు వెళ్లబోసుకుంటున్న వారు ఉన్నారు. అనంతనాగ్ జిల్లా నుంచి వచ్చిన ఇక్బాల్ అహ్మద్ చెప్పిన దాని ప్రకారం ఇప్పటికీ కాశ్మీర్ ప్రజలకు టెలిఫోన్ సౌకర్యం, ఇంటర్నెట్, వార్తా పత్రికలు వేటినీ పునరుద్ధరించలేదు. మొత్తం శ్రీనగర్ పట్టణంలో కేవలం 300 ల్యాండ్‌లైన్స్ మాత్రమే పనిచేస్తున్నాయి. తమ బంధువులకు క్షేమసమాచార వార్తలు కూడా చెప్పలేని పరిస్థితిలో కాశ్మీర్ ప్రజలు ఉన్నారు.

జూన్ నుంచి కూడా కాశ్మీర్‌లో రేషన్ సరుకుల పంపిణీ దెబ్బతిన్నదని, బయట కొందామంటే దుకాణాలు బంద్ అయి ఉంటున్నాయని, ఇక కొద్దిరోజుల్లోనే కాశ్మీర్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు తిండిదొరక్క ఆకలిచావులు సంభవించే పరిస్థితి ఉందని వారు

చెబుతున్నారు. ముఖ్యంగా గిరిజన తండాల్లో పరిస్థితి ఘోరంగా ఉంది. ఇది ఆపిల్ పండ్లు కోతకు పెద్దఎత్తున కూలీలను పనిలో పెట్టుకునే కాలం. బాదం పిస్తా వంటివి ఏరేందుకు పనులు దొరికే కాలమూ ఇదే. దీని తర్వాత ధాన్యం కోతల పనులు వస్తాయి. ఈ రెండు నెల కాలంలో దొరికే కూలితోనే పేదలు ఆరు నెలలపాటు బతుకుతారు. కానీ, ప్రస్తుత నిర్బంధ పరిస్థితుల్లో పనులకు పిలిచే వారే లేరు. పేదల భవిష్యత్తు ఏమిటో తెలియని అగమ్యగోచర పరిస్థితి నెలకొంది కాశ్మీర్‌లో.

ఈ భయంకరమైన నిజాలు తక్కిన దేశంలోని ప్రజలకు తెలియకుండా తన పెంపుడు మీడియాతో బూటకపు ప్రచారాన్ని సాగిస్తోంది ప్రభుత్వం.

70 ఏళ్ల క్రితం కాశ్మీర్ ప్రజలు తాము పాకిస్తాన్‌లో కలవమని, లౌకిక భారతదేశంతోనే ఉంటామని చెప్పారు. అలా చెప్పిన వారిలో పాకిస్తాన్ వైపు నుంచి జరిగిన దురాక్రమణను ఆనాడు ఎదిరించిన కాశ్మీరీయులలో 80 శాతంపైగా ముస్లిమ్ మతస్తులే ఉన్నారు. వారికి భరోసా కల్పించి, తక్కిన దేశం అంతా కాశ్మీరీయుల వెంట ఉందన్న విశ్వాసాన్ని కల్పించాల్సిన ప్రభుత్వమే కాశ్మీర్ హోదాను, స్వయం ప్రతిపత్తిని రద్దు చేసి మిలటరీ బలంతో పెత్తనం సాగిస్తోంది. ఇది మనముందున్న చేదు నిజం.. 'ఈ దేశం నాది కాదు' అన్న భావన అక్కడ కాశ్మీరీ యువతలో కలిగితే ఆ పాపం ఎవరిది? ఆలోచించండి..!

దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుజులోయ్! అన్నాడు గురజాడ. కానీ, మోడీకి, అమిత్ షాకి 80 లక్షల మంది కాశ్మీరీ ప్రజలు కనపడటం లేదు. ఒకవేళ కనపడినా ఉగ్రవాదుల్లా మాత్రమే కనిపిస్తున్నారు..! మనం కూడా ఆ విధంగానే మన సోదర భారతీయుల్ని చూద్దామా?

రోజూ స్కూల్లో 'భారతీయులందరూ నా సోదరీ, సోదరులు' అని ప్రతిజ్ఞలో చెప్పిస్తున్నాం కదా..! దానర్థం ఏమిటో ఆలోచించండి..!

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

**(5వ పేజీ తరువాయి)**

## సిపిఎస్ రద్దు - పండిట్, పిఇటి పోస్టులలో ప్రమోషన్లు ఇవ్వాలి



(పశ్చిమగోదావరి), ఎన్.నవకోటేశ్వరరావు (నెల్లూరు), ఎస్.పి. మనోహర్‌కుమార్ (కృష్ణా), ఓ.వీ.వీరారెడ్డి (ప్రకాశం), కె.నాగ మల్లేశ్వరరావు (గుంటూరు) చర్చలలో పాల్గొన్నారు. నివేదికలను, పలు తీర్మానాలను ఆమోదించారు.

ఈ కౌన్సిల్ సమావేశంలో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్. అరుణకుమారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి ఆతిథ్యమిచ్చిన గుంటూరు జిల్లా శాఖను కౌన్సిల్ సమావేశం అభినందించింది.

**యు.టి.ఎఫ్. రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశ తీర్మానాలు :**

1. దసరా సెలవులలో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలి.
2. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలి.
3. అప్ గ్రేడ్ అయిన పండిట్, పిఈటీ పోస్టులలో అర్హత కల్గిన కేటగిరీ 3 ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇవ్వాలి.
4. అన్ని అక్రమ డెప్యుటేషన్స్ రద్దు చేయాలి. ప్రస్తుత రోలు ప్రకారం పని సర్దుబాటు చేపట్టాలి.
5. 398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
6. అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయుటకు మెగా డి.యస్.సి.ని వెంటనే ప్రకటించాలి.
7. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. ప్రమోషన్స్, నియామకాలు చేపట్టాలి. విద్యార్థులకు యూనిఫాం, షూస్, పుస్తకాలు ఇవ్వాలి.
8. అప్ గ్రేడెడ్ పాఠశాలలకు గ్రేడ్-2 హెచ్.ఎం పోస్టులు మంజూరు చేయాలి. అవసరమైన చోట స్కూల్ అసిస్టెంట్లను ఇవ్వాలి.
9. మున్సిపల్ ఉపాధ్యాయులకు జి.పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలి. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఎస్‌జిటి పోస్టులు అప్ గ్రేడ్ చేయాలి.
10. మధ్యాహ్న భోజన విషయంలో ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా స్థానిక ఏజెన్సీ లను కొనసాగించాలి.
11. ప్రాథమిక పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలి. తరగతికి ఒక గది ఉండేలా చూడాలి.
12. ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో విధిగా ప్రత్యేక ఉపాధ్యా యులను నియమించాలి.
13. ఇప్పటికీ ఇవ్వని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు, షూస్ వెంటనే ఇవ్వాలి.

# హెల్త్‌కార్డుపై అన్ని రకాల వైద్య సేవలు అందించాలి

## ఇహెచ్ఎస్ కమిటీ సమావేశంలో యుటియఫ్



షేక్ సాబ్జీ
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

ఆగష్టు 16న ఉదయం 11 గంటలకు గుంటూరులోని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సిఇఓ అధ్యక్షతన ఇహెచ్ఎస్ ట్రస్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యు.టి.యఫ్ తరఫున ఇహెచ్ఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మరియు ఏపీఎన్జీవో, రెవెన్యూ, సెక్రటేరియేట్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, ఎస్‌టియు, ఏపిటిఎఫ్, సంఘాలు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.


**సమావేశంలో చర్చించిన ముఖ్యమైన అంశాలు ....**

1. ప్రస్తుతమువున్న హెల్త్ కార్డులతో అన్నిహాస్పిటల్స్ నందు అన్నిరకాల వైద్య సేవలు అందించే విధంగా స్కీమ్ ను అమలు చేయాలని అన్ని సంఘాలు కోరాయి. దీనికి గాను అవసరమైతే ఎంప్లాయిస్ కాంట్రిబ్యూషన్ పెంపుదలకు అభ్యంతరము లేదని తెలియ పరచటం జరిగింది. నిధులు కొరత కారణంగా బిల్లులు బకాయిలు ఉండటం వలన ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని బకాయిల చెల్లింపు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.
2. ప్రస్తుతమువున్న రెండుస్లాబుల విధానం ఎత్తివేసి అందరికీ ఒకే రకమైన వైద్య సేవలు అందేవిధంగా కాంట్రిబ్యూషన్ (సబ్ స్క్రిప్షన్) బేసిక్ పేలో పర్సెంటేజ్ (0.3% నుండి 0.5% మధ్య)ను అవసరమైన నిధులు మేరకు నిర్ణయించాలని చర్చ జరిగింది.
3. వన్ టైమ్ మాస్టర్ చెకప్ పూర్తిగా ప్రభుత్వ నిధులతో చేయించాలని కోరాము. 40 సం॥లు దాటిన వారికీ మాస్టర్ చెకప్‌కు 92 కోట్లు అవుతుంది. 50% ఎంప్లాయిస్, 50% ప్రభుత్వము భరించే విధంగా ప్రతిపాదనలు పంపుతామన్నారు.
4. హెల్త్ కార్డులు మరియు మెడికల్ రీయింబర్స్‌మెంట్ వైద్య ఖర్చులు 2017-18లో 396.18 కోట్లు 2018-19లో 407.68 కోట్లు అయింది. దీనిని దృష్టిలో వుంచుకుని ఉద్యోగులు షేర్ 200 కోట్లు వుండేవిధంగా కాంట్రిబ్యూషన్ నిర్ణయించాలని అన్నారు.
5. ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, గురుకులాలు, గ్రంధాలయ ఉద్యోగులు ఉపాధ్యాయులకు కార్డులు జారీ చేయుటకు అవసరమైన డేటా కోసం సిఎఫ్ఎంఎస్ మరియు సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు రాసినట్లు తెలిపారు. డేటా రాగానే కార్డులు జారీ చేస్తామని తెలిపారు.
6. కాలిపోయిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు క్లెయిమ్ చెల్లించుటకు డూప్లికేట్ బిల్లులపై ప్రభుత్వం నుండి ఆమోదం కోసం వ్రాసామని దానికి సంబంధించిన ఉత్తర్వులు అందగానే సదరు క్లెయిమ్స్ మంజూరు కొరకు చర్యలు తీసుకుంటామన్నారు.
7. డాక్టర్ల కొరత కారణంగా ఆరు నెలలగా పెండింగ్‌లో ఉన్న 2700 ఫైల్స్‌ను 15 పనిదినాలలో పూర్తిచేయుటకు వీలుగా డాక్టర్లను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలో పూర్తిగా క్లియర్ చేస్తామని తెలిపారు.
8. ప్రతి హాస్పిటల్‌నందు ఇహెచ్ఎస్‌పై అందే వైద్య సేవల వివరాలు బోర్డు ప్రదర్శన చేయిస్తామని హెల్త్ కార్డులపై వైద్యం నిరాకరించిన హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటామని, అటువంటి ఫిర్యాదులు **ceoap@ysraarogyasri. ap.gov.in**కు మెయిల్ చేయాలన్నారు.
9. లక్షరూపాయలవరకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లయిమ్స్ డిసిహెచ్ఎస్ స్థాయిలో పరిష్కారం చేయడానికి తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.
10. జిల్లా స్థాయి ఇహెచ్ఎస్ మేనేజ్‌మెంటుకు కమిటీ సమావేశాలు ప్రతి 3 నెలలకొకసారి నిర్వహిస్తారు.
11. డిసెంబర్ 31 లోపు హెల్త్ కార్డుల కుటుంబానికి ఒక క్యూ.ఆర్. కోడ్ వున్న కార్డు జారీచేస్తారు. కుటుంబ సభ్యులకు ఈ కార్డుపై వైద్య సేవలందిస్తారు.
12. హాస్పిటల్స్ ప్రీ ఆథరైజేషన్ వైద్య సేవలు అందించడాన్ని తొలగించి పోస్ట్ ఆథరైజేషన్ ఇచ్చే విధంగా మార్పు చేయాలని కోరాం.
13. త్వరలో సిఎస్ మరియు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇహెచ్ఎస్ స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి చర్చించిన అంశాలు అమలుకు తగు చర్యలు చేపడతామని తెలిపారు.
14. ఇహెచ్ఎస్ ఆరోగ్యశ్రీ స్కీమ్‌లో హాస్పిటల్స్ అన్నింటికి వారు అందించే వైద్య సేవలననుసరించే గ్రేడింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **-సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# శ్రీశ్రీ చిన్ననాటి చదువు



నా అయిదో ఏట తిరుపతిలో ఉపనయనమూ, విశాఖపట్నంలో అక్షరాభ్యాసమూ జరిగాయి. చిన్నప్పటినుండీ నాది ఎడం చెయ్యి వాటం. అక్షరాలు కూడా ఎడం చేతితోనే రాస్తుండేవాణ్ణి. ఎలాగో మా నాన్న ఆ అలవాటు తప్పించాడు.

×××

గోదావరయ్య ఒక స్కూలు మాస్టరు. బతకలేక బడిపంతులనే మాటకు ఆయనే ప్రత్యక్ష నిదర్శనం. ఎవరికైనా చదువు చెప్పేవాడా అంటే అదో సందేహమే! అతనొక మాస్టరూ కాదు, అతనికో స్కూలూ లేదు. స్కూళ్ళ తనిఖీ అధికారి వస్తాడంటే కొంతమంది కుర్రాళ్లను పోగుచేసి అప్పటికప్పుడే ఒక వీధి బడిని సృష్టించేవాడు. తర్వాత అది అంతర్ధానమయిపోయేది. అధికారి చెయ్యి తడిచేసి, అతడిప్పించే గ్రాంట్‌ను గోదావరయ్య మాస్టరు తన జేబులో వేసుకునే వాడని నేను రాస్తే అది అబద్ధమే అవుతుంది. ఎంచేతనంటే అటువంటి దృశ్యాన్నెప్పుడూ నా కళ్లతో నేనయితే చూడలేదు.

అపర బ్రహ్మపదార్థంలాంటి గోదావరయ్య బడిలో నాలుగేళ్లలోపు వయస్సులో నాకు తొలిసారిగా అక్షరాభ్యాసమయింది. అయితే అందుకో పలకా లేదు, బలపమూ లేదు. గుంట ఓనమాలు అంతకన్నా కావు. (బియ్యంలో పసుపుకొమ్ముతో 'ఓం నమఃశివాయ' అని దిద్దడం నా అయిదోయేట జరిగిన అక్షరాభ్యాసం)

సాధారణంగా చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే భయపడతారు. ఏడుస్తారు. నాకాభయం లేకపోవడానికి, ఏడుపు రాకపోవడానికి గోదావరయ్య మాస్టరే కారణం. కాబట్టి అతనికి నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

అక్షరాభ్యాసానికి ముందు నా చదువు రంగులతోనూ, గీతలతోనూ ప్రారంభమయింది. రంగుసుద్దముక్కలతో గోడలనిండా బొమ్మలు గీసేవాణ్ణి, ఇల్లంతా ఖరాబు చేస్తున్నానని నాకు తెలియదు. నేను వేసిన బొమ్మలు నా మట్టుకు నాకు బాగానే కనబడేవి. చూసిన వాళ్లు కూడా చాలా బాగున్నాయనేసరికి నేనో గొప్ప చిత్రకారుణ్ణయి పోయాననుకున్నాను. నా కోసం మా నాన్న ప్రత్యేకంగా మా మేడ మీద ఒక మూల ఓ చిన్న నల్లబల్ల కట్టించాడు. (ఇంటిగోడల్ని నా దాడినుంచి రక్షించడానికే ఈ పనిచేసి ఉండవచ్చును. అయినా గంటల తరబడి ఆ నల్లబల్ల ముందు నాకు కాలక్షేపం జరిగేది)

ఆ తర్వాత మా నాన్న ఎన్నో నీటి రంగుల, కుంచెల పెట్టెలు కొనిపెట్టాడు. వాటితో ఎక్కువగా జంతువుల బొమ్మలూ, చెట్ల బొమ్మలూ చిత్రించేవాణ్ని. ఒక మారు వరుసగా నాలుగు చెట్లు చిత్రించి దాన్ని 'అడివి' అని పిలవాలన్నాను. మా రమణయ్య మామయ్య నన్ను తీవ్రంగా విమర్శించాడు. అరణ్యంలో వృక్షాలు పటాలంలో సిపాయిల్లాగ వరుసగా నిలబడవన్నాడు. ఆకుపచ్చ రంగులో కూడా అనేకానేక ఛ్ఛాయాభేదాలుంటాయన్నాడు. చిత్ర లేఖనంలో ఇన్ని చిక్కులున్నాయా అని అప్పుడనుకున్నాన్నేను.

ఆ రోజుల్లోనే, నేనో గొప్ప చిత్రకారుణ్ణయిపోవాలనీ, చిత్ర లేఖనంలో ఉన్నత శిఖరాలందుకోవడమే నా జీవిత ధ్యేయం చేసుకోవాలనీ అనుకున్నట్లు రాశానంటే అది అబద్ధమే అవుతుంది. ఎందుచేతనంటే నేనెప్పుడూ అలా అనుకోలేదు. అసలు ఇదో జీవితమనీ, దీనికో ధ్యేయం ఉంటుందనీ అప్పట్లో నాకు తెలియనే తెలియదు! నేనేది అడిగితే అది మా నాన్న తెచ్చేవాడు లేదా తెప్పించేవాడు. వాటర్ కలర్స్ కావాలన్నాను. కొనిపెట్టేడు. సరదాగా ఏవో బొమ్మలు వేసేవాణ్ణి! అలా కొంతకాలం సాగింది. ఆ పిమ్మట ఆ అధ్యాయం ముగిసింది! అంతే!

1918లో నా ఎనిమిదో యేట శివరామయ్యగారి స్కూలులో లడ్డుండలు పంచి పెట్టినప్పుడు ఏదో పెద్దయుద్ధం ముగిసిపోయినట్లు తెలిసింది.

శివరామయ్యగారి స్కూలులోనే నా విద్యాభ్యాసం 1915లో ప్రారంభమై 1920 దాకా సాగింది. ఇంగ్లాండులో ఈటన్ స్కూలు ఎలాంటిదో విశాఖపట్టణంలో ఈ స్కూలు అలాంటిది. శివరామయ్య మేస్టారంటే మా అందరికీ సింహస్వప్నం. ఆయన చేతిలో నేనెప్పుడూ దెబ్బలు తినలేదు. అయినా ఏదో భయం.

××××

1915లో శివరామయ్య స్కూలులో ఒకటో తరగతి మొదలు 1920లో మిసెస్ వి.యన్.కళాశాల హైస్కూల్‌లో ఫస్టుఫారం వరకు చదివాను.

చదవడం ప్రారంభించినప్పటి నుండి ఏ పుస్తకం దొరికినా (తెలుగు పుస్తకాలే) దాన్ని పూర్తిచేసేదాకా నాకు తోచేదికాదు. 'స్వసంఘ గ్రంథాలయం' ఒకటి, గుప్తా బ్రదర్సువారి గ్రంథ విక్రయశాల ఒకటీ నేనారోజుల్లో తరచు కనిపించే చోట్లు.

×××

మా నాన్న నా కవితాసక్తిని నిరుత్సాహ పరచలేదు. పైగా కవితా శక్తికి దోహదంగా వుంటుందని 'సులక్షణసార' గ్రంథం కొని ఇచ్చాడు. 'ఆది మధ్యావసానేషు' ఇత్యాది శ్లోకాలతో తానే ఛందోరహస్యాలు నాకు బోధించాడు. ☯

('అనంతం' నుండి)

# భయపెడుతున్న ఆర్థిక మాంద్యపు భూతం



2008 సంవత్సరంలో సంభవించిన ప్రపంచ వ్యాప్త ఆర్థిక సంక్షోభపు ప్రభావం నుండి ఇంకా పూర్తిగా కోలుకోక ముందే మరో మాంద్యంలోకి దిగజారిపోతామన్న భయం వెంటాడు తోందిప్పుడు. ఇప్పటివరకూ 2008 మాంద్యం నుండి అమెరికా చెప్పుకోదగిన మేరకు బైటపడిందన్న అభిప్రాయం ఉంది. కాని అక్కడ కూడా గత ఏభై సంవత్సరాలలో లేనంత నిరుద్యోగం ప్రస్తుతం ఉంది. అమెరికాతో బాటు చైనా, జర్మనీ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇంతవరకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మునిగిపోకుండా నిలబెట్టాయి. కాని ఆ చైనా, జర్మనీ దేశాల్లో సైతం ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం తగ్గింది. చైనా పారిశ్రామిక ప్రగతి గత 17 సంవత్సరాలలో చూసుకుంటే ఈ ఏడాది కనిష్ట స్థాయిలో ఉంది. జర్మనీ ఆర్థిక వ్యవస్థ 2018లో తిరోగమన దిశవైపు మళ్లింది. ఆ తర్వాత మళ్లీ పెరుగుదల మొదలైందని అన్నారు. కాని 2019 ఏప్రిల్-జూన్ కాలం నాటికల్లా మళ్లీ తిరోగమనం మొదలైంది.



ప్రొ॥సి.పి.చంద్రశేఖర్

ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉత్పత్తి నెట్ వర్క్‌తో ఈ రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ ఎంతగా అనుసంధానించబడ్డాయంటే ఒక విధంగా ఆ ఉత్పత్తి నెట్‌వర్క్‌కి నాయకత్వమే ఈ రెండు దేశాలూ వహిస్తున్నాయని చెప్పాలి. కనుక ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలో మాంద్యం చోటు చేసుకుంది అంటే అది మొత్తం ప్రపంచ దేశాలపై ముఖ్యంగా ఆసియా, యూరప్ దేశాల ఆర్థిక వ్యవస్థలపై కచ్చితంగా ప్రభావం చూపుతుంది. చైనాలో డిమాండ్ తగ్గడంతో, థాయిలాండ్‌లో ఈ ఏడాది వృద్ధి రేటు పడిపోయింది. 2014 తర్వాత ఆ దేశం అతి తక్కువ వృద్ధి రేటు చూస్తున్నది ఇప్పుడే. యూరో జోన్‌లోని దేశాలన్నింటి ఉమ్మడి జిడిపి వృద్ధి రేటు 0.4 ఉండేది కాస్తా 0.2కి పడిపోయింది.

దీంతో అక్కడక్కడా చెదురుమదురుగా జరుగుతున్న చర్చ కాస్తా పెద్ద ఎత్తున మాంద్యం ప్రవేశించబోతున్నదన్న భయంగా మారింది. ఈ భయం వలన మదుపరులు స్టాక్ మార్కెట్లోని తమ వాటాలను అమ్ముకుని ప్రభుత్వ బాండ్ల కొనుగోలు వైపు మళ్లడం ప్రారంభించారు.

సాధారణంగా రెండేళ్ల పాటు కాల పరిమితి ఉండే ప్రభుత్వ బాండ్ల మీద వచ్చే వడ్డీ కన్నా, పదేళ్ల కాల పరిమితి ఉండే బాండ్ల మీద వడ్డీ హెచ్చుగా ఉంటుంది. కాని ప్రస్తుతం పది సంవత్సరాల అమెరికన్ బాండ్ల మీద రెండేళ్ల బాండ్ల కన్నా తక్కువ వడ్డీ వచ్చే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఇటువంటి తలకిందుల పరిస్థితి వచ్చిన వెనువెంటనే మాంద్యం కూడా ప్రవేశించింది.

లోతుగా పరిశీలిస్తే ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడమే ఈ ఆర్థిక మాంద్యపు ధోరణుల వెనుక ప్రధాన కారణమని అర్థమౌతోంది. ఆదాయాల మధ్య, సంపద కలవారికి, లేని వారికి మధ్య వ్యత్యాసాలు తీవ్రంగా పెరిగిపోవడం వల్లనే కొనుగోలు శక్తి పడిపోతుంది. ఈ వ్యత్యాసాలు పెరగడానికి కారణం నయా ఉదారవాద విధానాలు. చౌకగా కార్మికుల శ్రమ దొరికే దేశాల వైపు ఉత్పత్తి చేసే పరిశ్రమలు తరలిపోవడం ఈ ప్రపంచీకరణ కాలంలో ఒక ముఖ్యమైన ధోరణిగా కనపడుతోంది. దీని పర్యవసానంగా ప్రపంచ మొత్తం మీద కార్మికుల వేతనాలు పడిపోతున్నాయి. ఇంకోప్రక్క స్టాక్ మార్కెట్ వ్యాపారంలో స్పెక్యులేషన్ ద్వారా వేగంగా కొందరి వద్ద సంపద కేంద్రీకృతం అవుతోంది. దానికి తోడు ప్రభుత్వాలు సంపన్నులకు పన్ను రాయితీలు భారీగా ఇస్తున్నాయి. ఇవన్నీ కలిసి అసమానత బాగా పెరిగిపోతున్నది.

### ఆదాయాలలో వ్యత్యాసాలు

జనాభాలో అతి తక్కువ శాతంగా ఉండే శత కోటీశ్వరుల ఆదాయాలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. అదే సమయంలో దిగువ, మధ్య స్థాయిలలోని అత్యధిక మెజారిటీ ప్రజల ఆదాయాలు పెరగకుండా స్తంభించి పోవడమో, లేక తగ్గిపోవడమో జరుగుతోంది. ఆదాయాలు పెరగనపుడు సరుకుల అమ్మకాలు పుంజుకోడానికి అరువు ఇవ్వడమే మార్గం. 2008 సంక్షోభానికి మునుపు ఈ పద్ధతినే అనుసరించారు. క్రెడిట్ కార్డులు, రుణాల ద్వారా వినియోగదారులకు సరుకులను కొనే వీలు కల్పించారు. ఈ అప్పులను తీర్చకుండా పోయే అవకాశం

ఉంది. ఆ రిస్కును రకరకాల పద్ధతుల ద్వారా (ఇన్సూరెన్స్, హెడ్జ్ ఫండ్స్ వగైరా) ఆర్థిక సంస్థలకు బదలాయించారు. అయితే ఇది ఎక్కువ కాలం కొనసాగలేదు. 2008లో మహా మాంద్యం నెలకొనడానికి దారి తీసింది. మళ్లీ ఇప్పుడు డిమాండ్‌ను (కొనుగోలు శక్తిని) పెంచవలసిన అవసరం ఉంది. కాని కార్మికుల వేతనాలను పెంచకుండా, కొత్త ఉద్యోగాలు కల్పించకుండా కొనుగోలు శక్తిని పెంచేదెలా? వేతనాలను పెంచాలన్నా, కొత్త ఉద్యోగాలు కల్పించాలన్నా పెట్టుబడిదారుల లాభాలు తగ్గిపోతాయి. దానికి ఆ వర్గం సుతరామూ అంగీకరించదు. కొనుగోలు శక్తి పెంచేందుకు వేరే మార్గం లేదు. అందుకే మరో మహా మాంద్యం తలెత్తనుందన్న భయాలు పెరుగుతున్నాయి.

### కొత్త భయాలు, షాక్‌లు

ఇతర దేశాల నుండి వచ్చే పోటీ వల్లనే కార్మికుల వేతనాలు పెరగడం లేదని అమెరికాలో ట్రంప్, యూరప్‌లోని మితవాద ప్రభుత్వాలు ప్రచారం చేసి ప్రజలలో తలెత్తిన అసంతృప్తిని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగానే చైనా నుండి అమెరికాకు దిగుమతయ్యే సరుకుల మీద భారీగా సుంకాలు విధించి ఒక వ్యాపార యుద్ధానికి ట్రంప్ తెరతీశాడు. చైనా దగ్గర డాలర్ నిల్వలు భారీగా ఉన్నాయి. వీటిని విచ్చలవిడిగా మార్కెట్లో విడుదల చేసి డాలర్ మారకపు విలువను దెబ్బతీసి చైనా లాభపడ చూస్తున్నదని ట్రంప్ ఆరోపిస్తున్నాడు.

అమెరికా మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధానికి చైనా, ఇతర దేశాలు దీటుగా స్పందిస్తున్నాయి. అమెరికన్ ఎగుమతులపై సుంకాలు పెంచుతున్నాయి. దీని వలన అంతర్జాతీయ వాణిజ్యం కుదించుకుపోయి మాంద్యం మరింత వేగంగా ముదిరే ప్రమాదం దాపురిస్తోంది. ఇంకో వైపు యూరోపియన్ కూటమి నుండి బ్రిటన్ ఎటువంటి ప్రత్యామ్నాయ ఒప్పందమూ లేకుండానే వైదొలగాలన్న వైఖరి తీసుకోవడం వలన ఆ దేశాల నడుమ జరిగే వ్యాపారం కూడా దెబ్బతినే ప్రమాదం పెరిగింది. మహా మాంద్యం ముంచుకొస్తుందనే భయాలను ఇటువంటి షాక్‌లు మరింత పెంచుతున్నాయి.

అయినప్పటికీ, ఈ మాంద్యం నుండి బైటపడే ప్రయత్నాలు ఏవీ జరుగుతున్న దాఖలాలు మాత్రం కానరావడం లేదు. ఏదో ఒక విధంగా కొనుగోలు శక్తిని పెంచి మాంద్యాన్ని నివారించేందుకు పెట్టుబడిదారీ వ్యవస్థ పూనుకోవాలి కదా! కాని అలా ఏదీ జరగడం లేదు. గతంలో చేసిన ప్రయత్నాలు వికటించిన అనుభవాల నుండి నేర్చుకుంటే ఈ మారు మాంద్యాన్ని నివారించ డానికి ప్రభుత్వాలే రంగంలోకి దిగాలి. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా కొనుగోలు శక్తిని పెంచాలి. కాని ప్రభుత్వ వ్యయం పెరగాలంటే ప్రభుత్వం అందుకోసం అప్పులు చేయాలి. ప్రభుత్వాలు అప్పులు చేసి, వ్యయాన్ని పెంచడం వలన ద్రవ్య లోటు పెరుగుతుంది. ద్రవ్యలోటు పెరగడానికి నయా ఉదారవాదం అంగీకరించదు. పైగా మార్కెట్‌లో నేరుగా ప్రభుత్వం జోక్యం కల్పించుకోవడాన్ని కూడా నయా ఉదారవాదం బలపరచదు. కనుక పెట్టుబడిదారులకే తక్కువ వడ్డీకి అప్పులిచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇంకోపక్క బాండ్లు, షేర్లు, డెరివేటివ్‌లు వంటి ఆర్థిక ఒప్పంద పత్రాలను పెద్ద ఎత్తున సేకరించి ఆ మేరకు మార్కెట్‌లోకి నగదును విడుదల చేసే విధంగా బ్యాంకులను ఒత్తిడి చేస్తున్నారు.

ఇటువంటి ప్రయత్నాలు సైతం ఎటువంటి సానుకూల ఫలితాలనూ ఇవ్వడం లేదు. కొన్ని దేశాలలో అప్పులపై వడ్డీ రేటు తగ్గిస్తూ పోవడంతో ఒక దశలో మైనస్ వడ్డీ రేటుకు చేరుకున్నారు. డెన్మార్క్‌లోని 'జైస్కే బ్యాంక్' ఈ ఆగస్టు నెలలో మొట్ట మొదటి సారి గృహ రుణాలపై మైనస్ 0.5 వడ్డీ రేటు ప్రకటించింది. అంటే తీసుకున్న అప్పు కన్నా తక్కువ చెల్లిస్తారన్న మాట! ఇటువంటి చిట్కాలు సైతం మాంద్యాన్ని అడ్డుకోలేకపోతు న్నాయి. తక్కువ వడ్డీకి లభిస్తున్న అప్పుల్ని తీసుకుంటున్న పెట్టుబడిదారులు వాటిని సరుకుల ఉత్పత్తి కోసం పెట్టుబడిగా ఉపయోగించడం బదులు స్టాక్ మార్కెట్ స్పెక్యులేషన్‌లో పెడు తున్నారు. తీసుకున్న అప్పుల్ని చెల్లించకుండా బకాయి పెడు తున్నారు. తమ కంపెనీల షేర్లను షేర్ హోల్డర్ల నుంచి తిరిగి కొనుగోలు చేయడానికి బ్యాంకులిచ్చిన అప్పుల్ని ఉపయోగిస్తు న్నారు. దీంతో వారి ఆస్తుల విలువలైతే పెంచుకోగలుగుతున్నారు కాని వృద్ధి రేటు కాని, కొనుగోలు శక్తి కాని పెరగడం లేదు. వృద్ధి రేటు పెరగాలంటే బ్యాంకులు మరింత ధనాన్ని ఉద్దీపనల రూపంలో మార్కెట్‌లోకి విడుదల చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. అలా విడుదలైన సొమ్ముతో తమ ఆస్తుల్ని మరింత పెంచుకుంటూ బ్యాంకులిచ్చిన అప్పులను చెల్లించకుండా ఎగనామంపెడుతున్నారు.

### మరిన్ని ఉద్దీపన పథకాల వైపుగా

మాంద్యం పొంచి వున్న పరిస్థితులలో ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటివి ఆయా దేశాల ప్రభుత్వాలను జోక్యం చేసుకోవాలని, ఉద్దీపన చర్యలతో మార్కెట్‌లోకి నగదు విడుదల చేయాలని కోరుతున్నాయి. ప్రభుత్వాలే మౌలిక వసతుల కల్పన కోసం (రోడ్ల నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి, నీటి పారుదల వంటి ప్రాజెక్టులు) ఖర్చు చేయాలని, గృహ నిర్మాణం ప్రాజెక్టులు చేపట్టాలని సూచిస్తున్నాయి. మరికొన్ని దేశాలలో మధ్యేవాద-వామపక్ష పార్టీలు పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టి ఆ రూపేణా నగదు మార్కెట్‌లోకి విడుదల చేయాలని సూచిస్తున్నాయి. ఇటువంటి చర్యలు కొనుగోలు శక్తిని పెంచే మాట నిజమే కాని ఈ చర్యలు మాంద్యాన్ని నివారించడానికి ఏ మూలకూ చాలవు.

2008లో వచ్చినటువంటి సంక్షోభం మళ్లీ వస్తే ఈసారి దాని దెబ్బ గతంలో తగిలిన దానికన్నా గట్టిగా ఉంటుంది. 2008లో జర్మనీ, చైనా, ఇండియా వంటి దేశాలు సంక్షోభ ప్రభావానికి వెలుపల ఉన్నాయి కనుక దాని నుండి తక్కిన దేశాలను బైటకు

(తరువాయి 14వ పేజీ )

# ఆం.ప్ర. స్కూలు ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ యాక్ట్ - 2019

రాష్ట్ర ప్రభుత్వం ఆం.ప్ర. స్కూలు ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ యాక్ట్-2019ను 19 ఆగష్టు 2019 నుండి అమలులోకి తెచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.57 స్కూల్ ఎడ్యుకేషన్; తేది.19.08.2019 ఉత్తర్వులు విడుదల చేసింది. తొలుత నూతన ప్రభుత్వం 2019, జులై 26న ఆంధ్రప్రదేశ్ శాసన సభలో 36వ శాసనసభ బిల్లుగా ప్రవేశ పెట్టింది. అనంతరం ఆగష్టు 16న బిల్లు ఆమోదించబడి ఆం.ప్ర. గెజిట్ నం.21, పార్ట్-IV బి, తేది.16.08.2019 నందు ముద్రించబడింది.

జాతీయ విద్యా విధానంలో మార్పులు వస్తున్నందున విద్యా హక్కు చట్టము, 2009కనుగుణంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడానికి, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజు విధానము క్రమబద్ధము చేయడానికి, ఉపాధ్యాయుల యోగ్యతా ప్రమాణాలు మెరుగుపరచడానికి, పాఠశాలల తనిఖీ, పర్యవేక్షణ పెంచడానికి ఈ చట్టాన్ని రూపొందిం చినట్లుగా బిల్లులో పేర్కొన్నారు.



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

ఈ చట్టంలో మొత్తం 5 అధ్యాయాలు ఉన్నాయి. మొదటి అధ్యాయంలో ప్రారంభిక, రెండవ అధ్యాయంలో కమీషన్ ఏర్పాటు మూడవ అధ్యాయంలో అధికార ములు మరియు కృత్యములు, నాల్గవ అధ్యాయంలో ఆర్థికం, అకౌంట్స్ మరియు ఆడిట్, ఐదవ అధ్యాయంలో ఇతర అంశాలు పొందుపరిచారు. ఈ చట్టంలోని అంశాలను అధ్యాయాల వారీగా తెలుసుకుందాం.

### అధ్యాయం-1 ప్రారంభిక

ఈ చట్టాన్ని ఆం.ప్ర. పాఠశాల విద్యను క్రమబద్ధము చేసి మరియు పర్యవేక్షించు కమీషను చట్టము, 2019 (ఆం.ప్ర.స్కూలు ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ యాక్ట్, 2019) అని పిలుస్తారు. ఇది రాష్ట్రంలోని పూర్వప్రాథమిక, ప్రాథమిక, ఎగువ ప్రాథమిక, సెకండరీ విద్య మరియు ఉపాధ్యాయ విద్య సంస్థలకు వర్తిస్తుంది. ఈ చట్టము ప్రకారం 'ఎయిడెడ్ పాఠశాల' అనగా ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలచే స్థాపించబడి ప్రభుత్వ ఆర్థిక మద్దతుతో నడపబడే పాఠశాల, 'ప్రైవేట్ పాఠశాల' అనగా ప్రైవేట్ వ్యక్తులు, పాలక సంఘాలు, రాష్ట్ర, కేంద్ర ఇతర బోర్డుల ద్వారా స్థాపించబడి నడుపబడే పాఠశాల, 'ఉపాధ్యాయుడు' అంటే ప్రధానోపాధ్యాయుని నుండి అన్ని కేటగిరీలకు, చెందిన ఉపాధ్యాయులు, 'విద్యార్థి' అనగా పూర్వ ప్రాథమిక విద్య నుండి 10వ తరగతి వరకు, ఉపాధ్యాయ విద్యలోను నమోదు అయిన వ్యక్తులు అని నిర్వచించారు.

అలాగే 'బోర్డు' అనగా రాష్ట్ర, కేంద్ర సెకండరీ విద్యాబోర్డు, భారతీయ పాఠశాలల కౌన్సిల్, కేంద్ర, రాష్ట్ర పరీక్షల బోర్డు అని, 'కమీషన్' అనగా రాష్ట్రంలో పాఠశాల విద్యా సంస్థల క్రమబద్ధీకరణ కమీషన్ అని, 'ఫీజులు' అనగా విద్యార్థి, వారి తల్లిదండ్రులు లేదా విద్యార్థి తరపున ఎవరైన వ్యక్తి నుండి పాఠశాలచే వసూలు చేయబడిన మొత్తము పైకము అని నిర్వచించారు.

### అధ్యాయము -2 కమీషన్ ఏర్పాటు

ఈ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆం.ప్ర. పాఠశాల విద్యను క్రమబద్ధము చేయు మరియు పర్యవేక్షించు కమీషన్ పేరుతో ఒక కమీషన్ ఏర్పాటు చేస్తుంది. కమీషన్ కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రదేశంలో ఏర్పాటు చేస్తారు. కమీషన్‌లో ఉన్నత న్యాయస్థానమునకు చెందిన రిటైర్డ్ జడ్జి చైర్ పర్సన్‌గా ఉంటారు. వైస్ చైర్‌పర్సన్‌గా ఒక జాతీయ స్థాయి విద్యావేత్త ఉంటారు. సభ్యులుగా ప్రసిద్ధి చెందిన ఛార్టర్డ్ ఎకౌంటెంట్ ఒకరు, పాఠశాల విద్య మరియు ఉపాధ్యాయ విద్యలో జాతీయ ప్రసిద్ధులైన ఐదుగురు విద్యావేత్తలు, పరిపాలక విషయంలో అనుభవంగల వ్యక్తులు ఇద్దరు, పాఠశాల విద్యాశాఖ నుండి ఒక సీనియర్ అధికారి ఒకరు, రాష్ట్రంలో గల మంచి విద్యా సంస్థ ప్రతినిధి ఒకరు ఉంటారు.

కమీషన్‌కు ఒక కార్యదర్శి ఉంటారు. అతను కమీషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తారు. కమీషన్ చైర్‌పర్సన్ మరియు సభ్యులు ఐదు సంవత్సరాల కాలపరిమితి లేదా 70 సం॥ల వయస్సు చేరుకునే వరకు ఏది ముందయితే అప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడతారు.

కమీషన్ చైర్‌పర్సన్‌గా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి రిటైర్డ్ జడ్జిని ఒకరిని నియ మిస్తారు. కమీషన్ సభ్యులను సెర్చ్ కమ్ ఎంపిక కమిటీ నియమిస్తుంది. కమీషన్ కార్యకలాపాలను, కృత్యములను నిర్వహిం చుటకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అధికారులను, ఇతర ఉద్యోగులను నియమిస్తారు.

### అధ్యాయము-3 అధికారము మరియు కృత్యములు

ఈ చట్టం ప్రకారం కమీషన్ పాఠశాల విద్య సమన్వయీకరణ మరియు ఏకీకరణకు అవసరమైన శ్రద్ధ వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమయానుకూలంగా జారీ చేయబడే మార్గదర్శకాల ప్రకారం పాఠశాలల మౌలిక సదుపాయలు, ప్రదేశాలు, బోధన, పరీక్షలు, పరిశోధన ఆయా విద్యా సంస్థలు నిర్వహించేటట్లు చూస్తుంది.

రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను పర్యవేక్షించుటకు ఫీజు విధానాన్ని క్రమబద్ధం చేయడా నికి అధికారం కలిగి ఉంటుంది. ప్రైవేట్ పాఠశాల విద్యా సంస్థల మరియు ప్రైవేట్ ఉపాధ్యాయ విద్యా సంస్థలలోని ఉపాధ్యా యుల సర్వీస్ షరతులకు గ్రేడిం గ్‌కు మార్గదర్శకాలు రూ పొంది స్తుంది. విద్యాహక్కు చట్టం మేరకు బలహీన వర్గములవారికి ప్రైవేట్ పాఠశాలల్లో 25% రిజర్వుడు సీట్లు భర్తీ అమలును పర్యవేక్షిస్తుంది. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో అవసరమైన మేరకు సంప్రదిం పులు చేస్తుంది. విద్యార్థులు, తల్లిదండ్రుల వివాదాలను పరిష్క రించేందుకు శ్రద్ధ వహిస్తుంది.

అన్ని పాఠశాలల నిర్వహణ కు, పర్యవేక్షణకు మార్గదర్శకాలు పాటించేలా కమీషన్ చూస్తుంది. ఏదైనా విద్యా సంస్థ కమీషన్‌చే చేయబడిన ఆదేశాలు పాటించ నట్లయితే తగు చర్యలు తీసుకుం టుంది. ఘోరమైన ఉల్లంఘనలు జరిగినప్పుడు ఆయా సంస్థల గుర్తింపును రద్దు చేయవలసిందిగా సంబంధిత సంస్థలను కోరుతుంది.



### అధ్యాయము-4 ఆర్థికం, అకౌంట్స్ మరియు ఆడిట్

ఈ చట్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్స రంలో కమీషన్ నిర్వహణకు అవసర మైన బడ్జెట్ కేటాయి స్తుంది. కమీషన్ సొంత నిధిని కలిగి ఉండి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, కమీషన్ రాబడులు ఆ నిధికి జమచేస్తుంది. ఆ నిధినుండే చెల్లింపులూ చేయవలసి వుంటుంది. కమీషన్ ప్రతి సంవత్సరం అంచనా వేయబడిన రాబడులు, వ్యయా లను చూపిస్తూ తదుపరి సంవత్స రమునకు బడ్జెట్ రూపొందిస్తుంది. కమీషన్ అకౌంట్స్‌ను, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వార్షిక ఆడిట్ చేస్తారు. కమీషన్ ప్రతి ఆర్థిక సంవత్సరం ముగింపు తర్వాత వార్షిక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించవలసి వుంటుంది.

### అధ్యాయము-5 ఇతర అంశాలు

కమీషన్ యొక్క చైర్‌పర్సన్ మరియు సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులు పబ్లిక్ సేవకులుగా పరిగణింపబడతారు. వారు ఈ చట్టపు నిబంధనలను అతిక్రమించినప్పుడు భారత శిక్షాస్మృతి, 1860 మేరకు చర్యలు తీసుకుంటారు. కమీషన్ యొక్క నిర్ణయాలను పున:సమీక్షించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ చట్టం అమలులో ఏర్పడిన అడ్డంకులను తొలగించుటకు రాష్ట్ర ప్రభుత్వం శాసనమండలి ద్వారా సవరణలు చేయవచ్చును.

### ముగింపు

విద్యా వ్యవస్థలో వేగవంతమైన మార్పుల సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ చట్టం దోహదపడుతుందని, సుపరిపాలనతోపాటు జాతీయ విద్యా విధానం తరహాలో విద్యా ప్రమాణాల నిర్వహణ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు క్రమబద్ధీకరణ, విద్యా హక్కు చట్టము అమలుకు ఈ చట్టం అవసరమని ఈ బిల్లు సూచిస్తున్నది. ప్రస్తుతం ఉన్న నియ మాలు, పాఠశాల విద్య అభివృద్ధి పనుల నిర్వహణకు సమగ్రమైన విగా లేవని మరియు వాస్తవ అమలులో నిష్పత్తిమైనట్లుగా ఋజు వైనట్లు ఈ బిల్లు పేర్కొన్నది. అందువలన పాఠశాల విద్యా ప్రమాణాలు, ఫీజు క్రమబద్ధీ కరణ, ఉపాధ్యాయుల సామర్థ్యా లు, సమాచార వెల్లడి, కట్టుదిట్ట మైన తనిఖీ, పాఠశాల మానిటరింగ్, విద్యా హక్కు చట్టం నిబం ధనలు అమలు ఉపేక్షించే పాఠ శాలలపై చర్యలు నిర్వహించు టకు, పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని విషయాలను క్రమబద్ధం చేయడానికి ఆం.ప్ర. పాఠశాల విద్యా రెగ్యులేటరీ మరియు మానిటరింగ్ కమీషన్ అనే రెగ్యులేటరీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసు_న్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించునట్లు ఈ చట్టంలో పేర్కొ నడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ కొత్త చట్టం పాఠశాల విద్యకు సంబంధించిన లక్ష్యాలను సాధించేందుకు, పాఠశాల విద్యను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని ఆశిద్దాం.

## ప్రభుత్వ ఉత్తర్వులు

**1. ప్రభుత్వ ఉద్యోగులు తదితరులకు ఇళ్ళ స్థలాల కేటాయింపుపై మంత్రుల కమిటీ ఏర్పాటు**
జిఓ ఆర్‌టి నం. 1937 జిఏడి; తేది. 28.08.2019

**2. 2019 వేసవి సెలవులలో స్కూల్ లీడర్‌షిప్ మరియు మేనేజ్‌మెంట్‌పై ఒక నెల శిక్షణకు సంపాదిత సెలవు**
ఆర్‌సి నం. 261/బి/ఎస్ఇఆర్‌టి/2019 ఎస్ఇఆర్‌టి; తేది. 30.08.2019

**3. ఉపాధ్యాయుల ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పంపులకు మార్గదర్శకాలు**
ఆర్‌సి నం. 13/39/2019-సిఎస్ఇ; తేది. 02.09.2019

**4. మధ్యాహ్న భోజన పథకం కుకింగ్ ఛార్జీలు పెంపుదల**
జిఓ ఆర్‌టి నం. 222 విద్యాశాఖ; తేది. 05.09.2019

**5. ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ & మానిటరింగ్ కమీషన్ యాక్-2019**
జిఓ ఎంఎస్ నం. 57 విద్యాశాఖ; తేది. 19.08.2019

**(12వ పేజీ తరువాయి)**

### భయపెడుతున్న ఆర్థిక మాంద్యపు భూతం

లాగడానికి కొంత తోడ్పడగలిగాయి. ఈ మారు ఈ మూడు దేశాలు కూడా మాంద్యం వైపే పయనిస్తున్నాయి. ఇక బైటకు లాగేదెవరు?

ఈ మాంద్యంలో కార్పొరేట్ సంస్థలు తీసుకున్న అప్పులను ఎగ్గొట్టే అవకాశాలు ఎక్కువ. విదేశీ మారకం రూపంలో ఇవి తీసుకున్న అప్పుల్ని తిరిగి చెల్లించేటప్పటికీ ఆ విదేశీ కరెన్సీ విలువ ఇంకా పెరిగి పోయిఉంటుంది గనుక అటువంటి అప్పుల్ని ఎగ్గొట్టడం జరుగుతుంది. ఫలితంగా ఈ ఎగవేతదారుల ఆస్తులను అమ్మకానికి పెట్టవలసి వస్తుంది. ఆ ఆస్తుల విలువలు పడి పోతాయి. ఈ ఆస్తులను పూచీగా చూపించి బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చివుంటారు. ఆస్తుల మీద పడిపోతే అప్పులిచ్చిన బ్యాంకులకు దాని దెబ్బ తగులుతుంది.

బ్యాంకులు ఇప్పటికే వడ్డీరేట్లు బాగా తగ్గించినందున, మార్కెట్‌లోకి బ్యాంకులు నగదు విడుదల చేసివున్నందున, మాంద్యం వచ్చి మీద పడ్డాక ఇక అదనంగా జోక్యం చేసుకోగలిగే శక్తి ఇంకా తగ్గిపోతుంది.

ఈ మాంద్యం నెలకొనకుండా నివారించగలిగే శక్తి, అవకాశం ఈపెట్టుబడిదారీ వ్యవస్థలో ఏ మాత్రమూ కనిపించడం లేదు. దీనికి తోడు ట్రంప్, బ్రిటన్ ప్రధాని జాన్సన్ వంటి నేతలు ఏ క్షణాన ఎటువంటి తిక్కతిక్క నిర్ణయాలు చేస్తారో కూడా తెలియదు. ఈ గడ్డు పరిస్థితిని ఎలా ఎదుర్కొనాలన్నది ప్రశ్నార్థకమే.

– ప్రజాశక్తి సౌజన్యంతో

### విద్యాశాఖ మంత్రితో చర్చలు

విద్యాశాఖమంత్రి ఆదిమూలపు సురేష్ గారు ఆగష్టు 8వ తేదీన ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సంఘం చర్చించిన సమస్యలు ..

1. జిఓ 73, 74లపై ట్రిబ్యునల్‌లో ఉన్న స్టేటస్ స్కోను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి.
2. కోర్టులో కేసు తేలని పరిస్థితిలో జిఓ 73,74ల్లోని రూల్స్ ప్రకారం అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ తయారుచేసి అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి.
3. అప్‌గ్రేడ్ అయిన పండిత, పిఇటి పోస్టులకు అర్హత కలిగిన కేటగిరి-3 ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇవ్వాలి.
4. సిపిఎస్ విధానం రద్దుచేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి.
5. అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మాత్రమే ఇవ్వాలి.
6. జాతీయ సెన్సెస్ డ్యూటీలకంటే ముందుగా దసరా సెలవులలో ఉపాధ్యాయ బదిలీలు పూర్తి చేయాలి.
7. డివైఇఓ పోస్టులలో సీనియర్ ప్రధానోపాధ్యాయుల నియమించాలి. ఏడిలను తొలగించాలి.
8. ఎంఇఓ ఖాళీలను భర్తీ చేయాలి.
9. 387 అప్‌గ్రేడెడ్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులతోపాటు అన్ని స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలి.
10. అప్‌గ్రేడ్ అయిన ప్రాథమికోన్నత పాఠశాలల మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు అవసరమైన స్కూల్ అసిస్టెంట్, పండిట్, పిఇటి పోస్టులు మంజూరు చేయాలి.
11. 80మంది పైగా విద్యార్థులున్న అన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా ప్రకటించాలి.
12. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు ఒక ప్రధానోపాధ్యాయుని పోస్టు ఇవ్వాలి. తరగతికి ఒక టీచర్‌ని ఇవ్వాలి.
13. దీర్ఘకాలిక సెలవులు పెట్టిన ఉపాధ్యాయుని స్థానంలో మరొక ఉపాధ్యాయున్ని కేటాయించాలి. లేదా విద్యా వాలంటీర్‌ని నియమించాలి.
14. ఉన్నత పాఠశాలలో, ఎంఇఓ కార్యాలయాల్లో కంప్యూటర్ అవగాహన కలిగిన జూనియర్ అసిస్టెంట్‌తోపాటు ఇతర నాన్‌టీచింగ్ సిబ్బందిని నియమించాలి.
15. ఎంఇఓలకు సెల్ఫ్ డ్రాయింగ్ అధికారం ఇవ్వాలి.
16. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండవ టీచర్‌ని నియమించాలి. లేదా సర్దుబాటు ద్వారా వేయాలి.
17. 398/- స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు జి.ఓ. 28 సర్వీస్‌లో ఉన్నవారికి వర్తింపచేయాలి.
18. ఎస్‌టి ఆన్‌ట్రైన్డ్ టీచర్లకు ఇచ్చిన నోషనల్ ఇంక్రిమెంట్లు 2001, 2002 డిఎస్‌సిల ద్వారా ఇచ్చారు. అవి అన్ని డిఎస్‌సిలలో చేరిన వారికి వర్తింపజేయాలి.
19. ఎయిడెడ్ టీచర్లకు హెల్త్‌కార్డులు ఇవ్వాలి.
20. ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టులు సర్దుబాటు చేసి ఖాళీలు భర్తీ చేయాలి.
21. ఎయిడెడ్ టీచర్లకు ఏఏఎస్ ఇంక్రిమెంట్లు, అర్ధజీతపు సెలవులు లాంటి అన్ని సౌకర్యాలు మంజూరుచేసే అధికారం డ్రాయింగ్ ఆఫీసర్‌లుగా ఉన్న ఎంఇఓలకు ఇవ్వాలి.



పి.బాబురెడ్డి

22. 50 సం॥లు వయస్సు నిండినవారికి 24 సం॥ల స్కేలు మంజూరులో డిపార్టుమెంట్ టెస్టులు మినహాయించాలి.
23. డిపార్టుమెంట్ టెస్టుల్లో మైనస్ మార్కులు రద్దు చేయాలి.
24. ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల బోధనకు టీచర్లను కేటాయించాలి. వారికి తగిన శిక్షణ ఇవ్వాలి.
25. మధ్యాహ్న భోజన పథకం గుడ్లు, కందిపప్పు రెగ్యులర్‌గా ఇవ్వాలి. ఏజెన్సీల ద్వారా భోజన పథకం అమలు చేయాలి. ఉపాధ్యాయులు పర్యవేక్షకులుగా మాత్రమే ఉండాలి. నిర్వాహకుల తప్పులకు ఉపాధ్యాయులను బాధ్యులుగా చేయరాదు.
26. జిల్లాల్లో ఎస్ఎస్ఏ పిఓలుగా విద్యాశాఖకు చెందిన అధికారులనే నియమించాలి.
27. పాఠశాల గ్రాంట్లు విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయించాలి.
28. పాఠశాల గ్రాంట్లు విద్యా సంవత్సరం ప్రారంభించేనాటికే ఇవ్వాలి.
29. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కేటాయించరాదు.
30. బయోమెట్రిక్, మధ్యాహ్న భోజన పథకం తప్ప అన్ని రకాల యాప్‌లు, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పనులు రద్దు చేయాలి.
31. అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించిన తర్వాత మార్పులు చేయరాదు.
32. ప్రతినెలా ప్రమోషన్స్ ఇచ్చే విధానం కొనసాగించాలి.
33. రిక్రూట్‌మెంట్ పోస్టులలో విద్యా సంవత్సరం మధ్యలో రిటైర్ అయిన వారిని విద్యా సంవత్సరం చివరిదాకా కొనసాగించాలి.
34. బయోమెట్రిక్ హాజరు ఆఫ్‌లైన్‌లో తీసుకోవాలి.
35. మోడల్ స్కూలు టీచర్స్‌కి ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి. ఐ.ఆర్.వెంటనే ఇవ్వాలి.
36. ఎయిడెడ్, రెసిడెన్షియల్, మోడల్ స్కూలు, కెజిబివి టీచర్లకు హెల్త్‌కార్డులు ఇవ్వాలి.
37. జిల్లాల్లో కలెక్టర్‌లు పెట్టే ప్రత్యేక కార్యక్రమాలు యాప్‌లు రద్దు చేయాలి.
38. అకడమిక్ క్యాలెండర్‌లో ఇచ్చిన అంశాలు తప్ప ఇతర పనులు రద్దు చేయాలి.
39. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని తొలగించి కార్యాలయానికి అందిన బిల్లులు 15 రోజుల లోపు పరిష్కారం చేయాలి.

- పాఠశాలల్లో గత సంవత్సరం పనిచేసిన స్కావెంజర్స్ జీతాలు చెల్లించాలి.

- రాష్ట్ర, జాతీయ అవార్డుల గ్రహీతలకు పెంచిన ఒక సంవత్సరం సర్వీస్‌కు సంబంధించి క్లారిఫికేషన్ ఇవ్వాలి. పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించాలి.
- ఎయిడెడ్ టీచర్లు 24 సం॥ల స్కేలు పొందుటకు వివరణ కోరుతూ తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాల డిఇఓలు వ్రాసిన క్లారిఫికేషన్‌కు వివరణ ఇవ్వాలి.
- పశ్చిమగోదావరి జిల్లానందు 2008 డిఎస్‌సి నందు అవకతవకలు జరిగినందున అర్హతగల్గిన ఉపాధ్యాయులు ఎంపిక కాబడలేదు. వారు కోర్టు నుండి పొందిన ఉత్తర్వుల మేరకు 2018 ఆగస్టు నందు అప్రెంటీస్‌నందు నియమించి నారు. వారికి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో వుంచుకొని మానవతా దృక్పథంతో రెగ్యులర్ స్కేల్ వర్తింపచేసి 2009 నవంబర్ నుండి నోషనల్ సర్వీస్, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
- 610 జిఓ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి.
- స్పౌజ్ మరియు మ్యూచువల్ లేని ఉపాధ్యాయులకు అంతర్‌జిల్లా బదిలీలకు అవకాశం ఇవ్వాలి.
- ఉపాధ్యాయుల బదిలీలకు బదిలీల కోడ్‌ను రూపొందించాలి.

**నిబంధనల మేరకు సీనియార్టీ లిస్టులు తయారు చేయాలి**

నిబంధనలకు విరుద్ధంగా పిఎస్‌హెచ్‌ఎం సీనియార్టీ లిస్టులు తయారు చేసిన కర్నూలు డిఇఓ వైఖరిని కమీషనర్ మరియు జాయింట్ డైరెక్టర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. ఇప్పటికే కమీషనర్ గారు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని కర్నూలు జిల్లా డిఇఓను ఆదేశించారు.

ఇదే విషయమై కడప ఆర్‌జెడి గారు కూడా నిబంధనలకు లోబడి సీనియార్టీ లిస్టులు తయారు చేయాలని, వాటి ఆధారంగా ప్రమోషన్స్ ఇవ్వాలని ఆదేశించారు.

**పశ్చిమగోదావరి డిఇఓ ఇచ్చిన**
**అక్రమ ప్రమోషన్స్ రద్దు చేయాలి**

పశ్చిమగోదావరి జిల్లాలో జులై 3వ తేదీన ఇచ్చిన ప్రధానోపాధ్యాయుల కౌన్సిలింగ్ తర్వాత డిఇఓ ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన అక్రమ ప్రమోషన్స్ రద్దు చేయాలని, డిఇఓ అక్రమ విధానాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కమీషనర్ మరియు జాయింట్ డైరెక్టర్ గార్లకు ప్రాతినిధ్యం చేయడమైనది.

సదరు ప్రమోషన్స్‌లో జరిగిన అక్రమాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌జెడి కాకినాడ వారికి ఆదేశాలు ఇవ్వడమైనది.

**ఐటిడిఏ పాఠశాలలకు డిడిఓ కోడ్‌లు కేటాయించాలి**

విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసి 9 పాఠశాలలకు డిడిఓ కోడ్‌లు కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ డైరెక్టర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

తదనంతరం ఇదే విషయమై డిటిఏ మరియు సిఎఫ్‌ఎంఎస్ అధికారులతో కూడా యుటియఫ్ రాష్ట్ర సంఘం ప్రాతినిధ్యం చేయడమైనది.

## జింబాబ్వే విమోచనా పోరాట యోధుడు రాబర్ట్ ముగాబే కన్నుమూత



**హరారే:** జింబాబ్వే మాజీ అధ్యక్షుడు (95) రాబర్ట్ ముగాబే సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 6న కన్నుమూశారు. ముగాబే 1924 ఫిబ్రవరి 21లో హరారేకు సమీపంలోని రోమన్ కాథలిక్ కుటుంబంలో జన్మించారు. జెస్యూట్ మత బోధకుడి ద్వారా ఆయన విద్యను అభ్యసించాడు. ఉన్నత విద్య కోసం దక్షిణాఫ్రికాలోని ఫోర్ట్ హరే విశ్వ విద్యాలయానికి వెళ్ళడానికి ముందు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఆయన 1960లో రొడీషియాకు తిరిగి వచ్చారు.. శ్వేతజాతీయుల పాలనను వ్యతిరేకించి నందుకు పద్నాలుగేళ్ళ జైలు శిక్ష అనుభవించారు. జైలు నుండి విడుదలైన తరువాత జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ నేతగా ఎదిగాడు. ముగాబేను ''థింకింగ్ మాన్స్ గెరిల్లా''గా అభివర్ణించారు. 1980లో ముగాబే దేశానికి తొలి నల్లజాతి ప్రధానిగా ఎంపికయ్యారు. 1980కి ముందు జింబాబ్వేను రొడీషియాగా పిలిచే వారు. అప్పట్లో అది బ్రిటన్‌కు వలస దేశంగా ఉండేది. అప్పట్లో ముగాబే గెరిల్లా విముక్తి పోరాటాన్ని జరిపారు. అనంతరం 1987లో జింబాబ్వేకు అధ్యక్షుడయ్యారు. అప్పటి నుండి 2017 వరకు ఆయన అధ్యక్ష పదవిలో కొనసాగారు. జాతి వివక్షపై బెబ్బులిలా పోరాడి నల్లజాతి ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిన దక్షిణాఫ్రికా నల్ల సూరీడు నెల్సన్ మండేలా అత్యంత సన్నిహిత మిత్రుడు.

**ప్రకాశం జిల్లాలో పండితులకు పోస్టింగ్స్ ఇవ్వాలి**

2008 డిఎస్‌సి హిందీ పండితులుగా ఉద్యోగాలు పొందిన వారికి పండిట్ పోస్టులు ఖాళీగా లేనందున ఎస్‌జిటి పోస్టులలో నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. తర్వాత వచ్చిన పండిట్ ఖాళీలలో వారిని నియమించాలని కమీషనర్ ఉత్తర్వులున్నప్పటికి ప్రకాశం జిల్లా డిఈఓ అమలు చేయని విషయం విద్యాశాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేయడమైనది. ఇప్పటికే కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వారిని తిరిగి పండిట్ పోస్టుల్లో నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించారు.

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

### రాష్ట్ర కార్యాలయంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం

యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 10న యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ సీనియర్ నాయకులు ఎ.వెంకటస్వామి, డి.రామిరెడ్డి, మైనేని వెంకటరత్నం మరియు ఇతర సీనియర్ నాయకులు కృషితో యుటియఫ్ 1974 ఆగష్టు 10న ఆవిర్భవించింది. వారి పోరాటాలు, నిర్మాణ దక్షత ఫలితంగా ఈనాటికి లక్షపైగా సభ్యత్వం కల్గిన ఏకైక పెద్ద సంఘంగా యుటియఫ్ ఉందని తెలిపారు. వారి అడుగుజాడల్లో నడిచి సంఘాన్ని అభివృద్ధి పదంలో నడిపించవలసిన బాధ్యత మనపై ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌పి మనోహర్‌కుమార్, కోశాధికారి ఎం.వరప్రసాద్, కార్యదర్శులు ఎ.సుందరయ్య, కె.ఎల్.శ్రీనాథ్, ఎ.గోపాలకృష్ణ , రాష్ట్ర కార్యాలయం మేనేజర్ టి.శ్రీరామ చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం జిల్లా**

**సోంపేట :**



ఉపాధ్యాయ, ప్రభుత్వ బడుల బలోపేత ఉద్యమంలో కీలకపాత్ర యుటిఎఫ్ దే. ఆగష్టు 10న స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను స్థానిక మండల అధ్యక్షుడు టి.కాళిదాసు అధ్యక్షతన జరిగినవి .ఈ కార్యక్రమంలో ముందుగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు యుటియఫ్ పతాకావిష్కరణ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ ఈనాడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న రాయితీలు గాని, సౌకర్యాలు గాని, సంఘ నాయకుల త్యాగాల ఫలితమేనని మరి వాటి కొనసాగింపు జరగాలని దీనికై యుటిఎఫ్ నిరంతరం పోరాటంలో ఉంటుందని తెలియజేశారు. ఆనాడు జరిగినటువంటి ఉద్యమ చరిత్రను, నాయకుల త్యాగాలను సుస్పష్టంగా తెలియజేశారు.

జిల్లా సహాధ్యక్షులు లండ బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని ఈ విద్యా విధానం వెనుక జరుగుతున్నటువంటి మార్పులను గమనించాలని వాటిని ఎప్పటి కప్పుడు అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు.సోంపేట మండలం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల పదోన్నతులు పొందినటువంటి మరి లోకనాథం, జి.శ్రీనివాసరావు, ఎస్ దండాసి, తేజేశ్వరరావు లకు అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎస్.వెంకట రావు సోంపేట మండలం ప్రధాన కార్యదర్శి మల్లా సంతోష్, కుమార్ స్వామి, గోపి, వై.ధనరాజు, శ్రీనివాసరావు, త్రినాధ రావు, సర్వేశ్వర రావు, గోపాల్ రావు,హేమ సుందర్ రావు, శాంతి కుమార్ ,కంచిలి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుదర్శన్ బెహరా, ఎన్.రవి, భగవతి, పురుషోత్తం, కలియ కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూరు :**



సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే ధ్యేయంగా యుటియఫ్ పనిచేస్తుందని జిల్లా నాయకులు జి.మాధవరావు, బర్రి పురుషోత్తం అన్నారు. మండలంలోని కర్లెమ్మ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 10న ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పిండి లక్ష్మణరావు, బట్ట సంతోష్, జి.శ్రీను, క్రాంతి కుమార్, గణేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాం :**



ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆగష్టు 10న జరిగినవి. రాజాం మండలంలోని ఉపాధ్యాయులు, కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ ప్రధానోపాధ్యాయులు టి.బలరాం యుటియఫ్ పతావిష్కరణ చేశారు. అనంతరం స్థానిక సామాజిక ప్రభుత్వాసు పత్రిలో రోగులకు, స్థానిక పట్టణంలో గల దివ్యాంగుల పాఠశాల నందు గల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయుట జరిగింది. పక్కి రాజు యుటియఫ్ ఉద్యమ చరిత్ర గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో వి.ఉషారాణి, రాజాం మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.బాలమురళీకృష్ణ, కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.వాసు, సీనియర్ ప్రధానోపాధ్యాయులు టి.బలరాం, రాజాం డివిజన్ అధ్యక్షులర, ప్రధానకార్యదర్శులు జి.చంద్రశేఖర్, పి.మురళి మరియు యుటియఫ్ సభ్యులు జి.రమేష్, ఎం.శ్రీనివాస రావు, వి.ఉషారాణి, టి.ఎల్.ప్రసాదరావు, బి.రవికుమార్, బి.నాగు, జె.రాంబాబు, పి.ఎస్.ఆర్.మూర్తి, వై.భాస్కర్, ఎం.శ్రీనివాసరావు, జె.అరుణ్‌కుమార్, బి.సింహాచలం, ఎం.రమేష్, బి.అప్పలస్వామి, ఎం.కృష్ణమూర్తి, పి.సురేష్‌కుమార్, ఎ.భాస్కరరావు, డి.వెంకటరావు, డి.భాస్కర్‌రావు, బి.రామనాయుడు, పి.రామారావులు పాల్గొన్నారు.

**హిరమండలం :**



ఆర్థిక అసమానతలు లేని అభ్యుదయ, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని యుటియఫ్ మండలశాఖ అధ్యక్షులు ఎల్.వి.రమణ అన్నారు. ఆగష్టు 10న యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం చేసిన పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో కె.కోటేశ్వరరావు, నారా శంకరరావు, బి.జగదీష్, ఆర్.చిన్నబాబు, వై.రామారావు, ఎల్.గణపతి, కె.భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నరసన్నపేట :**



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా యుటియఫ్ పతాకాన్ని నరసన్నపేట మండలం జోగంపేట పాఠశాలలో శ్రీకాకుళం జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.వైకుంఠరావు, నరసన్నపేట మండల శాఖ అధ్యక్షులు కె.హరినారాయణ, ప్రధానకార్యదర్శి ఆర్. శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు జామి రామచంద్రరావు, సహాధ్యక్షులు యు.రామరావు, కోశాధికారి ఆర్.బాబురావు, పోలాకి నుండి టి. సుధీర్, వేణు, కోటబొమ్మాళి నుండి పురుషోత్తం, జగన్నాథం, నరసింహమూర్తి, కార్యదర్శులు కె.ఆదినారాయణ, ఎ.సంతోష్ కుమార్, ఎల్.శ్రీనివాసరావు, బి.సుభాష్‌బాబు, పి.కృష్ణారావు, కె. రమణ, పి.శ్రీనివాసరావు, ఎస్.ఉమాపతి, శివప్రసాదరావు, పి. తిరుమల రావుతోబాటు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**విజయనగరం జిల్లా**

ఆగష్టు 10న జిల్లా స్థాయిలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయనగరంలో కామాక్షి నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్ యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మన జెండా అని , మన నాయకులు వెంకటస్వామి గారు, రామిరెడ్డి గారు అందించిన ఈ వారసత్వాన్ని కొనసాగించేందుకు మనమంతా కృషి చెయ్యాలని అన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం సమస్యలు తీర్చకపోగా కొత్త సమస్యలు సృష్టించే విధంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమానికి మన జిల్లా కోశాధికారి జెఏవిఆర్ కె ఈశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించగా జిల్లా కార్యదర్శులు క్రిష్ణంనాయుడు, కుసుమన్న, నాగరాజు, పతివాడ త్రినాథ్, ఉమా మహేశ్వరరావు, ప్రసాద్, వాసుదేవరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి. రాజారావు, రాష్ట్ర కౌన్సిలర్ నిర్మల మరియు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గరివిడి :**




ఆగష్టు 10న యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంఆర్‌సి, గరివిడి ఆవరణలో మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మిరియాల కృష్ణారావు యుటియఫ్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమ ప్రస్థానాన్ని తెలియ జేయడం జరిగింది. ఉపాధ్యాయులు చేత యుటియఫ్ ప్రతిజ్ఞ, ఎంఆర్‌సి ఆవరణలో మొక్కలు నాటడం, ఉపాధ్యాయులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం యుటియఫ్ కార్యకర్త, గతంలో గరివిడి మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేసి ప్రస్తుతం విజయనగరంలో చేస్తున్న ఎజ్జిపురపు సూర్యనారాయణ ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం చీపురుపల్లిలోని బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి.భూపతి, జిల్లా కార్యదర్శి ఎం.సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు ఎన్.బలరాం, అధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, చీపురుపల్లి అధ్యక్షులు సూరి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి జి.పద్మావతి, టి.సంధ్య, బి.బంగార్రాజు, ఎం.రఘునాథరాజు, జి.లక్ష్మణ, డి.సతీష్,

ఎ.కనకేశ్వరరావు, వి.నారాయణమూర్తి, మీసాల శ్రీను, జి.ప్రసాద్, ఎం.వి.రమణమూర్తి, ఆర్.నాగేశ్వరరావు, కాకర్ల శ్రీను, ఎల్.వి. జగన్నాథరావు, జి.అప్పలనాయుడు, బి.వైకుంఠంనాయుడు, పి.ప్రకాశ్, ఎల్.పైడయ్య, ఎన్.త్రినాధ్, కె.రమణ, ఎన్.శ్రీనివాసరావు, కె.సత్యం, ఎం.వరప్రసాద్, బి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తవలస :**



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 46వ ఆవిర్భావ దినోత్సవంను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తవలస దాబాలు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మొదట యుటియఫ్ జెండాను జిల్లా సీనియర్ ఉపాధ్యాయుడు యన్.ఎరకయ్యి ఎగురవేశారు. యుటియఫ్ గీతాన్ని అధ్యక్షురాలు సిహెచ్. నిర్మలాదే మరియు పి.రమణమూర్తి ఆలపించారు. ఈ సందర్భంగా సంఘ ఆవిర్భావం,అధ్యయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ కలిగిన సంఘంగా, హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా సాధించిన విజయాలు, ఉద్యమ ప్రస్థానం గురించి మండల అధ్యక్షురాలు వివరించారు. సంఘ గొప్ప తనం గురించి మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.విజయగౌరి మాట్లాడారు.తదనంతరం సభ్యులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.వెంకట నాయుడు,జిల్లా కార్యవర్గ సభ్యులు కె. బాపునాయుడు, డి. వెంకటరమణ, పి. రమణమూర్తి, మండల శాఖ కార్యదర్శులు సిహెచ్. రవికుమార్, ఎన్.ఎస్. ప్రసాద్, పి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

**దత్తిరాజేరు :**



యుటియఫ్ దత్తిరాజేరు మరియు మెంటాడ మండల కమిటీల ఆధ్వర్యంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆగష్టు 10న గజపతినగరం ఎన్‌జిఓ హోమ్‌నందు జరిగాయి. ముందుగా యుటియఫ్ పతాకావిష్కరణ జిల్లా కార్యదర్శి పి.లక్ష్మణ చేశారు. పతాక గేయమును జిల్లా కార్యదర్శి సిహెచ్.భాస్కరరావు ఆలపించారు. దత్తిరాజేరు మండల అధ్యక్షులు యం.శివప్రసాదరావు సభకు అధ్యక్షత వహించారు.

సిహెచ్.భాస్కరరావు మాట్లాడుతూ గత 45 సం॥లుగా యుటియఫ్ ప్రస్థానం మరియు సాధించిన విజయాలను వివరించారు. పి.లక్ష్మణ మాట్లాడుతూ సంఘం యొక్క నిబద్ధత, రానున్న కాలంలో ఎదుర్కో బోయే సవాళ్లు గురించి వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరి "విద్యారంగం–తాజా పరిణామాలు" అంశంపై, అమ్మఒడి, నూతన విద్యా విధానం ముసాయిదా, విద్యాహక్కు చట్టం ప్రకారం 25% బలహీనవర్గాలను ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం కల్పించాలనే నిబంధన తదితర అంశాలపై మాట్లాడారు. సదస్సు అనంతరం గత మూడేళ్ళలో పాఠశాలల్లో రోల్ పెంచిన పాఠశాలల ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పి.రాంప్రసాద్, జిల్లా మహిళా విభాగం కో–కన్వీనర్ మాధవిలత, వి.రాధాభవాని, వి.సత్యనారాయణ, యస్.రవికుమార్, పి.శ్రీనివాసరావు, జి.పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి

**అమలాపురం టౌన్ :** తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అవిరళ కృషి చేస్తోందని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, రాయితీలకోసం పోరాడుతూనే సామాజిక స్పృహతో యుటియఫ్ పనిచేస్తుందన్నారు. యుటియఫ్ ఆవిర్భవించి 46 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా అమలాపురం ఎంప్లాయిస్ హోమ్‌లో వేడుకలను ఆగష్టు 10న ఘనంగా నిర్వహించారు. తొలుత యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు విప్పర్తి భానోజీరావు ఆవిష్కరించగా, రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ శిరోమణి బృందం పతాక గేయాన్ని ఆలపించారు. అనంతరం కడలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ ఐ.వి. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీనియర్ నాయకులు దంగుడుబియ్యం శ్రీరామమూర్తి మాట్లాడుతూ 1974 ఆగష్టు 10న అమలాపురంలో ఆవిర్భవించిన యుటియఫ్ ఉమ్మడి రాష్ట్రంలో 3వేల సభ్యత్వంతో ఉద్యమాలకు ఊపిరి పోసిందన్నారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులు జివి రమణ, ఎం. వెంకటేశ్వరరావు, జివిఎం శర్మ, రాయుడు రామారావు, ఐద్వా నాయకురాలు టి.నాగవరలక్ష్మి, ఎం.ఈశ్వరరావు, బి.రామకృష్ణ, బసవా శివానంద్, పి.భాస్కరరావు, బివిఎన్ వెంకటేశ్వరరావు, మండల, పట్టణ శాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉప్పలగుప్తం :**

గోపవరం పంచాయితీ జయపురం ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 10న జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యుటియఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సాధించిన ఘన విజయాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు బిబిఆర్ ప్రసాద్, ఏవి సత్యప్రియ, కె.శ్రీదేవి, ఎం.విశ్వప్రసాద్, కెవిఎన్ గౌడ్,

చంద్రశేఖర్, నాగశ్రీనివాస్, వెంకటేశ్వరరావు, శంకరరావు, కిశోర్, నాయకులు పాల్గొన్నారు.

**పాఠశాలల అభివృద్ధికి యుటియఫ్ కార్యాచరణ**



**దివాన్ చెరువు :** సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు యుటియఫ్ కార్యాచరణ చేపడుతోందని ఎస్టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని జడ్‌పి హైస్కూల్‌లో ఆగష్టు 10న ఘనంగా జరిగింది. యుటియఫ్ మండలాధ్యక్షుడు ఎం.శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరుణకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలో ఓ పాఠశాలను యుటియఫ్ దత్తత తీసుకుంటోందన్నారు. పాఠశాలల్లో విద్యాపరమైన అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ఆసక్తి ఉన్న గ్రామస్థులను ఇందులో భాగస్వాములను చేస్తామన్నారు. యుటియఫ్ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి చేయడంతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలో కూడా చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు.

తొలుత యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పి.మురళీ కృష్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాస్, నాయకులు సిహెచ్ దయానిధి, విజయరత్నం, సిహెచ్.చౌదరి, బాబూరావు, మహిళా నాయకులు సావిత్రి, పార్వతి, సుధారాణి, కృపారాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచారు.

**ఐ.పోలవరం :**



యు.టి.యఫ్. 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యు.టి.యఫ్. ఐ.పోలవరం మండల అధ్యక్షులు అప్పాడి వెంకటేశ్వర రావు అధ్యక్షతన యు.టి.యఫ్ మరియు ఎస్.టి.ఎఫ్.ఐ పతాకా విష్కరణ మండల వనరుల కేంద్రం వద్ద జరిగింది. ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని జిల్లా కౌన్సిలర్ మట్టపర్తి శ్రీనివాసరావు, యు.టి.ఎఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త నేదూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు అప్పాడి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ 1974 ఆగస్ట్ 10న ఒకచారిత్రక అవసరంగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా, అధ్యయనం–అధ్యాపనం–సామాజిక స్పృహ అనే సిద్ధాంతాలతో యు.టి.ఎఫ్ ఆవిర్భవించిందని, ఆనాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల శ్రేయస్సుకు నిరంతరం కృషిచేస్తున్న ఏకైక సంఘం ఒక్క యు.టి.యఫ్ మాత్ర మేనని కొనియాడారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హొమ్, మురమళ్ళ నందురోగులకు పండ్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంటా సూర్యచంద్ర రావు, పండు శ్రీనివాసరావు గారు, పితాని సత్యబాబు గారు, చిప్పల శ్రీనివాస రావు, బుద్ధరాజు జగన్నాథ రాజు గారు, జనిపల్లి శ్రీనివాస రావు, గ్రంధి శివప్రసాద్, పడమటి ఏడుకొండలు, కాశి శివరామకృష్ణ, పలివెల ఏడుకొండలు, పువ్వాల శ్రీనివాసరావు, గొల్లపల్లి గంగాధరరావు గారు పాల్గొన్నారు.

**కడియం :**

యు.టి.యఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం ఆగష్టు 10న కడియంలో ఘనంగా జరిగింది. కడియం బొబ్బిలివంతెన సెంటర్లో యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు ఈ.ప్రసాదరావు, బి.ఆనంద విజయ్‌కుమార్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బాలాజీ, ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే పరమావధిగా యుటియఫ్ ఆవిర్భవించిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో అవినీతికి తావు లేకుండా రాజీలేని పోరాటం చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో డి.నాగేంద్ర, ఉంగరాల వీరభద్రరావు, అనిత, ఎండి అసదుల్లాఖాన్, రామరాజు, చిలుకూరి శ్రీనివాసరావు, అరుణ కుమారి, భీమయ్య, కంచే వెంకటేశ్వరరావు, పద్మాంజనేయులు, పితాని సత్యనారాయణ పాల్గొన్నారు.

**కిర్లంపూడి :**



యు.టి.యఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని కిర్లంపూడిలో ఆగష్టు 10న ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు శరకణం బాబులు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు మేడసాని సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి బాలిన నూకరాజు మాట్లాడుతూ విద్యారంగానికి, ఉపాధ్యాయుల సంక్షేమాని కి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం యుటియఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.వీరబాబు, ఏవివి రమణ, నామన రమణ, కుమార్, సావిత్రి, అనంతలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :**



యు.టి.యఫ్. 46వ అవతరణ దినోత్సవం, మామిడికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ఎ.కొండయ్య అధ్యక్షతన మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త కె.సత్యనారాయణ ఆవిష్కరించగా ఎ.కొండయ్య, కె.శ్రీనివాసు, సిహెచ్.కేశవరావు ఉద్యమ గేయాన్ని ఆలాపించారు. గౌరవాధ్యక్షులు వై.నాగేశ్వరరావు మాట్లాడుతూ యుటియఫ్ ఆవిర్భావం నాటినుండి ఉపాధ్యాయులకు సాధించిన సౌకర్యాలు, విజయాలు నిలబెట్టుకోవడానికి ఉద్యమ స్ఫూర్తితో మెలగాలని అన్నారు.

ఉపాధ్యక్షులు టి.ఆర్.కె.గణపతిరావు, సంక్షేమ పథకం జిల్లా బాధ్యులు సిహెచ్.కేశవరావు, ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ సహకారం తీసుకోవడానికి మరింతగా కృషి చేయాలని, విధి నిర్వహణలో వుండగా మొబైల్ వినియోగం నిషేదించి అంకితభావంతో పనిచేస్తూ సమాజంపట్ల ప్రభుత్వ ఉపాధ్యాయుల పూర్వ ఔన్నత్యాన్ని నెలకొల్ప టంలో మార్గదర్శకులుగా మెలగాలని సందేశమిచ్చారు. 35మంది పైగా పాల్గొన్న ఈ పతాకోత్సవంలో బి.పెద్దిరాజు, ఆర్.నాగేశ్వరరావు, కె. నరసింహారావు, ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్, ఎన్.వరలక్ష్మి, వైయస్ఆర్ వి అప్పారావు, ఎం.డి.ఎస్.హుస్సేన్, ఎం.సత్యనారాయణ, జి.నాగే శ్వరరావు తదితరులు సందేశాలిచ్చారు.

**రాజమహేంద్రవరం :**



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక యుటియఫ్ హోంనందు పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ షరీఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.వెంకటేశ్వరరావు, ప్రకాష్, ఐడికెడి రాజేశ్వరి, సంక్షేమ పథకం డైరెక్టర్ ప్రసాద్, రాజమహేంద్రవరం రూరల్ ప్రధాన బాధ్యులు కిశోర్, శేషగిరిరావు, ప్రకాష్, నగరశాఖ అధ్యక్షులు సిహెచ్. ఆశీర్వాదం, ప్రధానకార్యదర్శి ఈ.బాలసుంకయ్య, మల్లిపూడి శివాజీ తదితరులు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. నగర శాఖ నాయకులు ఎం.వి.వి.సత్యనారాయణ, మల్లేశ్వరరావు, మొల్లేటి సూర్య నారాయణ, కె.వి.వి.సత్యనారాయణ, సుదీర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**కరప :**



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి యుటియఫ్ కృషి చేస్తుందని మండలశాఖ అధ్యక్షుడు వడ్డి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కరపలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఆగష్టు 10న జరిగిన యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ముందుగా యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటియఫ్ మండలశాఖ కార్యదర్శి పి.రాజబాబు, బి.శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, వెంకటలక్ష్మి, శేషుకుమారి, దుర్గా రావు, సాగర్, బుల్లికాపు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**రాజోలు :**



రాజోలులో మోటూరి సుబ్బారావు స్వగృహం వద్ద యుటియఫ్ సంఘం 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 10న నాయకులు ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ పతాకాన్ని గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది సంఘ నాయకుల త్యాగం వల్ల యుటియఫ్ ఎదురులేని సంఘంగా రూపుదిద్దుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కట్టా రామదుర్గారావు, యుటియఫ్ అసోసియేట్ అధ్యక్షుడు కె.రాజబాబు, ఆర్.శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, సత్యనారాయణ, సత్తిబాబు, బి.సత్యనారాయణమూర్తి, కడలి రామ్‌కుమార్, కడలి వాసు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

## ఘనంగా యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటియఫ్) 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న యుటియఫ్ ని స్థాపించి అన్ని మేనేజ్‌మెంట్లు, అన్ని కేడర్ల ఉపాధ్యాయులను ఏకత్రాటిమీదకు తెచ్చేందుకు కృషి చేసి అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటియఫ్ తనదైన ముద్ర వేసుకుందని అన్నారు.

యుటియఫ్ పతాకాన్ని జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు గారు ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం

లో జిల్లా ఆడిట్ కన్వీనర్ వి.బి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.రవి కుమార్, సుధారాణి, ఏలూరు, పెదపాడు నాయకులు బి.మోహనరావు, కె.వి.అప్పారావు, జి.సాయిశ్రీనివాస్, జి.వి.రంగమోహన్, కృష్ణయ్య, ఎస్.కె.ముస్తాఫాలి, కె.కిరణ్, ఓ.వి.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.


**భీమవరం :**



ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవటానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అన్నారు. యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కార్యాలయం వద్ద జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు యుటియఫ్ పతాకాన్ని గోపీమూర్తి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 'అమ్మఒడి' పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలన్నారు. అప్పుడే ప్రభుత్వ విద్యారంగం నిలబడగలుగుతందన్నారు.

ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయకుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాస రాజు, ఉండి, పాలకోడేరు, భీమవరం మండలాల ప్రధానకార్య దర్శులు కె.వామనమూర్తి, జి.సుధాకర్, జి.శ్రీరామకృష్ణ ప్రసాద్, పి.ఎస్.విజయరామరాజు, ఎం.వెంకటేశ్వరరావు, వై.బుచ్చిరాజు, శ్యామలరావు, పిల్లి శ్రీనివాస్, కె.చంద్రరావు, వి.సత్యస్వరూప్, కె.త్రిమూర్తులు, డి.అలెగ్జాండర్, బి.ఆర్.ఎం.కె.స్వామిలు పాల్గొన్నారు.

**పోడూరు :**



యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం ఎంపిపి పాఠశాల ఎన్.ఆర్. పేట, జన్నూరు ఆవరణనందు అత్యంత ఘనంగా నిర్వహించారు. అమరవీరులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి, ఎస్.ఆర్.పోలిశెట్టి, పి.వి.సుబ్బరాజు చిత్రపటాలకు పుష్పమాలాంకరణ గావించి ఘన నివాళి అర్పించారు. యుటియఫ్ పతాకావిష్కరణ బి.హెచ్.సత్యనారాయణ, యుటియఫ్ గీతాలాపన కవి, రచయిత తాళాబత్తుల వెంకటేశ్వరరావు చేశారు. తదనంతరం యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పులఖండం శ్రీనివాస్, పి.సోమరాజు, కె.వి.వర్మ తదితరులు ఉపన్యసించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వి.రమణ, ఎం.వి.రాజశేఖర్, గౌరవాధ్యక్షులు బి.ఏ. సత్యనారాయణ, సహాధ్యక్షులు ఆర్.గోవింద్, సిహెచ్.బట్టి బుల్లెమ్మ, కోశాధికారి డి.క్షేమమూర్తి, మండల యుటియఫ్ ఆడిట్ కన్వీనర్ బి.శేషగిరి, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు దాదాపు 70మంది పాల్గొని అత్యంత ఘనంగా యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

## కృష్ణా జిల్లా

**అవనిగడ్డ :**



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే యుటియఫ్ ధ్యేయమని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.కనకరావు అన్నారు. ఆగష్టు 10న అవనిగడ్డలో జరిగిన యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యుటియఫ్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో యుటియఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.శివరామకృష్ణ, ఎన్.శ్రీకాంత్, మోపిదేవి మండలశాఖ నుంచి ప్రసాద్, ఎన్.ఎం.స్వామి, యుటియఫ్ నేతలు బుజ్జిబాబు, రాజగోపాలరావు, కె.రాజశేఖర్, ఎన్.ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ :**



చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి తదితరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని యుటియఫ్ కార్యాలయం ఇన్‌చార్జ్ నీలం ప్రభాకరరావు పేర్కొన్నారు. ఆగష్టు 10న యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకుడు కె.వి.సుబ్బారావు సంఘ కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లాశాఖ సహాధ్యక్షులు టి.సీతారామయ్య, నాగరాజు, గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ, పెదపారుపూడి, ముదినేపల్లి, గుడివాడ రూరల్ మండలాల నాయకులు కెఎల్‌సి శ్రీనాథ్ పాల్గొన్నారు.

**నాగాయలంక :**



ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ సామాజిక స్పృహ కలిగిన సంఘం యుటియఫ్ అని జిల్లా కార్యదర్శి బి.జి. గోపాలకృష్ణ అన్నారు. యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా నాగాయలంక యుటియఫ్ కార్యాలయం నందు పతాకావిష్కరణ చేశారు. అనంతరం నాగాయలంకలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బియ్యం, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు డి.నిరీక్షణరావు, యం.యజ్ఞనారాయణ, సబ్బినేని సురేష్, వనమా రామకృష్ణ, ఎ.లంకేశ్వరరావు, మద్ది శ్రీనివాసరావు, డి.నవజీవన్, బి.గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న జిల్లా కార్యాలయం, ఒంగోలునందు యుటియఫ్ సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ జెండావిష్కరణ చేశారు. రాష్ట్ర కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయుల సంక్షేమానికి, పాఠశాలల అభివృద్ధికి పాటు పడుతుందన్నారు. ఉపాధ్యాయులు హక్కులతోపాటు బాధ్యతగా పని చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.రవి, గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శులు ఎన్.చిన్నస్వామి, ఎన్.వెంకటేశ్వరరావు, జి.ఉమా మహేశ్వరి, సీనియర్ నాయకులు షేక్ షంషుద్దీన్, జి.శేషయ్య, టి.వి.ఆర్. సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాలోని అద్దంకి, మార్కాపురం, పొదిలి, గుడ్లూరు, కందుకూరు, శింగరాయకొండ, దొనకొండ, కనిగిరి, మార్టూరు, ఇంకొల్లు, త్రిపురాంతకం, గిద్దలూరు, కొండెపి, చీరాల, దర్శి ప్రాంతీయ కేంద్రాలలో యుటియఫ్ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**గుడ్లూరు :**

విద్యాశాఖలో ప్రభుత్వం బదిలీలు చేపట్టాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు అన్నారు. యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గుడ్లూరు ఎంఇఓ కార్యాలయం దగ్గర యుటియఫ్ జెండాను ఆగష్టు 10న ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యాశాఖలో అనేక సమస్యలపై యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అనేక పోరాటాలు చేసి తమ హక్కులు సాధించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. యుటియఫ్ మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, కుమారస్వామి, ఉపాధ్యాయులు టివివి కృష్ణకుమార్, మక్కెన రమేష్, పి.మనోహరం, ఆర్.సుధాకర్, ఎన్.సూర్యనారాయణ, జి.మధు, వై.మాల్యాద్రి, ఎస్‌కె రసూల్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

## యుటియఫ్ ప్రస్థానం ప్రశంసనీయం



**ఆత్మకూరు :** ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆత్మకూరు పట్టణంలోని యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆగష్టు 10న ఘనం నిర్వహించారు. యుటియఫ్ గౌరవాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్, ఏఎస్ పేట, అనంతసాగరం యూనియన్ నాయకులు మురళీకృష్ణ ఆధ్యర్యంలో యుటియఫ్ పతాకావిష్కరణ చేశారు.

**చేజర్ల :**



యుటియఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సులభతర పద్ధతుల్లో విద్యా బోధన చేసే మెటీరియల్‌ను తయారు చేయడంలో యుటియఫ్ ఉపాధ్యాయులు సుశిక్షితులయ్యారని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మాదాల రవిబాబు అన్నారు. చేజర్ల మండంలో నూతనంగా నిర్మించిన యుటియఫ్ భవన్‌లో ఆగష్టు 10న ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో టిఎల్‌ఎం వర్క్‌షాప్ నిర్వహించారు. ముందుగా యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయం ఎదుట సీనియర్ నాయకులు ఎ.సుబ్బరత్నం చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం టిఎల్‌ఎం వర్క్‌షాపు నిర్వహించారు.

**చిత్తూరు జిల్లా**

## ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం



**మదనపల్లె :** ఉద్యోగుల సమస్యలపై యుటియఫ్ రాజీలేని పోరాటం చేస్తోందని యుటియఫ్ సీనియర్ నాయకులు ఉత్తన్న తెలిపారు. ఆగష్టు 10న క్రిష్ణానగర్ మున్సిపల్ పాఠశాలలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తన్న మాట్లాడుతూ యుటియఫ్ లక్షమంది సభ్యత్వంతో అగ్రగామి సంఘంగా వుందన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహలే లక్ష్యంగా పనిచేస్తున్న సంఘం యుటియఫ్ అన్నారు. జిల్లా సహాధ్యక్షులు రవిప్రకాష్ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు సాధించుకున్నామన్నారు. ప్రభుత్వ విద్యాపరిరక్షణకు పోరాటాలే శరణ్యమన్నారు. జిల్లా కార్యదర్శి హేమలత మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలన్నారు. కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే రద్దు చేయాలన్నారు. అనంతరం యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ సుధాకర్, భాస్కర్‌రెడ్డి, పురం వెంకటరమణ, శ్రీనివాసలు, అజంతుల్లా, అంజాద్, నాగభూషణం, వెంకటరమణ నాయక్, హరికృష్ణ, సుధాకర్, దివాకర్, మునిరత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**నగరి :**



స్థానిక ఎంపిపి సౌత్ పాఠశాలలో యుటియఫ్ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ జయరామయ్య ఆవిష్కరించారు. యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు కుప్పరాజు, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాసులు, జనార్ధన్, సభ్యులు సంతోష్, సుధీర్, హరిదాస్, జయరాం పాల్గొన్నారు.

**విజయపురం :**




యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆగష్టు 10న ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. స్థానిక భవిత కేంద్రంలో మండల గౌరవాధ్యక్షులు చంద్రయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మణిగండన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ యుటియఫ్ కార్యకర్త మునిచంద్రారెడ్డి పతాకావిష్కరణ చేశారు. అనంతరం భవిత విద్యార్థులకు క్రీడా, అభ్యసన సామగ్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, మండల నాయకులు మదన్ ముషాయర్, సురేష్, వంశీకృష్ణ, జనార్ధన్, పూర్ణచంద్ర, బాబు, విజయకుమార్, మణి, ప్రకాష్, హరికృష్ణ, భవిత ఉపాధ్యాయులు నేతాజీ పాల్గొన్నారు.

**పలమనేరు :**




యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటియఫ్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయం వద్ద యుటియఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త, విశ్రాంత ఉపాధ్యాయులు జి.అంజప్ప ఆవిష్కరించారు. సమావేశానికి హాజరైన ఎన్.సోమచంద్రారెడ్డి, జి.వి.రమణ మాట్లాడుతూ యుటియఫ్ ఆవిర్భవించినప్పటి నుండి 2 తెలుగు రాష్ట్రాలలో అప్రతిహతంగా విస్తరిస్తూ మండలాలు, జిల్లాలకు విస్తరించి రాష్ట్రంలోనే అగ్రేసర సంఘంగా ఒక లక్షపై చిలుకు ఉపాధ్యాయ సభ్యత్వం కలిగి ఉందన్నారు. ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు కల్పించడంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగభూషణం, గురుమూర్తి, పాపయ్య, డివిజన్ నాయకులు కృష్ణమూర్తి, దయానందుడు, హరిగోవిందయ్య, బాబు, సుబ్రమణ్యం, వేమచంద్రారెడ్డి, ప్రకాష్, రామ్మోహన్, బషీర్, విజయ్‌కుమార్, వెంకటరమణ, శ్రీనివాసులు, ప్రసన్నకుమార్, సాంబిరెడ్డి, మురళీకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### చరిత్రాత్మకమైన రోజు ఆగష్టు 10

ఉపాధ్యాయ ఉద్యమంలో ఆగష్టు 10వ తేదీ చరిత్రాత్మక రోజు అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ పేర్కొన్నారు. నాడు ఉపాధ్యాయుల జీవితాలు దుర్భరంగా ఉండేవనీ, అన్ని క్యాడర్లు, మేనేజ్‌మెంట్ల ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తెచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించే క్రమంలో 1974 ఆగష్టు 10వ తేదీన యుటియఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. ఆగష్టు 10న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సామాజిక సమస్యలపై కూడా స్పందించి అనేక కార్యక్రమాలు చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బరాజు, జాబీర్, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, మస్తానయ్య, రామాంజనేయులు, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి, నాయకులు వెంకటసుబ్బయ్య, జావీద్, బాబు, సుజిత్‌కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పోరుమామిళ్ళ :**



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మహర్షి ఉన్నత పాఠశాలలో జెండావిష్కరణ చేయటం జరిగింది. అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ అనే లక్ష్యాలతో స్థాపించబడి, ఉపాధ్యాయుల మరియు విద్యా వ్యవస్థలో వచ్చే నూతన పోకడలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, రాష్ట్రంలోనే అత్యధిక ఎమ్మెల్సీ స్థానాలను ఉపాధ్యాయులచే ఎన్నిక కాబడి ఉపాధ్యాయ పక్షపాతిగా యుటియఫ్ సంఘం ముందుకెళ్తుంది. 'అమ్మఒడి' పథకం ప్రభుత్వ పాఠశాలలకే కేటాయించాలని, బదిలీలు, పండిట్ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కౌన్సిలర్ ఇ.జయరామయ్య ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.చెన్నయ్య, ఎం.వి.రమణమూర్తి, పిచ్చిరెడ్డి, ఆర్.వి.బాబు రావు, జి.తిరుపతిరెడ్డి, చెన్న కిష్టయ్య, బాలవెంకటరెడ్డి, ఎం.సి. గురయ్య, మస్తాన్, ఖాజా నాయక్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## ఘనంగా యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం

**ఆదోని:**



యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న ఆదోని పట్టణంలోని యుటియఫ్ కార్యాలయంలో హెచ్ఎం సలాఉద్దీన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి హనుమంతులు మాట్లాడుతూ యుటియఫ్ ఏర్పడిన తర్వాత సమస్యలపై స్వతంత్రంగా ఉద్యమాలు చేయడంతోపాటు ఐక్యఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించామని తెలిపారు. నాయకులు గాడిలింగ, రంగన్న, మల్లయ్య, పెద్దయ్య, సుధాకర్, రాజ హుస్సేన్, జీవిత, నారాయణ, రుద్రమణి, నాగేష్, గోపి, శేకన్న పాల్గొన్నారు.

**గోనెగండ్ల:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ విద్యా పరిరక్షణతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సంక్షేమమే యుటియఫ్ ధ్యేయమని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.రాఘవేంద్ర, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిక్రియా, నరసింహులు అన్నారు. యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆగష్టు 10న యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. గోనెగండ్లలోని పై స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా॥ చంద్రకాంత్ చేతుల మీదుగా యుటియఫ్ నాయకులు బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయించారు.



**ఎమ్మిగనూరు :**




ఉపాధ్యాయ సమస్యల పరిష్కార దిక్సూచి యుటియఫ్ అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు పేర్కొన్నారు. ఆగష్టు 10న యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకులు భాస్కర్‌బాబు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో దావీదు, జ్ఞాన ప్రకాష్‌రావు, హనుమంతు, రామాంజనేయులు, లక్ష్మన్న, పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల :**



స్థానిక భగత్‌సింగ్ గ్రంథాలయ ఆవరణంలో ఆగష్టు 10న యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి జాకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ ఆశయాలుగా ఉపాధ్యాయులు హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా గత 46 సం॥లుగా యుటియఫ్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, వివిధ మండలాల నాయకులు వెంకటేశ్వర్లు, యాసిన్‌బాబు, చక్రవర్తి, ప్రతాప్, మహమ్మద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**ఆళ్లగడ్డ :**



పట్టణంలోని యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ఆవిష్కరించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, ఐజయ్య మాట్లాడారు.

**ఆత్మకూరు :**

ఆగష్టు 10న యుటియఫ్ జెండాను మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఆవిష్కరించారు. అనంతరం యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ నాగస్వామి, నాయక్‌లు మాట్లాడారు. యుటియఫ్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ సామాజిక స్పృహతో ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు.



యుటియఫ్ నాయకులు బాలాజీరావు, ఈశ్వర్‌రెడ్డి, వరవీంద్రనాయక్, సుబ్రమణ్యం, మండల సీనియర్ నాయకులు పుల్లన్న, సాయిప్రసాద్, అమీర్ పాల్గొన్నారు.

**కోవెలకుంట్ల :**



పట్టణంలోని యుటియఫ్ కార్యాలయం ఆవరణలో యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడారు. యుటియఫ్ నాయకులు వెంకటయ్య, నబీ రసూల్, కిరణ్, ఖలీల్, మాధవి, అనిల్, మాధవ, అనిల్, మదార్‌వలీ, విజయ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నరసింహుడు, భాస్కర్ పాల్గొన్నారు.

**డోన్ :**



యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డోన్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్ నరసింహుడు మరియు యుటియఫ్ డోన్ డివిజన్ సీనియర్ నాయకులు రామకృష్ణా రెడ్డి సారథ్యంలో 40 మంది యుటియఫ్ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. పతాక ఆవిష్కరణ అనంతరం పతాక గేయాన్ని జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యంశెట్టి, డోన్ కార్యకర్త సంజీవ రాయుడు కలిసి ఆలపించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ఎస్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిలుగా హాజరైన రామకృష్ణా రెడ్డి, నరసింహుడు, లతీఫ్, శాంతి ప్రియ, మాణిక్యం శెట్టి, చిన్నప రెడ్డి, సుబ్బ రాయుడు, రఘు నాయక్ తమ సందేశాన్ని అందించారు.

నరసింహుడు మాట్లాడుతూ రీ గ్రూపింగ్ స్కేల్ మరియు ఆటోమేటిక్ అడ్వాన్సు మెంట్ స్కీం సాధించడంలో యూటీఎఫ్ పాత్ర మరవలేనిదని చెప్పారు.

**వృద్ధాశ్రమంలో సామాజిక సేవా కార్యక్రమాలు :** యుటియఫ్ జిల్లా కార్యదర్శి శ్రీమతి శాంతి ప్రియ ఆశ్రమంలోని వారికి ఉచితంగా దుప్పట్లు అందజేయడం జరిగింది. డోన్ సీనియర్ నాయకులు సుబ్రమణ్యం బ్రెడ్లు అందజేయడం జరిగింది. రామకృష్ణా రెడ్డి శాలువాలు అందజేయడం జరిగింది. ప్యాపిలి మరియు డోన్ మండలాల ఆధ్వర్యంలో ఉచితంగా పండ్లు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, జయరాముడు, అంజనప్ప, లక్ష్మి కాంత రెడ్డి, ఖలీల్, పవన్, రమేష్, మద్దిలేటి స్వామి, సుబ్బ రాయుడు, వెంకటేశ్వర్లు, క్రిష్ణమాచారి, కృష్ణానాయక్, నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలూరు :**



సిపిఎస్‌ను రద్దు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బసవరాజు, కాశీం అన్నారు. యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని

ప్రాథమిక పాఠశాల వద్ద సీనియర్ నాయకులు మురళీ, అబ్దుల్ సలాం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, సురేష్‌బాబు, పార్థసారథి, మంగయ్య, గోపాల్, కేశన్న, సురేష్, వన్నూర్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూరు :**



పట్టణంలోని సియస్ఐ పాఠశాలలో యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 10న ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్.ముర్తుజావలి మాట్లాడుతూ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల పదోన్నతులను 1996 డిఎస్‌సి నుండి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాన్‌క్రిస్టోస్టం, సురేష్, కోటేశ్వరరావు, తిరుమలయ్య, శివరాముడు, సుధీర్ పాల్గొన్నారు.

**పత్తికొండ టౌన్ :**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని యుటియఫ్ జిల్లా కార్యదర్శి యహోసువా అన్నారు. యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 10న ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. స్థానిక యుటియఫ్ కార్యాలయంలో యూనియన్ పతాకాన్ని సీనియర్ నాయకుడు నర్సోజీరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యహోసువా మాట్లాడుతూ గత 46 యేళ్ళుగా యుటియఫ్ విద్యారంగాభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. సిపిఎస్ రద్దుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఎంఈఓ రంగస్వామికి నోటు బుక్కులు, పెన్నులు అందజేసి వాటిని పేద విద్యార్థులకు పంపిణీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు ప్రసాద్‌బాబు, రామమౌళి, నజీర్ అహ్మద్, భాస్కర్, నరసింహులు, ఆదిశేఖర్‌రెడ్డి, రంగస్వామి, శేఖర్, షరీఫ్, అలీఅహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## సమానమైన, నాణ్యమైన విద్య అందించగలిగే ప్రభుత్వ విద్యారంగాన్నికాపాడుకోవాలి

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం ఆగష్టు 10న జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ యుటియఫ్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిలాన్ మాట్లాడుతూ 1974 ఆగష్టు 10న యుటియఫ్ ఆవిర్భవించిందని, ఆ తరం నాయకులు అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి తమ ఉద్యోగాలు వదులుకొని ఉద్యమాలు చేశారన్నారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ సాధనలో, అప్రెంటిస్ రద్దులో క్రియాశీలకంగా పనిచేసి సాధించుకున్నామని అన్నారు.

సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి నాగేంద్రలు మాట్లాడుతూ ఉద్యమాలు మరింత సంఘటితం కావాలని, ప్రజాస్వామిక హక్కులు కాపాడుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు చైతన్యవంతులు, సంఘటితం కావాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి సాయినాథ్‌బాబు, ప్రమీల, కోటేశ్వరప్ప, దేవేంద్రమ్మ, లింగమయ్య, శ్రీనివాసులు, కొండప్ప, గోపాల్, నాగేంద్ర, సలావుద్దీన్, శేషప్ప, శివరుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మాజీ సిఎం షీలా దీక్షిత్ కన్నుమూత



ఢిల్లీ మాజీ సీఎం నేత షీలా దీక్షిత్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో జులై 20న కన్ను మూశారు. ఆమె వయసు 81 సం॥లు. 1938 మార్చి 31న షీలా దీక్షిత్ జన్మించారు. ఢిల్లీకి అత్యంత ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. 1998 డిసెంబర్ 3 నుంచి 2013 డిసెంబర్ 28 వరకు ఆమె ఢిల్లీ సీఎంగా విధులు నిర్వర్తిం చారు. 2014 మార్చి 11 నుంచి అదే సంవత్సరం ఆగస్ట్ 25 వరకు కేరళ గవర్నర్‌గానూ కొనసాగారు.


1984లో షీలా దీక్షిత్ తొలిసారి ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1986 నుంచి 89 వరకు రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. 1998 అసెంబ్లీ ఎన్నికల్లో గోల్ మార్కెట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పటి నుంచి వరుసగా మూడుసార్లు ఆమె ఢిల్లీ సీఎంగా సేవలు అందించారు.

# ఉప ముఖ్యమంత్రి హామీతో యుటియఫ్ పోరాటం వాయిదా

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం మరియు ప్రమోషన్స్ లో చోటు చేసుకున్న అక్రమాలను సరిచేయాలని జిల్లా విద్యాశాఖాధి కారి అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ యుటియఫ్ 10 రోజులుగా చేస్తున్న ఆందోళన ఆగష్టు 31 నాటికి తీవ్ర తరమైంది. ఉదయం నుండి సాయంత్రం వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి సాయంత్రం 6 గం॥ల నుండి చేపట్టిన డిఇఓ కార్యాలయ దిగ్బంధనా కార్యక్రమం సెప్టెంబర్ 1 ఉదయం 11 గంటల వరకు కొనసాగింది. ఈ దిగ్బంధన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులతో పాటు ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీలు పాల్గొన్నారు.



ఆర్‌జెడి కార్యాలయం నుండి డిఇఓ కార్యాలయానికి అందిన ఆర్‌జెడి నివేదికలో పేర్కొన్న విధంగా కౌన్సిలింగ్ అనంతరం ఇచ్చిన ప్రమోషన్స్‌లో కౌన్సిలింగ్ కమిటీ ఆమోదం లేనందున సదరు ప్రమోషన్ నిలుపుదల చేసి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యాశాఖ కౌన్సిలింగ్ నిబంధనలు అతిక్రమించి ప్రమోషన్ అక్రమాలకు పాల్పడటంలో ఆర్‌జెడి, కమీషనర్లు జిల్లా విద్యాశాఖాధికారి వ్యవహార శైలిపై చర్యలు కోసం ప్రభుత్వానికి సిఫారసు చేయాలని అన్నారు. లేని పక్షంలో ఉపాధ్యాయులు వ్యవస్థ పట్ల నమ్మకం కోల్పోతారని అన్నారు. జిల్లా విద్యాశాఖా ధికారి సరిగా స్పందించనందున డిఈఓ కార్యాలయంనందే యుటియఫ్ నాయకులతోపాటు ఎమ్మెల్సీలు రాత్రంతా బైటాయించి తమ నిరసనను తెలియ జేశారు.






డిఇఓ వ్యవహారశైలిని ఎమ్మెల్సీలు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఉపముఖ్యమంత్రి ఆళ్ళ నాని దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఉపముఖ్యమంత్రి ఆర్‌జెడి రిపోర్టును అనుసరించి ప్రమోషన్‌లో చోటు చేసుకున్న అసంబద్ధతను సరిచేయాలని కలెక్టరుకు సూచించారు. కలెక్టరు స్పందిస్తూ గ్రామ సచివాలయ పరీక్షలు అనంతరం సెప్టెంబర్ 3వ తేదీన ఎమ్మెల్సీలు మరియు యుటియఫ్ నాయకులతో చర్చించి సమస్యను నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని ఉపముఖ్యమంత్రికి తెలిపారు.

ఉపముఖ్యమంత్రి ఆళ్ళ నాని, ఎమ్మెల్సీలు, యుటియఫ్ రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడుతూ సమస్యను ఆర్‌జెడి నివేదిక ప్రకారం పరిష్కారం చేస్తామని యుటియఫ్ ఆందోళన విరమించాలని కోరారు. ఆళ్ళ నాని మరియు కలెక్టరు ఇచ్చిన హామీ మేరకు యుటియఫ్ గత 10 రోజులుగా చేస్తున్న ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి. జయకర్, బి.గోపీమూర్తి తెలిపారు. సమస్య పరిష్కారం కాని పక్షంలో సెప్టెంబర్ 4వ తేదీ నుండి ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షురాలు కె.హరి ప్రియ, జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.కనకదుర్గ, ఆర్.రవికుమార్, జిల్లా నాయకులు వి.బి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, పి.శివప్రసాద్, పిల్లి విష్ణుమూర్తి, పూరేటి శ్రీనివాస్, సిహెచ్. సత్యనారాయణ, డి.లింగేశ్వరరావు, బి.సుభాషిణి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న : రూ.398/-ల వేతనంపై నియమించబడిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఎవరు మంజూరు చేయాలి? ఆర్థిక లాభం ఎప్పటినుండి వస్తుంది? సర్వీస్‌లో ఉన్నవారికి వర్తిస్తుందా? పదవీ విరమణ చేసినవారికి మాత్రమే వర్తిస్తుందా?**

**– పెంపన వెంకటేశ్వరరావు, రామభద్రపురం**

**జవాబు :** ఇంక్రిమెంట్ మంజూరుచేసే అధికారే నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చేయాలి. జిఓ ఎంఎస్ నం.28 విద్యాశాఖ, తేది.01.03.2019 ప్రకారం ఆర్థిక లాభం ఏమీ లేదు. నోషనల్ ఇంక్రిమెంట్లని కేవలం పెన్షన్ లెక్కింపుకు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

**ప్రశ్న : పదవీ విరమణ అర్ధవేతన సెలవు 264 రోజులు, సంపాదిత సెలవు 49 రోజులు ఉన్నవి. ఆయనకు ఎన్ని అర్ధవేతన సెలవు నగదుగా మార్చుకోవచ్చు?**

**– పంపన వెంకటేశ్వరరావు, రామభద్రపురం**

**జవాబు :** పదవీ విరమణ చేసిన సందర్భంలో సంపాదిత, అర్ధజీతపు సెలవు కలిపి 300 రోజులవరకు నగదుగా మార్చుకొనవచ్చును. మీకు 49 రోజులు సంపాదిత సెలవు ఉన్నందున 251 రోజులు అర్ధజీతపు సెలవును నగదుగా మార్చుకొనవచ్చును.

**ప్రశ్న : జిఐఎస్ యూనిట్ ధర ప్రారంభం నుండి ఎంత వుందో తెలియజేయగలరు.**

**– పి.ప్రతాప్, విజయనగరం**

**జవాబు :** జిఐఎస్ 1.11.1984 నుండి ప్రారంభం అయ్యింది. 01.11.1984 నుండి యూనిట్ విలువ రూ.10/–లుగాను 01.11.1994 నుండి రూ.15/–లుగాను ఉన్నది.

**ప్రశ్న : దసరా సెలవులకి ముందు 10 రోజులు సంపాదిత సెలవు పెట్టుకొని దసరా సెలవుల అనంతరం విధులలో చేరవచ్చునా?**

**– శ్రీనివాసులరెడ్డి, పులువెందుల**

**జవాబు :** దసరా సెలవులు 10 రోజులకు మించి వున్నందున ప్రిఫిక్స్ సఫిక్స్ వర్తించవు.

**ప్రశ్న : సిపిఎస్ ఉద్యోగి మరణించారు. ఆయన భార్యకు కుటుంబ పింఛను వర్తిస్తుందా?**

**– కేశవులు, నెల్లూరు**

**జవాబు :** వర్తిస్తుంది. అయితే జిఓ ఎంఎస్ నం.121 ఆర్థిక; తేది.18.07.2017 ప్రకారం సిపిఎస్‌లో నిల్వ ఉన్న సొమ్ము కావాలో, పెన్షన్ కావాలో అనేది కుటుంబ పింఛనుదారు ఆప్షన్ ఇవ్వవలసి వుంటుంది. కుటుంబ పింఛను కావాలంటే సిపిఎస్‌లో నిల్వవున్న మొత్తం ప్రభుత్వానికి జమ చేయవలసి ఉంటుంది.

**ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు గత 5 సం॥లుగా తరచుగా ఫిట్స్ వచ్చి పాఠశాలలో పడిపోతున్నాడు. ఆ ఉద్యోగి మెడికల్ ఇన్‌వాలిడేషన్ పై రిటైర్మెంట్ తీసుకోవచ్చా? ఆయన భార్య ఉద్యోగి, కుమారునికి కారుణ్య నియామకం ఇస్తారా?**

**– ఇరగరాజు పవన్, నెల్లూరు**

**జవాబు :** మెడికల్ ఇన్‌వాలిడేషన్‌కి దరఖాస్తు చేసుకున్న తర్వాత డాక్టర్ల బృందం ఉద్యోగానికి అనర్హుడు అని సర్టిఫికేట్ ఇస్తే మెడికల్ ఇన్‌వాలిడేషన్‌పై రిటైర్మెంట్ తీసుకోవచ్చు. భార్య ఉద్యోగి కాబట్టి కుమారునికి కారుణ్య నియామకం ఇవ్వరు.

**ప్రశ్న : టిడిఎస్ చేయించినప్పుడు అయ్యే ఖర్చు ఎవరు భరించాలి? ఏ గ్రాంట్ నుండి దానిని ఖర్చు చేయవచ్చు?**

**– పాలడుగు మోహన్‌రావు, ప్రకాశం**

**జవాబు :** టి.డి.ఎస్. చేయించవలసిన బాధ్యత డిడిఓ దే. దానికోసం అవసరమైతే స్కూల్ గ్రాంట్ నుండి అనుమతితో ఖర్చు చేసుకోవచ్చును.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ–మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27–31–11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ–520002.

**ఇ–మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

### రాష్ట్ర కార్యాలయంలో ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ఎస్‌టిఎఫ్‌ఐ 20వ ఆవిర్భావ దినోత్సవం ఆగష్టు 12న విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావానికి మన సీనియర్ నాయకులు డి.రామిరెడ్డి చేసిన కృషిని వివరించారు. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలపై జరిగే పోరాటాలకు ఎస్‌టిఎఫ్‌ఐ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, సహాధ్యక్షులు కె.భగీరధి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, విజయవాడ నగర శాఖ ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎ.గోపాలకృష్ణ, కార్యాలయం మేనేజర్ టి.శ్రీరామరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాకుళం జిల్లా

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగష్టు 12న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించడమైనది.

ముందుగా ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆవిష్కరించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ 1997లో దేశవ్యాప్త ఉద్యమ నిర్మాణానికి యుటియఫ్ సారధ్యంలో ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావం జరిగిందన్నారు. ఎస్‌టిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలని, కామన్ స్కూల్ విధానం అమలు చేయాలని, విద్య ప్రైవేటీకరణ కాషాయీకరణ ఆపాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు.

అనంతరం యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రసంగిస్తూ కేంద్రం అమలు జరుపనున్న నూతన విద్యా విధానం 2019, రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపనున్న 'అమ్మఒడి', 25% విద్యార్థులను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్చడం వంటి చర్యలవలన ప్రభుత్వ విద్యారంగం కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ 'అమ్మఒడి' పథకంపై సదస్సులు, సెమినార్లు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సర్వేలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు సంతాప తీర్మానాన్ని, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు.

సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శులు జి.సత్యవతి, జి.శారద, బి.రాజకుమారి, బళ్ల చిట్టిబాబు, కె.వి.శ్రీరామమూర్తి, జి.కోదండరావు, జి.శ్రీరంగ నాయకులు, టి.వైకుంఠరావు, జి.సురేష్, బి.రవికుమార్, జి.చినబాబు, పి.వాసు, ఎం.పైడిరాజు, జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.మాధవరావులు చర్చలలో పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

**రాజమహేంద్రవరం :**




ఎస్‌టిఎఫ్‌ఐ 20వ ఆవిర్భావ దినోత్సవం ఆగష్టు 12న యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ నాయకులు అరుణకుమారి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. జాతీయ విద్యా విధానం అమలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగంలో వస్తున్న అనేక మార్పులు, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. తొలుత జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు ఆహ్వానం పలికారు.

యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు విజయగౌరి సభకు అధ్యతక్ష వహించారు. రాష్ట్ర కౌన్సిలర్‌లు ఈ చైతన్య కిరణ్, రూపస్‌రావు, ఐ. రాజేశ్వరి, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ కె.గోవింద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.మురళి, హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి శేషగిరి, నగరశాఖ ప్రధానకార్యదర్శి ఈ.బాలసుంకయ్య, కోరుకొండ మండల అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి బి.వి.నాగేశ్వర రావు పాల్గొన్నారు.

**పెద్దాపురం :**

మున్సిపల్ కార్యాలయం వద్ద ఆగష్టు 12న ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు పి.గిరిధర గోపాలరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పి.చిన్నారావు, ప్రధానకార్యదర్శి కె.ఎఫ్. శంకర రావు ప్రసంగించారు. ఉపాధ్యాయులు ఎం.శివప్రసాద్, కె.వి.వి.ఎన్. ఎస్.ప్రసాద్, కె.ప్రసాద్, జె.శేఖర్‌బాబు, వై.శ్రీనివాస్‌రావు, యు.సూర్య నారాయణ, బి.అనంతరావు, బి.స్వర్ణకుమార్, కె.సూరిబాబు, ఆర్. శ్రీనివాస్, ఎం.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ :**



ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యుటియఫ్ హోమ్ కాకినాడలో ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగంలో వస్తున్న పరిణామాలను ముందుగా గుర్తించి, అప్రమత్తులై ఉండాలని కార్యకర్తలను కోరారు. జాతీయ విద్యావిధానం ముసాయిదాను అందరూ అధ్యయనం చేసి మంచి పరిణామాలను ఆహ్వానించాలని, పేదలం దరికీ విద్యను అందేవిధంగా విద్యా ప్రణాళికలను రూపొందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు వి.సోనీ, కె.నగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగా అప్పారావు, రాష్ట్ర కౌన్సిలర్స్ సంబంగి శ్రీరాములు, యుటియఫ్ కాకినాడ నగరశాఖ అధ్యక్షులు ఎస్.జి.రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఆర్.సూర్యచక్రం, గౌరవాధ్యక్షులు పారెపు బాబ్జీ, కాకినాడ రూరల్ యుటియఫ్ అధ్యక్షులు వి.వి.రమణ, ప్రధానకార్యదర్శి సిహెచ్.వేణుగోపాలకృష్ణ, కాజులూరు ప్రధాన కార్యదర్శి సిహెచ్.ఎన్.శ్రీనివాస్, కరప ప్రధానకార్యదర్శి పి.రాజ బాబు, పెదపూడి మండల అధ్యక్షులు పెద్దిరాజు, యు.కొత్తపల్లి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పెద్దిరాజు, ఆర్.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**వీరభద్రపురం :**

శ్రీ నేతాజీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్, వీరభద్రపురంలో ఎస్‌టిఎఫ్‌ఐ పతాకావిష్కరణ ఆగష్టు 12న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ సీనియర్ నాయకులు గరిమెళ్ళ నాగేశ్వర రావు, సిహెచ్.శ్రీహరి రావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి సురేంద్ర, మండలపేట టౌన్ ప్రధానకార్యదర్శి పి.రామచంద్రారెడ్డి, టౌన్ సహాధ్యక్షులు జి.రామకృష్ణ, ఎం.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె.సత్తిబాబు, స్థానిక ప్రైవేట్ ఉపాధ్యాయులు డి.వి.రామా రావు, విద్యార్థులు పాల్గొన్నారు. కొత్తపేట తాలూకాలో జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతిబసు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకావిష్కరణ చేశారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

## నూతన జాతీయ విద్యా విధానాన్ని సవరించాలి



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జాతీయ నూతన విద్యా విధానంలో అశాస్త్రీయమైన అంశాలను తొలగించి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి అవసరమైన అంశాలను చేర్చాలని, విద్యారంగ పటిష్టతకు దోహదపడే విధంగా రాష్ట్రాలు 30% కేంద్రం 10% నిధులు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్.టి.ఎఫ్.ఐ జాతీయ ఉపాధ్యక్షులు షేక్ సాబ్జీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిఎఫ్‌ఐ) 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏలూరులోని జిల్లా యుటియఫ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని ఎస్.సాబ్జీ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్.సాబ్జీ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ముసాయిదాలో విద్యాహక్కు చట్టాన్ని సవరించి 3సం॥ నుండి 18 సం॥ వరకు విద్యను ప్రాథమిక హక్కుగా చేసి ఉచితంగా అందించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలన్నారు. విద్యపై కేంద్రం పెత్తనం తగ్గాలని అశాస్త్రీయ అంశాలను తొలగించాలన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్.టి.ఎఫ్.ఐ విశేష కృషి చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కోశాధికారి జి.వి.సూరప రాజు, జిల్లా కార్యదర్శి సి.హెచ్.సత్యనారాయణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వి.బి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్ డి.లింగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.మోహనరావు, జి.సాయి శ్రీనివాస్, టి.ఎడ్వర్ట్, కె.వి.అప్పారావు, నంబూరి రాంబాబు, ఎస్.సుభానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

**భీమవరం :**



భీమవరం యుటియఫ్ డివిజన్ ఆఫీస్‌నందు ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయకుమార్ ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, జి.వి.వి.రామానుజులు, భీమవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అబ్రహం, ఎస్.రామకృష్ణ ప్రసాద్, కాళ్ళ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.రవిచంద్ర, టి.సురేష్, ఉండి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.వి. సత్య నారాయణరాజు, కె.వామనమూర్తి, భీమవరం అర్బన్ ప్రధాన కార్యదర్శి కె.వి.మల్లేశ్వర రావు, కె.చంద్రరావు, ఎస్.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

**విద్యపై కేంద్రం పెత్తనం ప్రమాదకరం**



యుటియఫ్ జిల్లా సీనియర్ నాయకులు కె.ఎస్.వి దుర్గారావు ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. 2000 సంవత్సరంలో కలకత్తాలో ఎస్‌టిఎఫ్ఐ రూపుదిద్దుకుందన్నారు. అప్పటి నుండి జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్‌టిఎఫ్ఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ, సామాజిక అంశాల్లో ఎస్‌టిఎఫ్ఐ చురుకైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లేశ్వర రావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, నాయకులు జి.వెంక టేశ్వర్లు, పి.ప్రేమ్ కుమార్, కె.ప్రభుజీ పాల్గొన్నారు.

**తెనాలి:**

ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి.ఎల్.జి.సూర్యనారాయణ, అహ్మద్ హుస్సేన్, రవి, హరిబాబు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

**ఒంగోలు :**




ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఆగష్టు 12న యుటియఫ్ ఆఫీసు ఒంగోలునందు నిర్వహించడం జరిగింది. మొదటగా ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు, దాచూరి రామిరెడ్డి గారి సహచరులు ఆదినారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మరియు రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, యుటియఫ్ సీనియర్ నాయకులు నారాయణరావు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనే యులు, జిల్లా అధ్యక్షులు ఎస్.రవి మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.చిన్నస్వామి అధ్యక్షత వహించగా యుటియఫ్ జిల్లా కోశాధికారి కె.లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు. జిల్లా కార్యదర్శి జి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

**విద్యారంగంలో కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు**



విద్యారంగంలో కాషాయీకరణకు వ్యతిరేకంగా విశాల పోరాటాలు నిర్వహించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీహరి పిలుపునిచ్చారు. ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. సీనియర్ నాయకులు జిపి నర్సింహం జెండాను ఆవిష్క రించారు. టి.కొండాచారి సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మస్తానయ్య, నవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా

**కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి**




**పలమనేరు :** ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పలమనేరు డివిజన్ కార్యాలయంనందు ఘనంగా నిర్వహించారు. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి.వి.రమణ, ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజన్ నాయకులు ఆనంద్, పాపయ్య, నాగభూషణం, శంకర్‌రెడ్డి, గురుమూర్తి, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, షణ్ముగం, రాజేష్, ప్రసన్నకుమార్, సాంబిరెడ్డి, హరినారాయణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### నూతన విద్యా విధానం ముసాయిదా మార్పు చేయాలి



ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయం ఆవరణలో ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం 2000 సం॥లో ఎస్‌టిఎఫ్‌ఐని నిర్మించామన్నారు.

కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం ముసాయిదాపై దేశ వ్యాప్తంగా మేధావులు, ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలతో అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకట సుబ్బరాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె. గంగన్న, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య, పిచ్చిరెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ జి.తుపాకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### జాతీయ విద్యా విధానంలో మార్పులు చేయాలి



**ఎమ్మిగనూర్:** విద్యారంగం రాష్ట్ర, ఉమ్మడి జాబితా నుంచి క్రమంగా కేంద్రీకరణ వైపుగా, కేంద్ర పెత్తనంలోకి వెలుతుందని దీన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి పిలుపునిచ్చారు. ఆగష్టు 12న యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ సందర్భంగా ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగమణి, అధ్యక్షులు జె.యల్లప్ప, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, రాఘవేంద్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామాంజ నేయులు, దేవపాల్, నరసింహులు, కౌలన్న, ఎం.రాజు, ప్రసాద్, భాస్కర్, జయమ్మ, చిన్న ఎల్లప్ప, ప్రకాష్, శాంతిరాజు, దేవ సహాయం, ఆంజనేయులు, పాల్, రంగన్న, మల్లికార్జున, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**డోన్:**

యుటియఫ్ డోన్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌టిఎఫ్‌ఐ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డోన్ మండల శాఖ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగింది.



ఈ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో నరసింహుడు గారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం యూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భవించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, లక్ష్మయ్య, బొజ్జన్న, నరసింహా రెడ్డి, సాలయ్య, సంజీవ రాయుడు, ఆంజనేయ ప్రసాద్, సంజీవ రెడ్డి, అంజనప్ప, జయరాముడు, మద్దిలేటి, సుబ్బారాయుడు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా



ఎస్‌టిఎఫ్‌ఐ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కార్యాలయం ఆవరణలో ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు ఆవిష్కరించి, పతాక గేయాన్ని ఆలపించడమైనది.

ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించడానికి యుటియఫ్ చొరవతో ఆగష్టు 12, 2000 సం॥న ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భవించిందని అన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలోని 29 ఉపాధ్యాయ సంఘాలు అనుబంధంగా కలిగిన అతిపెద్ద ఆలిండియా ఉపాధ్యాయ సంఘం ఎస్‌టిఎఫ్‌ఐ అని, ఆంధ్రప్రదేశ్‌లో యుటియఫ్ అనుబంధ సంఘమన్నారు. జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటేశ్వరప్పలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగమయ్య, సుబ్బరాయుడు, శేషప్ప, ఓబులేసు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

## విశాఖపట్నం జిల్లా

### మధ్యంతర కౌన్సిల్ సమావేశం

స్థానిక జివిఎంసి 42వ వార్డు పరిధి శాంతినగర్ హష్మి భవనంలో యుటియఫ్ విశాఖపట్నం జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగష్టు 15న నిర్వహించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి జాకీర్ అలీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ విద్యా విధానం-2019, అమ్మఒడి పథకాలపై యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవడానికి, పేద, బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందేలా యుటియఫ్ ఉపాధ్యాయులు పనిచేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం యుటియఫ్ జిల్లా కార్యదర్శివర్గంలోని ఖాళీగా ఉన్న వివిధ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో గౌరవాధ్యక్షులుగా సనపల నాగరాజు, అధ్యక్షుడిగా తాడాన అప్పారావు, కార్యదర్శిగా టి.కృష్ణ, త్రిమూర్తులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కృష్ణా జిల్లా

### అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలి




అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని లేని పక్షంలో తీవ్ర పోరాటం మొదలవుతుందని శాసనమండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు అన్నారు. నగరంలోని ఐఎంఏ హాల్‌లో కృష్ణా జిల్లా యుటియఫ్ శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగష్టు 10న జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా-2019పై ఉపాధ్యాయ లోకం స్పందించాలని వారి సూచనలను కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖకు పంపించాలన్నారు. విద్యారంగాన్ని కేంద్రీకృతం చేయడం, వ్యాపారీకరణ, మతతత్వీకరణ చేయడం ఇందులో ప్రధానంగా వుందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ రెండేళ్ల నుండి బదిలీలు లేక అనేకమంది ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బదిలీలు జరపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెంచేలా ఉపాధ్యాయులు మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

మాజీ శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అనేక సమస్యలు ఇప్పటికీ పెండింగ్‌లోఉన్నాయన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ సంఘ కార్యక్రమాల రిపోర్టు సమర్పించారు.

ఈ మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావు, జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, సహాధ్యక్షులు కె.భగీరథి, టి.సీతా రామయ్య, కోశాధికారి మరీదు వరప్రసాద్, జిల్లాలోని వివిధ మండలాల నుండి యుటియఫ్ మండలశాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు 250మందికిపైగా పాల్గొన్నారు. తొలుత సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వి.కృష్ణ, సిఐటియు పశ్చిమకృష్ణా ప్రధాన కార్యదర్శి ఎంసిహెచ్ శ్రీనివాస్ సందేశాలు ఇచ్చారు.

## గుంటూరు జిల్లా

### ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి




యుటియఫ్ గుంటూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగష్టు 10న దాచేపల్లి మండల కేంద్రంలోని మందపాటి రామిరెడ్డి కళ్యాణ మండపంలో గుంటూరు జిల్లా యుటియఫ్ సహాధ్యక్షులు జి.విజయసారథి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ధనాన్ని ప్రభుత్వరంగ సంస్థల అభివృద్ధికి కేటాయించాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ విద్యారంగం అభివృద్ధికి కేటాయించడం సరైనది కాదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచకుండా ఖాళీగా వున్న 25వేలు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం సాధ్యంకాదని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి బదిలీలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నదని, ప్రభుత్వం సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అడ్‌హాక్ పద్ధతిలో జిఓ. 73,74 సర్వీస్ రూల్స్ ఆధారంగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.

ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2019 పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యా విధాన ముసాయిదాను విడుదల చేసిందని ఇది విద్యా వ్యాపారీకరణకు దారితీస్తుందని విమర్శించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కేంద్రంలో, రాష్ట్రంలో విద్య ప్రభుత్వరంగంలో వుండే దానికోసం కృషి చేస్తామని తెలిపారు. సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, కన్వీనర్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ఎం.వి.జగదీష్‌కుమార్, రాష్ట్ర నాయకులు పి.ప్రేమ్‌కుమార్, యుటియఫ్ జిల్లా మండల నాయకుల పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలి




టీచర్ల బదిలీల విషయంలో ప్రభుత్వ వైఖరి సమర్థనీయం కాదని వెంటనే బదిలీలు చేపట్టాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక దాచూరి రామిరెడ్డి ప్రాంగణం, రంగాభవనంలో ఆగష్టు 9న యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షతన జరిగిన ప్రకాశం జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ లోపాలమయంగా వుందని, సరిదిద్దాలని అన్నారు. కేంద్రం పిఆర్‌సి రద్దుకు, పదవీ విరమణ వయస్సు తగ్గించడానికి ప్రయత్నించడాన్ని ఆర్‌టిఐ చట్టం కోరలు పీకే ప్రయత్నాన్ని ఖండించారు. నూతన విద్యా విధానం ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించేలా ఉందన్నారు. ఎన్‌సిఇఆర్‌టి, యుజిసి రద్దు విద్యా వ్యవస్థకు చేదు ఫలాలను ఇచ్చేదిగా వుంటుం దన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి జిల్లా నివేదికను సమర్పించారు. రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.రమణారెడ్డి, డి.వీరాంజ నేయులు, కేశవరాజు, జిల్లా నాయకులు పి.రాజసులోచన, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ చేపట్టాలి




రెండేళ్ల నుంచి బదిలీలులేక అనేకమంది టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టాలని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నగరంలోని డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఆగష్టు 9న యుటియఫ్ నెల్లూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లి దండ్రుల్లో మరింత నమ్మకం పెంచేలా ఉపాధ్యాయులు పని చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథిగా హాజరైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 'అమ్మఒడి'ని ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం చేయాలన్నారు. లేని పక్షంలో తీవ్ర పోరాటం మొదల వుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీహరి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం డ్రాఫ్ట్‌లో స్కూళ్ల విలీనం వల్ల 1,50,000 స్కూళ్ళు మూతబడాయన్నారు. 60% గ్రామాల్లో అసలు స్కూళ్లులేని స్థితి ఏర్పడనుందని వివరించారు. ప్రమాదాన్ని గుర్తించి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నవకోటేశ్వరరావు నివేదికను ప్రవేశ పెట్టారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు జి.జె. రాజశేఖర్, సహాధ్యక్షులు అచ్చయ్య, విజయకుమారి, జిల్లా కోశాధికారి శేషులు, కార్యదర్శులు కుమారస్వామి, ఎస్.కె.బాబు, రమాదేవి, డి.గోపాల్, మురళి, నాగిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, సుభాషిణి, నూమాయిష్, వేణుగోపాల్, సుధీర్, పరంధామయ్య, చలపతిశర్మ పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి



యుటియఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగష్టు 11న ఉపాధ్యాయ భవనం అనంతపురంనందు జిల్లా అధ్యక్షులు యం. సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సిపిఎస్ మీద పెద్దఎత్తున ఆందోళనలు, అసెంబ్లీ ముట్టడులు చేస్తూ అన్ని రాజకీయ పార్టీలు తమ అజెండాగా చేసేటట్లు చేశామని, నూతన ప్రభుత్వం సిపిఎస్ రద్దుకై కమిటీ వేసిందని, కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే కాంట్రిబ్యూటరీ స్కీమ్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. అలాగే గత రెండేళ్లుగా బదిలీలు లేవు. రాబోవు 2 సం॥లలో జనాభా లెక్కల వల్ల బదిలీలు జరిగే అవకాశము లేదు. కావున ఆన్‌లైన్ దరఖాస్తులు పంపుతారు. పని దినాలు నష్టపోవని, వెంటనే బదిలీలు చేపట్టాలన్నారు. ఖాళీగా వున్న 25వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, పిల్లల సంఖ్య పెరిగినందున అదనపు ఉపాధ్యాయులు, గదులు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు పెంచాలని, ఇంతవరకు 30 టైటిల్స్ ఉచిత పుస్తకాలు పూర్తిగా చేరలేదని, స్థానిక సమస్యలపై మండల నాయకులు ప్రాతినిధ్యం చేయాలని, నాయకులు త్యాగాలకు నిలబడి సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్యలు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో యుటియఫ్ సభ్యత్వం చేయాలని, జిల్లాలోనే అగ్రగామిగా ముందుంచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

ఈ సమావేశంలో కోశాధికారి సాయినాధ్ బాబు కార్యదర్శులు నాగేంద్ర, రామప్పచౌదరి, రఘురామయ్య, మోహన్‌బాబు, రమేష్, మాలింగప్ప, నరసింహప్ప, రాష్ట్ర కౌన్సిలర్స్ ఈశ్వరయ్య, కోటేశ్వరప్ప, దేవేంద్రమ్మ, ఓబులేసులు, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సదస్సులు - సమావేశాలు

## విజయనగరం జిల్లా

### మహిళా విభాగం సమావేశం



**బొబ్బిలి :** యుటియఫ్ మహిళా విభాగం బొబ్బిలి డివిజన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమంలో మహిళా టీచర్స్ పాత్ర మరియు నూతన విద్యా విధానం 2019 అనే అంశాలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం బొబ్బిలి పట్టణ శాఖ మహిళా విభాగం కన్వీనర్ శారద అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి, రాష్ట్ర నాయకులు కె.శేషగిరి ప్రధాన వక్తలుగా నేటి విద్యారంగంలో మహిళల పాత్రపై వివరించారు.

అనంతరం బొబ్బిలి డివిజన్ పరిధిలో వివిధ మండలాల్లో విద్యార్థుల నమోదు పెంచిన పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్ పట్నాయక్, ప్రధానకార్యదర్శి మురళీమోహన్, గౌరవాధ్యక్షులు సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు మధు, జిల్లా మహిళా విభాగం నాయకులు రాజామణి, రాధ భవాని, జిల్లా సెక్రటేరియేట్ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల, విద్యార్థుల, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల, విద్యార్థుల, పాఠశాలల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఐటిడిఏ యుటియఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆగష్టు 12న విశాఖలో జరిగిన ఐటిడిఏ రాష్ట్ర ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డి. రాము మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ పాఠశాలల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌లో ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లని చేర్చి వారికి ఎంఇఓ, డివైఇఓ, లెక్చరర్స్ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యను ప్రారంభించాలన్నారు. గిరిజన పాఠశాలల్లోని ఉపాధ్యాయులందరికీ పాఠశాల విద్యాశాఖలో జారీ అవుతున్న ఉత్తర్వులన్నీ వర్తింపజేయాలని, లాంగ్వేజ్ పండితుల, పిఇటి పోస్టులన్నీ అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఉపాధ్యాయులకు వార్డెన్ బాధ్యతలు నుండి తప్పించి విద్యా బోధనకే పరిమితం చేయాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్లు, ఏఎన్ఎంలను నియమించాలని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు, విజయనగరం జిల్లా అధ్యక్షులు మురళీమోహనరావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు టి.అప్పారావు, తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీ మూర్తి, ఐదు జిల్లాల ఐటిడిఏ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఐటిడిఏ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### బడుగులకు విద్య అందేలా కృషి చేయాలి




నూతన విద్యా విధానంలో బడుగులకు విద్య అందేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వర రావు అన్నారు. నూతన విద్యా విధానం ముసాయిదా – పరిణామాలు అనే అంశంపై యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాకినాడలోని దంటు కళాక్షేత్రంలో జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన ఆగష్టు 23న విద్యాసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదరికం కారణంగా చదువుకు దూరమవుతున్న విద్యార్థులను తన ఖర్చులతో చదివిస్తానని హామీ ఇచ్చారు. పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌లో సదుపాయాలు కల్పించాలన్నారు. మరో ఎమ్మెల్సీ రాము సూర్యారావు నూతన విద్యావిధానం–2019 ముసాయిదాను విశ్లేషించారు. నూతన విద్యా విధానంలో లోపాలను సవరించుకోవాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా మార్చడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎస్ఎస్ఏ పిఓ విజయ భాస్కర్ మాట్లాడుతూ విద్యా బోధనలో భాగంగా నైతిక విలువలు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, ఎస్టిఎఫ్ఐ కార్యదర్శి ఎన్.అరుణకుమార్, నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, గౌరవాధ్యక్షులు సిహెచ్‌వి రమణ, టివిజిజిఆర్ఆర్ చక్రవర్తి, విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సేవా పురస్కారం

**అడ్డతీగల :** విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించిన ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. మండలంలో ఉత్తమ విద్యాబోధన చేసిన పాఠశాలలను ఎంపికచేసి యుటియఫ్ ఆధ్వర్యంలో వారికి పురస్కారాలు పంపిణీ చేశారు. అడ్డతీగల అణిగేరు రోడ్డులో ఉన్న జిపిఎస్ పాఠశాల, ఆశ్రమ బాలుర పాఠశాల, రాయిపల్లి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, దుశ్చర్తి మండల పరిషత్ పాఠశాలలు పురస్కారాలు అందుకున్నాయి.

**గొల్లప్రోలు :** గొల్లప్రోలు మండలం కొడవలి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఘన పురస్కారం లభించింది. 2019-20 విద్యా సం॥లో పాఠశాల ఉపాధ్యాయులు అధికంగా 74మంది విద్యార్థులను చేర్పించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. కాకినాడ యుటియఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు దాడి పద్మనాభం, మునిప్రసాద్‌కు ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, ఐ. వెంకటేశ్వరరావు సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

**బిక్కవోలు :** ఈ యేడాది విద్యా సం॥లో గత యేడాది కన్నా విద్యార్థుల నమోదులో ముందంజలో ఉన్న మండలంలోని కాపవరం స్పెషల్ పాఠశాల, బిక్కవోలు మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులు ఆగష్టు 23న కాకినాడలో జరిగిన విద్యాసదస్సు కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు నుంచి అవార్డులు అందుకున్నారు.

## జార్జి విక్టర్ సేవలు చిరస్మరణీయం




**అనపర్తి :** యుటియఫ్ జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి అమరజీవి కచ్చా జార్జివిక్టర్ సేవలు చిరస్మరణీయమని ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఆగష్టు 28న స్థానిక తిలక్‌రెడ్డి వర్తక సంఘం కళ్యాణ మండపంలో జార్జి విక్టర్ ప్రథమ వర్ధంతి సభ జరిగింది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించారు. అనపర్తి ప్రాంత వాసిగా, అందరికీ సుపరిచితుడై జిల్లా నాయకుడిగా, రాష్ట్ర నాయకుడిగా, ఎమ్మెల్సీగా అంచెలంచెలుగా ఉన్నతంగా ఎదిగిన వ్యక్తి జార్జి విక్టర్ అని కొనియాడారు. ఉద్యోగ సంఘాల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. దీన్ని యుటియఫ్ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయ సమస్యలపై పోరాటంలో ముందుకు రావాలన్నారు. చట్టసభల్లో ఎమ్మెల్సీ పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా "చట్ట సభలలో ప్రజా ప్రతినిధులు" అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. చట్ట సభలలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను చట్ట సభల్లో వివరించారన్నారు. ఎమ్మెల్సీ జార్జి విక్టర్ తన హయాంలో వచ్చిన నిధులతో ఉభయ గోదావరి జిల్లాల్లో పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేశారన్నారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్. అరుణకుమారి జార్జి విక్టర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు విజయగౌరి, జ్యోతిబసు, టిజి వాషింగ్టన్, సోని, ఆంజనేయులు, అనపర్తి, యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు నరసారెడ్డి, మాజీ అధ్యక్షులు టి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం



**కాకినాడ :** ఆగష్టు 23వ తేదీన కాకినాడ దంటు కళాక్షేత్రంనందు జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ పిలుపునిచ్చారు. ఆగష్టు 4వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జరిగిన యుటియఫ్ తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆఫీస్ బేరర్స్ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. ఆగష్టు 10వ తేదీన యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకా విష్కరణలతో పాటు సామాజిక స్పృహతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని, ఆగష్టు 11వ తేదీన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని, ఆగష్టు 12వ తేదీన ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణలు తాలూకా కేంద్రాలలో నిర్వహించాలని, ఆగష్టు 12వ తేదీన విశాఖపట్నంలో జరిగే ఐటిడిఏ సదస్సును విజయవంతం చేయాలని, ఆగష్టు 18వ తేదీన గుంటూరులో జరిగే రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర కౌన్సిలందరినీ హాజరుపరచాలని, ఆగష్టు 28వ తేదీన క్యాడర్ క్లాసులు నిర్వహించాలని, పత్రిక ప్రత్యేక క్యాంపెయిన్ చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజుతోపాటు జిల్లా బాధ్యులు సిహెచ్.వి.రమణ, యం.విజయగౌరి, పెంకె వెంకటేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, వి.సోనీ, కె.వి.వి.నాగేశ్వరరావు, కె.వి.వి.నాగేశ్వరరావు, కె.సురేష్‌కుమార్, యం.వి.సాయిరామ్, యు.వి. సత్యనారాయణ, కె.ఆదిరెడ్డి, యస్.వీరబాబు, ఇ.వి.ఎస్.ఎస్. ఆర్.ప్రసాదరావు, బి.ఆంజనేయులు, ఇ.శ్రీమణి, పి.సురేంద్రకుమార్, పి.వి.ఎన్.గణేశ్వరరావు, టి.దుర్గాప్రసాద్, వై.మురళీమోహన్, యస్. జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.


## దత్తత పాఠశాలల్లో పర్యటిస్తాం



**కాకినాడ :** యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ జిల్లాలో దత్తత తీసుకున్న పాఠశాలలో రాష్ట్ర కమిటీ పర్యటిస్తుందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. ఆగష్టు 23వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. దత్తత పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించమని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారానికై త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ సమావేశంలో అప్పారి వెంకటస్వామి పేరిట ట్రస్ట్ ప్రతిపాదన చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశ పెట్టారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ పునాది శాఖలైన కాంప్లెక్స్ / హైస్కూల్ శాఖల నిర్మాణాలు ఫిజికల్‌గా జరపాలని పిలుపునిచ్చారు. ఐటిడిఏ ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సును సెప్టెంబర్ 15వ తేదీన రాజమండ్రిలో జరపాలని, ఐటిడిఏ సమస్యలపై నోటీస్ ఇవ్వాలని, ఆగష్టు 25వ తేదీన అమలాపురం/రాజమండ్రి కేంద్రాలలో క్యాడర్ క్లాసులు నిర్వహించాలని, సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, ఎస్‌టియఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారితోపాటు జిల్లా బాధ్యులు సిహెచ్.వి.రమణ, యం.విజయగౌరి చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, వి.సోనీ, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, యం.వి. సాయిరామ్, యస్.సరోజినీ దేవి, కె.ఆదిరెడ్డి, యస్.వీరబాబు, ఇ.శ్రీమణి, పి.సురేంద్రకుమార్, పి.వి.ఎన్.గణేశ్వరరావు, టి.దుర్గా ప్రసాద్, వై.మురళీమోహన్, యస్.జ్యోతిబసు, టి.జి.వాషింగ్టన్, ఐ. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తా



**కాకినాడ :** యుటియఫ్ హోమ్‌లో జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ఆహ్వానం పలుకగా జిల్లా కార్యదర్శి పి.సురేంద్ర మరణించిన ప్రముఖులకు సంతాప తీర్మానాలు ప్రవేశ పెట్టారు. అధ్యక్షోపన్యాసంలో డి.వి.రాఘవులు మాట్లాడుతూ యుటియఫ్ కార్యకర్తలు క్రమశిక్షణతో కర్తవ్యాలు పూర్తి చేయాలని కోరారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను, ప్రజల సమస్యలను శాసనమండలి లోను ప్రజా వేదికలమీద ప్రస్తావించినట్లు, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలకోసం నికరంగా నిలబడి పోరాడుతానని తెలిపారు. ప్రజా సమస్యలు తన దృష్టికి తేవాలని కోరారు. ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు నివేదికను ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను పెంకే వెంకటేశ్వరరావు, కుటుంబ సంక్షేమ సంఘం నివేదికను ఎస్.జ్యోతి బసు, ఐక్యఉపాధ్యాయ నివేదికను ఐ.ప్రసాదరావు ప్రవేశ పెట్టారు.

విద్యారంగంలో వచ్చిన మార్పులకుగుణంగా ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసుకునే నేపథ్యంలో ఆగష్టు 23వ తేదీన కాకినాడ దంటు కళాక్షేత్రంలో యుటియఫ్ ఆధ్వర్యంలో జరుపునున్న విద్యా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, సహాధ్యక్షులు ఎం.విజయగౌరి, టి.వి.జి.ఆర్.చక్రవర్తి, కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎస్.జ్యోతిబసు, పి.సురేంద్రకుమార్, జి.వి.రమణ, ఇ.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్.ప్రసాదరావు, వి.సోనీ, పి.వి.ఎన్.గణేశ్వర రావు, కె.కృష్ణ, వై.మురళీమోహన్, కె.ఆదిరెడ్డి, యు.వి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు ఉద్యమాలే మార్గం




**అమలాపురం :** ఉపాధ్యాయుల హక్కులు, రాయితీల సాధనకు ఉద్యమాలు, పోరాటాలే మార్గమని ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. ఆగష్టు 25వ తేదీన అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు కోనసీమ యుటియఫ్ శాఖల కార్యక్తలకు ఒక రోజు శిక్షణ తరగతులలో ఆమె పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ చరిత్ర, విశిష్టత అనే అంశం అవగాహన కల్పించారు. 1974 ఆగష్టు 10న యుటియఫ్ చారిత్రాత్మకమైన అవసరంగా ప్రాంతాలు, క్యాడర్లకు అతీతంగా ఏర్పడిందని, 45ఏళ్ల ప్రస్థానంలో

అవిశ్రాంత పోరాటాల ద్వారా అసాధారణ విజయాలు సాధించిందన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్.సరోజినీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ప్రజలతో మమేకం కావాలని అన్నారు. 'విద్యారంగం–సవాళ్ళు' అనే అంశాన్ని వివరించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాలకు అవరోధంగా ఉన్న వ్యక్తివాదం, అస్తిత్వవాదాలకు అతీతంగా యుటియఫ్ కార్యకర్తలు ఉండాలన్నారు. యుటియఫ్ పత్రిక జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు సర్వీస్ మేటర్స్‌పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పెంకే వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, ఎం.వెంకటేశ్వరరావు, బిఎన్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


**ఉద్యమానికి హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలు**



**రాజమండ్రి:** అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ లక్ష్యాలుగా, హక్కులు–బాధ్యతలు రెండు నేత్రాలుగా యుటియఫ్ పని చేస్తుందని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి. రాఘవులు అన్నారు. ఆగష్టు 25వ తేదీన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హకుంపేట, రాజమండ్రినందు రాజమండ్రి ఏరియా శాఖల కార్యకర్తలకు జరిగిన క్యాడర్ క్లాసుల యందు ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టత అనే అంశాన్ని బోధించారు. జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయగౌరి క్లాసులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలలు లేకపోతే వెనుకబడిన వర్గాలకు విద్య దూరమయ్యే ప్రమాదముందని జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ ఐక్యతకు విఘాతం కలిగించే శక్తుల పట్ల, ధోరణుల పట్ల జాగురూకతతో ఉండాలని జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.జి.వాషింగ్టన్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ ఉద్యమంలో అస్థిత్వ ధోరణులు అనే అంశాన్ని ఆయన బోధించారు. హాజరైన కార్యకర్తలకు సర్వీస్ మేటర్స్‌పై జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు అవగాహన కల్పించారు.

**కుటుంబ సంక్షేమ పథకం చెక్కుల పంపిణీ**

**తుని :**



ఆగష్టు 7వ తేదీన దివంగత ఏగిరెడ్డి కృష్ణ కుటుంబ సభ్యులకు రూ.2,50,000/–లు సంఘీభావ విరాళం చెక్‌ను తుని మున్సిపల్ కమీషనర్ బి.జె.యస్.ప్రసాదరాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు, సహ కార్యదర్శి ఎన్.గోవింద రాజులు, రాష్ట్ర కౌన్సిలర్లు జి.అప్పలనాయుడు, ఇ.చైతన్యకిరణ్, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ టి.సత్తిబాబు, తుని టౌన్ శాఖ బాధ్యులు వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్రేయపురం :** ఆగష్టు 13వ తేదీన దివంగత యం.శ్రీకుమారి కుటుంబ సభ్యులకు రూ.2,50,000/–లు సంఘీభావ విరాళం చెక్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ర్యాలినందు కుటుంబ సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు గారా చిట్టిబాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. నాతి బుజ్జి, యం.ఇ.ఓ. పి.వి.ప్రసాదరావు, జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి యస్.జ్యోతి బసు, డైరెక్టర్ యస్.యస్.బి.ప్రసాదరాజు, ఆత్రేయపురం మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.బి.వి.రమణ, యస్.వి.వి. యస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**డిఇఓ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు**




యుటియఫ్ జిల్లా కమిటీ సమావేశం భీమవరం యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షులు ఎ.కె.వి.రామభద్రం అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ గత నెల 3వ తేదీన జరిగిన గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ కౌన్సిలింగ్ అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్ ఉత్తర్వులను ఇవ్వడాన్ని ఖండిస్తూ ఆ ప్రమోషన్ ఉత్తర్వులు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిని డిమాండ్ చేశారు. డిఇఓ కార్యాలయంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ఇప్పటికే దశలవారీ పోరాటాలు చేసినప్పటికి డిఇఓ స్పందించని కారణంగా ఆగష్టు 28వ తేదీనుండి డిఇఓ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేయడానికి జిల్లా కమిటీ నిర్ణయించింది. అప్పటికీ సమస్య పరిష్కరించకుంటే డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ సమావేశంలో కె.హరిప్రియ, కోశాధికారి జి.వి.సూరపరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.జగన్మోహన్ రావు, జి.వి.రామానుజ రావు, ఎం.ఐ.విజయకుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర రావు, పి.శివప్రసాద్, పి.విష్ణుమూర్తి, ఎన్.సువర్ణరాజు, సిహెచ్. పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు, కె.వెంకటేశ్వరరావు, ఎం.వీర్రాజు, ఐ.వి.సత్యం, రాష్ట్ర కౌన్సిలర్ కె.రాజశేఖర్, లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరి నర్సింహమూర్తి ఉపాధ్యాయులకు ఆదర్శం




**భీమవరం :** యుటియఫ్ సీనియర్ నాయకులు గూడూరి నర్సింహ మూర్తి సంతాప సభ భీమవరం యుటియఫ్ కార్యాలయంనందు యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి.రామానుజం అధ్యక్షతన జరిగింది. రామానుజం మాట్లాడుతూ గూడూరి నర్సింహమూర్తి యుటియఫ్ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేశారని ప్రస్తుత ఉపాధ్యాయులు నర్సింహమూర్తిని ఆదర్శంగా తీసుకోవలెనని అన్నారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బి.డేవిడ్‌రాజు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం, కె.హరిప్రియ, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు, వీరవాసరం మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ప్రసాద్, పుల్లారావు, పాలకోడేరు అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు, భీమవరం ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఉండి అధ్యక్షులు పి.సత్యనారాయణ రాజు, కె.త్రిమూర్తులు, ఎం.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, డి.శేషగిరి రావు, సిహెచ్.ప్రసాదరావు, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

## సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి




నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాలం గడిచినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను నెలలోపు రద్దు చేస్తామని చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి నేటికీ సిపిఎస్ రద్దు ప్రకటన చేయలేదని వెంటనే సిపిఎస్ రద్దు ప్రకటన చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగష్టు 25న యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కృష్ణా జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ఉత్తర్వులు 73,74లపై ట్రిబ్యునల్‌లో ఉన్న స్టేటస్ కో ఎత్తివేయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, డైట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్, ఎంఇఓ, డిప్యూటీ పోస్టులన్నిం టిని ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలి. అదే విధంగా స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజస్‌కు కామన్ సీనియార్టీ ద్వారా ప్రమోషన్లు ఇచ్చేందుకు అడ్‌హాక్ రూల్స్ ఏర్పాటుచేసి అప్‌గ్రేడెడ్ పోస్టులను అర్హతగల కేటగిరీ-3 ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, రెండు సం॥ల నుంచి బదిలీలు లేనందున అన్ని కేడర్ల ఉపాధ్యాయ బదిలీలు ఆన్‌లైన్‌లో నిర్వహించి బదిలీల అనంతరమే తదుపరి డిఎస్‌సి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ రూ.398/- వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి ఇచ్చిన నోషనల్ ఇంక్రిమెంట్ల జిఓ 28ను సర్వీస్‌లో ఉన్న అందరికీ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ జిల్లా నివేదిక సమర్పించారు. అధ్యక్షులు జె.లెనిన్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యదర్శివర్గ సమావేశంలో జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు టి.సీతారామయ్య, కె.భగీరధి, కోశాధికారి మరీదు వరప్రసాద్, జిల్లాశాఖ కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హాజరైనారు.

## సిపిఎస్ రద్దుపై కాలయాపన తగదు



**గుడివాడ :** యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం, గుడివాడనందు ఆగష్టు 29న గుడివాడ టౌన్, గుడివాడ రూరల్, ముదినేపల్లి, గుడ్లవల్లేరు, పామర్రు, పెదపారుపూడి, నందివాడ మండల శాఖల సమావేశం జరిగినది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా ఉపాధ్యక్షుడు టి. సీతారామయ్య మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుపై ఠక్కర్ కమిటీ నివేదిక వచ్చినప్పటికీ, మంత్రుల కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని, గౌరవ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా వెంటనే సిపిఎస్ రద్దు నిర్ణయం ప్రకటించాలని కోరినారు.

ప్రాంతీయ కార్యాలయం ఇన్‌చార్జ్ నీలం ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్, ఆడిట్ కమిటీ సభ్యులు నరేంద్ర, భేతాళ రావులు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయనందుకు నిరసనగా సెప్టెంబర్ 1వ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు తాలూకా, డివిజన్ కేంద్రాలలో వుంటాయని, కావున ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, వివిధ మండల శాఖల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### ఆగష్టు 18న యుటియఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్




యుటియఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలను గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆగష్టు 18న నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ వెల్లడించారు. ఆగష్టు 16న స్థానిక బ్రాడీపేటలోని యుటియఫ్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదినెలల కాలంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వాలు మారాయని, ఈ కాలంలో విద్యారంగంలో వచ్చిన మార్పులను చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యారంగంపై పెత్తనం చేయటానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, పి.ఐ.పౌల్‌రాజ్, జిల్లా కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు హామిని ప్రభుత్వం నెరవేర్చాలి




**మాచర్ల :** అధికారంలోకి వచ్చిన నెలలోపే సిపిఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి వెంటనే అమలు పరిచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1 లక్ష 84వేల మంది సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్ తెలియజేశారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్. నాగరాజు అధ్యక్షతన ప్రాంతీయ జరిగిన సమావేశంలో యుటియఫ్ బాధ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యుటియఫ్ కౌన్సిలర్లు జి.జె.ప్రాంక్లిన్, ఎం. గోవిందయ్య, మాచర్ల, దుర్గి, వెల్దుర్తి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### 25లోపు అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలి



**ఒంగోలు :** జిల్లాలో ఉపాధ్యాయుల డిప్యుటేషన్లలో అనేక అక్రమాలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వాటన్నింటినీ ఈ నెల 25వ తేదీలోపు రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆగష్టు 23న స్థానిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో జరిగిన అక్రమ డిప్యుటేషన్లలో వేలాది రూపాయలు చేతులు మారాయన్నారు. వాటన్నింటినీ రద్దుచేసి ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేయాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వెంటనే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వీ.వీరారెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. సమావేశంలో సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి. వీరాంజనేయులు, సహాధ్యక్షులు ఎస్.కేశవరాజు, పి.రాజసులోచన, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రమణారెడ్డి, సీనియర్ నాయకులు టి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### నూతన విద్యా విధానమంతా లోపాలమయమే



**కనిగిరి :** జాతీయ నూతన విద్యా విధానమంతా లోపాలమయమేనని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు పాఠశాలలను కాపాడుకునేందుకు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు వస్తాయన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు వి.మాల కొండారెడ్డి, ఖాజా రహంతుల్లా, ఎం.రాము, ఎన్.రామచంద్రారెడ్డి, ఎ.రామిరెడ్డి, నాగిరెడ్డి, జిలాని, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

### లోపాలు సవరించకపోవడం శోచనీయం

**గిద్దలూరు :** గత లోపాలను సవరించకుండా కేంద్ర ప్రభుత్వం 2019 విద్యా విధానాన్ని ప్రతిపాదించడం శోచనీయమని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీగడ వెంకటేశ్వరరెడ్డి విమర్శించారు. స్థానిక యుటియఫ్ కార్యాలయంలో కేంద్రం ప్రతిపాదించిన నూతన విద్యా విధానం ముసాయిదాపై చర్చావేదిక నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... పూర్వ ప్రాథమిక విద్య బోధనకు అర్హులైన ఉపాధ్యా యులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా కార్యాదర్శి బి.రంగారెడ్డి, నాయకులు శ్రీనివాసులు, మురళీమోహన్ రెడ్డి, జి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### మండల శాఖకు ప్రింటర్ బహూకరణ



**కోట :** నెల్లూరు జిల్లా కోట మండల కార్యదర్శి ఆవుల సుబ్బయ్య మరియు విశ్రాంత ఉపాధ్యాయులు సీనియర్ కార్యకర్త కె.వి.క్రిష్ణయ్య సంయుక్తంగా కోట మండల శాఖకు ప్రింటర్ బహుకరించారు. దాతలు మాట్లాడుతూ సంఘం మాకెంతో ఇచ్చింది మావంతు మేము సంఘానికి ఉడతాభక్తిగా ఇచ్చాము అన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు జనార్ధనం, జిల్లా కార్యదర్శి నుమాయిష్ మాట్లాడుతూ సుబ్బయ్య, క్రిష్ణయ్య ఇచ్చిన ప్రింటర్‌తో మండల శాఖ మరింత మెరుగైన సేవలు ఉపాధ్యాయులకు అందించడానికి దోహద పడుతుందన్నారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు రమణారెడ్డి, అధ్యక్షులు రహంతుల్లా, ప్రధానకార్యదర్శి మనోహర్, కోశాధికారి సుధాకర్, మండల నాయకులు సూర్యనారాయణ, సిద్దేశ్వరరావు, రామచంద్రయ్య, కోటేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటపాటలతో విద్యా బోధనకు సమాయత్తం



**చేజర్ల :** ఆటపాటలతో పిల్లల్లో విద్యపై ఆసక్తిని పెంచి పాఠ్యాం శాలను గ్రహించేలా బోధించేందుకు చేజర్ల మండల ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. బోధనా సామగ్రి తయారీ, బోధనా పద్దతుల్లో సాంకేతికత మేళవింపు అంశాలపై చేజర్లలో ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య చేజర్ల శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఉపాధ్యాయులు పలు రకాల సామగ్రిని రూపొందించారు.

చేజర్ల మండల ఉపాధ్యాయులు చేస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రమంతటికీ ఆదర్శమని ఎన్ఆర్ఐ గణపతిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని బోధన ఉన్నందున తన కుమారుడిని నడిగడ్డ అగ్రహారం పాఠశాలలో చేర్పించామని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.రవిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, సుబ్బరత్నం, వెంకటకృష్ణా రెడ్డి, శ్రీనివాసులు, నరహరి, రమణయ్య, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### సిపిఎస్ రద్దుకు ప్రభుత్వం చొరవ చూపాలి

**మదనపల్లె :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఎన్.సోమచంద్రారెడ్డి కోరారు. పట్టణంలోని కృష్ణ మున్సిపల్ స్కూల్‌లో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తామని ఎన్నికలముందు వైసిపి అధినేత జగన్ హామీఇచ్చారని నాలుగు నెలలు కావస్తున్నా ఆ మాట ఎక్కడా వినబడలేదన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ మాట్లాడుతూ స్పెషల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. బదిలీలు, పదోన్నతులను సీనియార్టీ ఆధారంగా అమలు చేయాలన్నారు. రవిప్రకాష్, సుధాకర్ నాయుడు, బి.వి.రమణ, పురం వెంకట్రమణ, భాస్కర్‌రెడ్డి, నరసింహులు, సుధాకర్, ఓ.వీ.రమణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### సర్వీస్‌రూల్సు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి




ఉపాధ్యాయ సర్వీస్ రూల్సు పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. కడపలోని యస్‌వి డిగ్రీ కళాశాల నందు జరిగిన యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ జిఓ 73,74పై కోర్టు ఆటంకాలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో 73,74 అడ్‌హాక్ రూల్సు రూపొందించాలి. కేటగిరీ-3లో అర్హత కలిగిన వారందరికీ అప్‌గ్రేడ్ అయిన పండిట్, పిఇటి పోస్టులు, ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, జాబీర్, సహాధ్యక్షులు హరిప్రసాద్, రూతు ఆరోగ్యమేరి, కోశాధికారి డి.క్రిష్ణారెడ్డి, కార్యదర్శులు పి.మహేష్‌బాబు, చెరుకూరి శ్రీనివాసులు, రామాంజ నేయులు, దావుద్దీన్, మస్తానయ్య, కౌన్సిలర్లు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రింటర్ వితరణ



**నందలూరు :** ఉపాధ్యాయ సమస్యలు, సర్వీస్ విషయాల సత్వర పరిష్కారం కోసం సాంకేతిక విద్య కొరకు అవసరమైన ప్రింటర్‌ను స్థానిక నందలూరుకు చెందిన ఉపాధ్యాయురాలు పల్లె సుజన కుమారి యుటియఫ్ కు వితరణగా ఆగష్టు 20న అందజేశారు. నందలూరు హైస్కూల్‌యందు ఏర్పాటు చేసిన యుటియఫ్ మండల స్థాయి విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక నేతలు రౌఫ్‌బాష, చంద్ర ఓబుల్‌రెడ్డి, శామ్యూల్, ప్రేమ్‌కుమార్, రమేష్ మాట్లాడుతూ రూ. 12,000/-లు విలువ చేసే ప్రింటర్‌ను సుజనకుమారి అందజేయడం హర్షణీయమని తెలిపారు. దీని ద్వారా ఉపాధ్యాయులకు అనేక సేవలను అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు నర్సింహులు, సుధాకర్, కృపానందం, సుబ్బరాయుడు, ఇమాంబాష, విజయ్ కుమార్, రెడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### పదోన్నతులు కల్పించడంలో విద్యాశాఖ నిర్లక్ష్యం



అన్ని క్యాడర్లకు పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించి ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు మాత్రం పదోన్నతులు కల్పించడంలో విద్యా శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. సురేష్‌కుమార్ విమర్శించారు. ఆగష్టు 9న స్థానిక కార్మిక, కర్షక భవన్‌లో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. డిఎస్‌సి-1996 ద్వారా ఎంపికైన ఎస్‌జిటిలు మాత్రమే పదోన్నతులకు అర్హులని, ఎప్పుడో అర్హత కోల్పోయిన సీనియర్ టీచర్లకు అవకాశం ఇవ్వాలనే దురుద్దేశంతోనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పదోన్నతులు చేపట్టనందుకు నిరసనగా ఆగష్టు 17న సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తా మని తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, సీనియర్ నాయకులు నరసింహులు, బి.మాణిక్యంశెట్టి పాల్గొన్నారు.

**సంజామల :**



మండల స్కూల్ కాంప్లెక్స్ యూనిట్ సమావేశం సంజమాలలోని శ్రీశక్తి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని మూడు కాంప్లెక్స్ శాఖలు, నాలుగు హైస్కూల్ శాఖలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటయ్య, అధ్యక్షులు నబి రసూల్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, కోశాధికారి అనిల్, రాంపుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామదాసు, మదార్‌వలి, ప్రసాదు, నరసింహుడు, విజయ్, ఖలీల్, వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు మహేశ్వరీ, వెంకట సునీత, శ్రీదేవి, కుమారి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరి నరసింహమూర్తి మృతి



వీరవాసరం మండల శాఖ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన గూడూరి నరసింహమూర్తి అనారోగ్యంతో భీమవరంలో హౌసింగ్ బోర్డులోని స్వగృహంలో మృతిచెందారు. ఆయన ఉపాధ్యాయుడిగా అనేకమంది విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో ఉండేటట్లు తీర్చి దిద్దారు. యుటియఫ్ కార్యకర్తగా, నాయకునిగా, వీరవాసరం మండల ప్రధానకార్యదర్శిగా చాలాకాలం పనిచేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, జి.వి.వి.రామానుజ రావు, పాలకోడేరు ప్రధానకార్యదర్శి జి.సుధాకర్ మరియు కౌరు త్రిమూర్తులు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, వీరవాసరం మండల బాధ్యులు సిహెచ్. కుమారబాబ్జీ, డి.పుల్లారావు, ఎన్.ప్రసాద్‌బాబు తదితరులు ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# గ్రామ/వార్డు సచివాలయాల సదస్సులు

**తూర్పుగోదావరి జిల్లా**

### నిరుద్యోగ యువతకు అండగా యుటియఫ్



**కాకినాడ :** గ్రామ, వార్డు సచివాలయాల్లో కొలువుల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులకు యుటియఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 19న కాకినాడలోని అంబేద్కర్ భవన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కె.యస్.లక్ష్మణరావుల పర్యవేక్షణలో నిపుణులతో శిక్షణ ఇప్పించారు.

ఈ సందర్భంగా ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టుల భర్తీ చేయనున్నారని, వీటికి పట్టభద్రులను సమాయత్తం చేయడానికి శిక్షణ ఏర్పాటు చేశామ న్నారు. ఈ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాక్షించారు. నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలంతా పోరాడుతున్నారని తెలిపారు.

కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత దేశ చరిత్ర, ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టాలు, తదితర అంశాల గురించి వివరించారు. అధ్యాపకులు ఎ.శ్రీధర్ రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ, తదితర అంశాలను వివరించారు. కె.శ్రీనివాస్ విశదీకరించారు. జనరల్ సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీని ఆ రంగ నిపుణులు వి.ఉమామహేశ్వరరావు వివరించారు. అనంతరం ప్రగతి విద్యాసంస్థల అధినేత పరుచూరి కృష్ణారావు సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, గౌరవాధ్యక్షులు సిహెచ్.వి రమణ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి లంక జార్జి, ఏపిటిఎఫ్ నాయకులు టి.వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయ ఉద్యోగంతో ప్రజలకు సేవలందించాలి



**అమలాపురం :** సెప్టెంబర్ 1న జరగనున్న గ్రామ సచివాలయ పోస్టుల పరీక్షల్లో విజయం సాధించి ప్రజలకు మంచి సేవలు అందించాలని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీల నేతృత్వంలో యుటియఫ్ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయ నమూనా పరీక్ష అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు తొలుత అభ్యర్థుల సమక్షంలో నమూనా పరీక్షా పత్రాలను విడుదల చేశారు. పరీక్షలకు వివిధ ప్రాంతాలకు చెందిన 520మంది అభ్యర్థులు హాజరయ్యారు.

యుటియఫ్ జిల్లా కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి కె.సురేష్‌కుమార్, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు బిబిఆర్ ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, పి.మురుగేశ్వరరావు, ఎంటివి సుబ్బారావు, యుటియఫ్ నాయకులు బిఎన్ శివకుమార్, ఆర్.సుబ్రహ్మణ్యం కె.మధుసూదనరావు, వి.దొరబాబు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### సచివాలయ ఉద్యోగాలపై పుకార్లను నమ్మొద్దు




గ్రామ, సచివాలయ ఉద్యోగాల నియామకాలపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు అన్నారు. మొగల్రాజపురం పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో డివైఎఫ్ఐ, యుటియఫ్ ఎంబివికె సంయుక్త ఆధ్వర్యంలో ఆగష్టు 17న గ్రామ, సచివాలయ ఉద్యోగాల పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యోగాలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అమ్మేశారని జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని ఆయన అన్నారు. ఇవి పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగాలని అన్నారు. అభ్యర్థులు కష్టపడి ప్రణాళికాబద్ధంగా చదవాలని ఆయన సూచించారు. పోటీ పరీక్షల నిర్వహణ, కోచింగ్‌లో నిపుణులైన కుర్రా శ్రీనివాసరావు, శ్రీధర్, ఉమామహేశ్వరరావు వివిధ సబ్జెక్టుల్లో టిప్స్, పరీక్షల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు.

### కష్టపడితేనే ఫలితం



**అవనిగడ్డ:** అభ్యర్థులు పట్టుదలతో కష్టపడితే విజయం సాధించ వచ్చునని కృష్ణా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు సూచించారు. ఆగష్టు 15న ఎస్‌విఎల్ క్రాంతి కళాశాల ప్రాంగణంలో యుటియఫ్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ, సచివాలయ పోస్టుల అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం ద్వారా ప్రతి అభ్యర్థి తమకు కావల్సిన సమాచారాన్ని పొందగల్గుతారని, రాష్ట్రంలో 1,27,628 పోస్టులు అందుబాటులో ఉన్నాయని, ఇటు వంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాసన సభ్యులు రమేష్ బాబు మాట్లాడుతూ పారదర్శకతతోనే ఉద్యోగుల ఎంపిక చేస్తారన్నారు. ఎవరూ ఎటువంటి ప్రలోభాలకు గురికావల్సిన అవసరం లేదన్నారు.

ఈ సందర్భంగా అవనిగడ్డలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేకనూరు ప్రధానోపాధ్యాయునికి కె.యస్.లక్ష్మణరావు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.జి.గోపాల కృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, ఎస్‌విఎల్ కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ఎన్‌జిఓ సంఘం డివిజన్ యూనిట్ అధ్యక్షులు రాజేంద్రకుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధి నళినిరామ్ పాల్గొనగా లక్ష్మణరావు రూపొందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయం అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ పుస్తకాలను ఆవిష్కరించారు.

### ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం



**నూజివీడు:** అభ్యర్థులు తమ సిలబస్‌ను ప్రణాళికబద్ధంగా క్రోడీ కరించి పట్టుదలతో చదివితే విజయం తప్పనిసరిగా వరిస్తుందని కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు పేర్కొన్నారు. ఆగష్టు 16న స్థానిక డివైఇఓ కార్యాలయంలో యుటియఫ్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ పోస్టుల అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడారు. అభ్యర్థి తనకు కావాల్సిన సమాచార సేకరణలో క్రమ బద్ధంగా వ్యవహరించాలన్నారు. కృష్ణా యూనివర్శిటీ పిజి సెంటర్ ఎస్ఓ ఎంవి బసవేశ్వరరావు, సిపిఎం నాయకులు దుర్గారావు, యుటియఫ్ నాయకులు జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

### సిలబస్‌పై పట్టుంటే.... పోస్టు ఖాయం



**గుడివాడ:** ఎవరైతే పోటీ పరీక్షల సిలబస్‌లో పూర్తి స్థాయిలో పట్టు సాధిస్తారో వారే పోస్టు ఖచ్చితంగా సాధిస్తారని ఎమ్మెల్సీ కె.యస్. లక్ష్మణరావు అన్నారు. అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో యుటియఫ్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు పరీక్ష విధానంపై ఆగష్టు 17న అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు విభజన చట్టం, రాష్ట్ర సమస్యలు, విద్యాహక్కు చట్టం తదితర అంశాలపై వివరించారు. ఇంగ్లీష్ సబ్జెక్టుపై స్టేట్ రిసోర్స్ పర్సన్ రత్నకమల్ అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు టి.సీతారామయ్య, కార్యదర్శులు కె.ఎల్.శ్రీనాథ్, నీలం ప్రభాకరరావు, జె.రామ్ ప్రసాద్, ఆదిమాంధ్ర సంఘం అధ్యక్షులు పొంగులేటి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రణాళికతో చదివితే విజయం



**మచిలీపట్నం:** నగరంలోని మెహర్‌బాబా ఆడిటోరియంలో ఆగష్టు 21న వార్డు/గ్రామ సచివాలయం ఉద్యోగాలకు సంబంధించిన అభ్యర్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన లక్ష్మణరావు 150 మార్కుల ఉద్యోగానికి సంబంధించి అంశాల వారీగా వివరించారు. అనంతరం ఏపిపిఎస్‌సి ద్వారా నిర్వహించిన పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నల గురించి విద్యార్థులకు వివరించారు. స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు లెనిన్‌బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఏ.ఉమా మహేశ్వరరావు, నాయకులు ఎస్.ఎఫ్.ఐ. నాయకులు పవన్, కీర్తి, కొడాలి శర్మ పాల్గొన్నారు.

### పట్టుదలతో చదివితే విజయం తథ్యం

**గన్నవరం:** యువత పట్టుదల, క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా విజయాన్ని సొంతం చేసుకోవచ్చని కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు.



ఆగష్టు 26న గన్నవరం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో యుటియఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని యుటియఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు దాసరి నవభారతి, డి.శివప్రసాద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

## గ్రామ సచివాలయం పరీక్షలకు మెటీరియల్ ఉచితంగా పంపిణీ



**మాచర్ల :** పెన్షనర్స్ హోమ్‌లో అవగాహన సదస్సు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు అధ్యక్షతన ఆగష్టు 22న జరిగింది. ప్రభుత్వ పథకాలు, నవరత్నాలు, కరెంట్ ఎఫైర్స్ మొ॥ అంశాలపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావుచే రచించ బడిన స్టడీ మెటీరియల్ అభ్యర్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.బి.ఆర్.ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు కాకర్ల శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ షేక్ గాలిబ్ సాహెబ్, వి.జె.ఫ్రాంక్లిన్, మాచర్ల, పెల్దుర్తి, దుర్గి యుటియఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా రామారావు, ఎ.నాసర్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఐ.సీతా రామయ్య, యుటియఫ్ సీనియర్ నాయకులు పట్టాభిరామారావు, డి. ఏడుకొండలు, చోక్లా నాయక్, నసీర్, సత్యనారాయణ, పున్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## వరద ముంపుకు గురైన పాఠశాలలను ఆదుకోవాలి




**గుంటూరు :** ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదల వల్ల ముంపుకు గురైన కొల్లూరు, భట్టిప్రోలు, కొల్లిపర మండలాల్లో తీవ్ర ప్రభావానికి లోనైన పాఠశాలల విద్యార్థులను ఆదుకోవాలని యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు కోరారు.

యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ ముంపుకు గురైన పాఠశాలలను సందర్శించి, పిల్లలు, తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగింది. కొన్ని స్కూల్స్‌లోకి నీళ్ళు ప్రవేశించి లోపల ఉన్న గ్రంధా లయ పుస్తకాలు, టెక్ట్స్ బుక్స్ తడిచిపోయాయి. బృందం పర్యటించి నప్పుడు టీచర్లు పుస్తకాలను ఎండబెట్టుకోవడం, లోపల పేరుకు పోయిన బురదను కడుక్కోవడం లాంటి దృశ్యాలు చాలా చోట్ల కనిపించాయి. చాలా పాఠశాలలకు ప్రహరీ గోడలు లేకపోవడంతో బయట వున్న నీరు మొత్తం పాఠశాలల్లోకి వచ్చేసి, నిల్వఉండి వాసన రావడం, పాములు, కప్పలు, విష పురుగులు లాంటివి వచ్చి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ప్రభుత్వం ఈ పాఠశాలల్లో నష్టం అంచనావేసి ఆదుకోవాలని యుటియఫ్ జిల్లా కమిటీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయనున్నట్లు యుటియఫ్ నాయకులు తెలిపారు.

ఈ పర్యటనలో రాష్ట్ర హాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, బి.ఆదిలక్ష్మి, రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ యం.హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శి జి.శాంతారావు, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రభుజీ, కె.వి.కేధార్‌నాథ్, కొల్లూరు, గొట్టిప్రోలు మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.



# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం జిల్లా

### గత విద్యా సం॥లో వేసిన డెప్యుటేషన్లు రద్దు చేయాలి
### నెలవారీ... పోస్టుల ప్రమోషన్ కౌన్సిలింగ్ వెంటనే చేపట్టాలి



శ్రీకాకుళం జిల్లాలో వివిధ పాఠశాలల్లో 2018-19 విద్యా సం॥లో ఉపాధ్యాయులను వర్క్అడ్జస్ట్‌మెంట్ /డెప్యుటేషన్లు చేశారు. వారు ఏప్రిల్ 23న రిలీవ్ కావలసినది కాని నేటి వరకూ కొనసాగుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గత సంవత్సరం జరిగిన వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లను రద్దుచేసి నూతన పని సర్దుబాటు ద్వారా మళ్ళీ చేపట్టాలని యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ విద్యాశాఖాధికారిణి కె.చంద్రకళకి వినతిపత్రం అందించడమైనది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డిమోహనరావు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా



**విజయనగరం :** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ విజయనగరం జిల్లా పక్షాన సెప్టెంబర్ 3న ప్రాతినిధ్యం చేసారు. జిల్లాలో ఉన్న అన్ని అక్రమ డెప్యుటేషన్‌లు రద్దుచేయాలని, నెలవారీ పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, పదోన్నతులు, పూర్తయిన తరువాత పని సర్దుబాటు ప్రక్రియ చేయాలని, రాష్ట్ర విద్యాశాఖ నుండి వేసిన డెప్యుటేషన్‌లు అన్నీ రద్దు చేయాలని, 4 జులై 2019న జరిగిన పదోన్నతుల కౌన్సిలింగ్‌లో ప్రభుత్వ యాజమాన్యంలో బయాలజీ అసిస్టెంట్ పదోన్నతితో నిబంధనలు ఉల్లంఘించారు. దీనిని సరిచేయాలని, 2005 ఎస్‌జిటి నుండి ఎస్ఏగా పదోన్నతి పొందిన వారికి ఏపి ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు అందరికీ నోషనల్ సీనియార్టీ ఇవ్వాలని ప్రాతినిధ్యం చేశారు.

### పాఠశాలల, టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



**బొబ్బిలి :** పాఠశాలల, ఉపాధ్యాయుల పలు సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ బొబ్బిలి డివిజన్ పక్షాన శాసన సభ్యులు సిహెచ్. వి.అప్పలనాయుడుకి ఆగష్టు 29న ప్రాతినిధ్యం చేశారు. ప్రాతినిధ్యం చేసినవారిలో కె.విజయగౌరి, పి.మధుసూధనరావు, వి.ప్రసన్న కుమార్, వై.స్వామినాయుడు, పి.సత్యనారాయణ, చిట్టిబాబు, ఏ. పకీరునాయుడు, బి.రమేష్, కేశవరావు, అనంతరావు, కృష్ణమూర్తి, రాధాకృష్ణ, శారదావాణి ఉన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉప ముఖ్యమంత్రికి సమస్యలపై ప్రాతినిధ్యం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఐటిడిఏ హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్ళ మార్పును రద్దు చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 3ను అనుసరించి ఏజెన్సీలో పనిచేస్తున్న మైదాన ప్రాంత ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 342ను అనుసరించి పదోన్నతులకు కావలసిన అర్హత సాధించడానికి యస్.సి., యస్.టి. ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీతో కూడిన స్టడీ లీవ్ మంజూరు చేయాలని, చింతూరు ఐటిడిఏకు డిడి పోస్టు మంజూరు చేయాలని కోరుతూ యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ, రంపచోడవరం మండల శాఖ అధ్యక్షులు కారెం సూరిబాబుల ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు పాముల పుష్పశ్రీవాణిని కలిసి ప్రాతినిధ్యం చేశారు. మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**రాజమహేంద్రవరం:** యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ తరపున యుటియఫ్ మున్సిపల్ సబ్ కమిటీ ఆర్‌జెడి మరియు అప్పిలేట్ కమీషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆగష్టు 21న విజ్ఞాపన పత్రం సమర్పించారు. జిల్లా యూనిట్‌గా కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ లకు వేరు వేరుగా విడుదలచేసిన స్కూల్ అసిస్టెంట్ మరియు ఎస్‌జిటి కామన్ సీనియార్టీ లిస్టులపై అభ్యంతరాలను సవరించాలని, ప్రమోషన్ సమయంలో రోస్టర్‌ని పాటించాలని, ఆ రోస్టర్ కాపీని యుటియఫ్‌కు సమాచార నిమిత్తం అందజేయాలని విజ్ఞాపన పత్రంలో కోరారు.

ఆర్‌జెడిని కలిసిన వారిలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, కాకినాడ నగర శాఖ ప్రధానకార్యదర్శి ఆర్.సూర్యచక్రం, కాకినాడ నగరశాఖ ఆడిట్ కమిటీ కన్వీనర్ సిబిఎస్ ఇమ్మానుయేల్, కార్యదర్శి జి.గోవిందరావు, జిల్లా కౌన్సిలర్ వి.శ్రీనివాసు, సరితా రంజని తదితరులు వున్నారు. ఆర్‌జెడి నాగరాజు తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని, మిగిలిన వాటిపై డిఎంఏని వివరణ కోరతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

### రద్దయిన ఇన్విజిలేషన్ డ్యూటీలు



సెప్టెంబర్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగుతున్న గ్రామ సచివాలయ కార్యదర్శుల పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజి లేటర్ల డ్యూటీలు ఒక డివిజన్ నుండి వేరొక డివిజన్‌కు వేశారు. డ్యూటీలను రద్దు చేయాలని ఆగష్టు 31వ తేదీన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శులు కె.వి.వి.నాగేశ్వర రావు, పి.వి.ఎన్.గణేశ్వరరావు, కొత్తపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి టి.విజయకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కాకి శ్రీనివాసుల ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యం. జ్యోతికి ప్రాతినిధ్యం చేయగా సెప్టెంబర్ 3వ తేదీ నుండి వేసిన ఇన్విజిలేషన్ డ్యూటీలను రద్దు చేశారు.

### ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరం అర్బన్ ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్బన్ రేంజ్ డిఐ బి. దిలీప్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎయిడెడ్ ఉపాధ్యా యుల అర్జిత సెలవును నగదుగా మార్చుకునేందుకు వీలుగా కరస్పాం డెంట్‌లు ఇచ్చిన ఉత్తర్వులను డిడిఓ హోదాలో అప్రూవ్‌చేసి, ట్రెజరీకి పంపాలని కోరారు. జాతీయ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు పొడిగించిన ఒక సంవత్సరం సర్వీస్ ఉత్తర్వులను ప్రభుత్వం రద్దుచేసిన నేపథ్యంలో ఆ ఉత్తర్వులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లకు, మున్సిపల్ కమీషనర్ వారికి పంపాలని, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు హెచ్‌ఎం అలవెన్స్‌లతో బిల్లులు ట్రెజరీకి సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ జోగా అప్పారావు, నగరశాఖ ప్రధానకార్యదర్శి బాల సుంకయ్య, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ కె.రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యాశాఖ మంత్రికి సమస్యలపై ప్రాతినిధ్యం



విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్‌ని కలిసి విద్యారంగ సమస్యలపై యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ తరపున జెఎన్ టియు ఆవరణలో ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ

కార్యక్రమం లో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు, యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, సహాధ్యక్షులు టి.జి.ఆర్.ఆర్.వి.చక్రవర్తి, కె.నగేష్, సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి ఎన్.గోవిందరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగా అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### మున్సిపల్ టీచర్ల సీనియార్టీ జాబితాలో లోపాలను సవరించాలి



జిల్లాలోని మున్సిపల్ టీచర్ల పదోన్నతులకు విడుదలచేసిన సీనియార్టీ జాబితాలో లోపాలను సరిచేయాలని అభ్యర్థిస్తూ రాజ మహేంద్రవరంలోని రీజనల్ డైరెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్‌కి ఆగష్టు 22న వినతిపత్రాన్ని అందజేసినట్లు యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి తెలిపారు. ఇటీవల కొందరు స్కూల్ అసిస్టెంట్‌లు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్నందున ఆ ఖాళీలను కూడా పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని కోరారు. పదోన్నతి కౌన్సిలింగ్‌కు ఒక గంట ముందు ఖాళీల వివరాలను ప్రకటించడాన్ని ఖండిస్తున్నామన్నారు. రీజనల్ డైరెక్టర్‌ను కలిసినవారిలో సంఘ జిల్లా నాయకులు జి.సాయి శ్రీనివాస్ తదితరులు వున్నారు.

### సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్‌కి యుటియఫ్ వినతి



యుటియఫ్ ప.గో.జిల్లా శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా డిఈవో కార్యాలయంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ ఏలూరు టౌన్ శాఖ మరియు ఏలూరు రూరల్ శాఖలు సంయుక్తంగా ఏలూరు తహశీల్దార్ వారికి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ప్రధానంగా గ్రేడ్ –2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ కౌన్సిలింగ్ అనంతరం నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన ఉత్తర్వులను కౌన్సిలింగ్ నిబంధనల మేరకు సవరించాలని మరియు పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియింబర్స్‌మెంట్ క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

ప్రాతినిధ్యం చేసినవారిలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కె.వి.అప్పారావు, ఏలూరు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.చిట్టిబాబు, జి.సాయిశ్రీనివాస్ ఏలూరు రూరల్ ప్రధాన కార్యదర్శి ఎన్.రాంబాబు, నాయకులు టి.మారుతి, మున్నీర్ బాషా, బి.చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

### అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి



**భీమవరం :** పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు సిబ్బంది ఉపాధ్యాయుల సమస్యల విషయంలో అనుసరిస్తున్న అలసత్వం అవినీతి అక్రమాలపై తగిన విచారణ చేసి న్యాయం చేయమని కోరుతూ యుటియఫ్ జిల్లా శాఖ పిలుపు మేరకు భీమవరం లో నిరసన ప్రదర్శన నిర్వహించి, మండల రెవెన్యూ అధికారి ద్వారా కలెక్టర్‌కి మరియు మండల విద్యాశాఖ అధికారి ద్వారా పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కి మెమోరాండం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మరియు డివిజన్ కన్వీనర్ పట్టాభిరామయ్య, జిల్లాకార్యదర్శి సీతారామరాజు, జిల్లా ఆడిట్ సభ్యులు పి. శ్రీనివాసరాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్రహం, రామకృష్ణ ప్రసాద్, మండల అసోసియేట్ అధ్యక్షులు పి.వి.ఆర్.ఎస్.ఎస్. సూర్యనారాయణ, కొల్లాటి సత్యనారాయణ, జెవివి జిల్లా అధ్యక్షులు చింతపల్లి ప్రసాద్ రావు, జెవివి జిల్లాకార్యదర్శి మల్లుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### ఉపాధ్యాయులను పాత స్థానాల్లోకి పంపించాలి



**మచిలీపట్నం:** జిల్లా విద్యాశాఖ పరిధిలో రద్దుచేసిన డిప్యుటేషన్లకు సంబంధించిన ఉపాధ్యాయులను పాత స్థానాల్లోకి పంపించేలా చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు లెనిన్‌బాబు, మనోహర్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎంవి రాజ్యలక్ష్మికి ఆగష్టు 24న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పని సర్దుబాటు ప్రక్రియను ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పరిధిలోనూ డిప్యుటేషన్లను డిఇఓ రద్దు చేసినప్పటికీ కొంతమంది అదే స్థానాల్లో కొనసాగుతున్నారని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై తక్షణం చర్యలు తీసుకుని వారిని ఇంతకముందు పనిచేస్తున్న స్థానాలకు పంపించాలన్నారు. లేని పక్షంలో తాము నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**గుడ్లవల్లేరు:**



మండలంలోని పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం యుటియఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఇఓ భవిరి శంకర్‌నాథ్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.యల్.శ్రీనాథ్ మాట్లాడుతూ రాజీవ్ విద్యామిషన్ ద్వారా మండలంలో పాఠశాలల బిల్డింగ్స్ త్వరగా పూర్తి అగునట్లు కృషి చేయాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రిజిష్టర్‌లు అప్‌డేట్ చేసి అందు బాటులో వుంచాలని, ఉర్దూ పాఠశాలలకు తెలుగు టెక్స్ట్‌బుక్స్ అందజేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.శ్రీనివాస్, కె.రత్నం, నాయకులు పి.హరి శ్రీనివాస్, యం.శివశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు:**



ఆగష్టు 3న గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో పౌర సరఫర శాఖమంత్రి వర్యులు కొడాలి వెంకటేశ్వరరావుకి అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని, పాఠశాలలకు మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారిని కలిసిన మండల ప్రధానకార్యదర్శి కె. రత్నం, అధ్యక్షులు టి.శ్రీనివాస్, పి.హరిశ్రీనివాస్ తదితరులున్నారు.

**గుంటూరు జిల్లా**

**ఉపాధ్యాయుల నెలవారీ ప్రమోషన్లు చేపట్టా**



ఉపాధ్యాయులకు నెలవారీ ప్రమోషన్లు ఇచ్చేవిధంగా విద్యాశాఖ కమీషనరేట్ నుండి ఉత్తర్వులు విడుదలైనందున ఉపాధ్యాయులకు ప్రమోషన్ షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిఇఓ ఆర్‌ఎస్ గంగాభవానీకి ఆగష్టు 26న వినతిపత్రం అంద జేశారు. డిఇఓ సానుకూలంగా స్పందించారు. డిఇఓను కలిసిన వారిలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.నాగమల్లేశ్వర రావు, సెక్రటరీ జనరల్ వివి శ్రీనివాసరావు, కో-చైర్మన్లు కె.బసవలింగా రావు, నరసింహారావు, కార్యవర్గ సభ్యులు రామ చంద్రయ్య, వి.లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.

**సచివాలయ పరీక్షలకు దూర ప్రాంతంలో డ్యూటీలు వేసిన వాటిని మార్పులు చేయాలి**



సెప్టెంబర్ 1వ తేదీ నుంచి జరగనున్న గ్రామ / వార్డు కార్య దర్శుల పరీక్షలకు సుదూర ప్రాంతాలకు హాల్ సూపరింటెండెంట్ లుగా, ఇన్విజిలేటర్లుగా వేసిన డ్యూటీలు మార్పు చేసి దగ్గర ప్రాంతాలకు వేయాలని ఫ్యాప్టో తరపున డిఆర్ఓ ఆర్.శ్రీలతకి ప్రాతినిధ్యం చేశారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.నాగమల్లేశ్వరరావు, సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు / మూడు మండలాల పరిధిలోనో, నియోజకవర్గ పరిధిలోనో కాకుండా 100/ 150 కి.మీ.లు కూడా డ్యూటీలు వేసారని ఆరోపించారు. 30వ తేదీన రిపోర్టు చేయాలని, 31వ తేదీన

ట్రైనింగ్ ఉంటుందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మూడు రోజులపాటు అక్కడే వుండాల్సిన పరిస్థితి ఉంది. మహిళల విషయంలో ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. అలాగే ఉదయం 7 గం॥లకే హాజరు కావాలని నిబంధనల పెడుతున్నారన్నారు.

పై పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 50 కి.మీ. పైబడి వేసిన డ్యూటీల్లో మార్పు చేయాలని ఫ్యాప్టో నాయకత్వం డిఆర్‌ఓకి చెప్పడం జరిగింది. ఆ మేరకు డిఆర్‌ఓ సానుకూలంగా స్పందించి ఈ మార్పులు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### ఎంఇఓపై చర్యలు తీసుకోవాలి



**దక్కిలి:** మండల విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నవకోటేశ్వరరావు డిఇఓ జనార్ధనా చార్యులకు ఆగష్టు 28న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవకోటేశ్వరరావు మాట్లాడుతూ దక్కిలి ఎంఇఓ మండల ఉపా ధ్యాయులను వేధిస్తున్నారని తెలిపారు. సెలవులు మంజూరులోనూ, లోకల్ హాలిడే ప్రకటించడంలోనూ, సరెండర్ లీవు మంజూరులోనూ ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం నిత్యకృత్య మైందన్నారు. ఎటువంటి సర్వీస్ బ్రేక్ లేకపోయినా ఎం.కుమార స్వామి అనే ఉపాధ్యాయుని వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయక కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాలు సక్రమంగా నిర్వహించకపోవడం, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. గత సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలో టాంపరింగ్‌కు పాల్పడి ఎంక్వయిరీలో నిజాన్ని ఒప్పుకోవడంతో ఆర్‌జెడి ఇంక్రిమెంట్ నిలిపివేశారని గుర్తు చేశారు. అయినా సదరు ఎంఇఓ వైఖరిలో మార్పు రాకపోగా కక్షపూరిత ధోరణిలో వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎంఇఓ తప్పును పట్టించి నందుకు ఏడుగురు సంఘ నాయకులపై తప్పుడు రిపోర్టు పంపి శిక్షించాలని ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దక్కిలి ఎంఇఓ వైఖరికి నిరసనగా దక్కిలిలో యుటియఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఈ నెల 30వ తేదీన ధర్నా చేయాలని నిర్ణయించా మని తెలిపారు.

## కర్నూలు జిల్లా

### ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి



జిల్లాలో ఖాళీగా ఉన్న పిఎస్‌హెచ్‌ఎం పోస్టులకు డిఎస్‌సి-96 టీచర్ల నుంచి పదోన్నతులు నిర్వహించాలని యుటియఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఆగష్టు 21. సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్‌జెడి వెంకట కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల డిఇఓ విడుదల చేసిన పదోన్నతుల జాబితాలో పలుమార్లు కౌన్సిలింగ్‌కు హాజరై పదోన్నతి తిరస్కరించిన వారిని ఉద్దేశపూర్వకంగా గైర్హాజరైన టీచర్ల పేర్లను పొందుపరిచారని, ఇలాంటి వారిని గుర్తించి పదోన్నతుల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వీటి ద్వారా 1996 డిఎస్‌సి ఉపాధ్యాయులు పదోన్నతులు కోల్పోయే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా అర్హులకు న్యాయ చేయాలన్నారు. అందుకు సానుకూలంగా స్పందించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, కర్నూలు జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, కార్యదర్శులు ఎస్‌ఎం జయరాజు, జి. హేమంత్ పాల్గొన్నారు.

### రెగ్యులర్ ఎంఇఓను నియమించాలి



**సంజామల:** మండలానికి రెగ్యులర్ ఎంఇఓను నియమించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ కోరారు. ఎంఇఓ లేకపోవడంతో సాలరీ సర్టిఫికెట్, మెడికల్ బిల్లులు కావడం లేదని తెలిపారు. వెంటనే రెగ్యులర్ ఎంఇఓను నియమించి ఉపాధ్యాయ సమస్యలు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు నబీ రసూల్, ప్రధానకార్యదర్శి కిరణ్‌కుమార్, గౌరవాధ్యక్షులు వెంకటయ్య, ఉపాధ్యాయులు ఖలీల్, విజయ్, వెంకటేశ్వర్లు, అనిల్, ప్రసాద్ పాల్గొన్నారు.

# నిరసనలు - ధర్నాలు

## పశ్చిమగోదావరి జిల్లా

### ఉపాధ్యాయుల పదోన్నతుల్లో అక్రమాలు




జిల్లాలో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్ తరువాత కౌన్సిలింగ్ నిబంధనలకు విరుద్ధంగా స్థానాలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దుచేసి అక్రమాలకు పాల్పడిన జిల్లా విద్యాశాఖ అధికారి, పెంటపాడు మండల విద్యాశాఖాధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 19న స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారి నిబంధనల ప్రకారం పై అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు అమలుచేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇప్పటికైనా జరిగిన పొరపాటును సరిదిద్దుకుని డిఇఓ ఇచ్చిన ఉత్తర్వులను సవరించుకోవాలన్నారు. ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకుని జరిగిన పొరపాటును సరిచేయాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ అక్రమంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు సాధారణ ఉపాధ్యాయుడు కాదని, అతను ఒక ఉపాధ్యాయ సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ పదోన్నతుల కౌన్సిలింగ్‌కు సంబంధించిన అన్ని కో-ఆర్డినేషన్ సమావేశాల్లో హాజరయ్యాడని గుర్తుచేశారు. ప్రధానోపాధ్యాయుల కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయ సంఘ నాయకుని బాధ్యతల్లో హాజరై పలు అభ్యంతరాలను లేవనెత్తారని అప్పుడు తన పేరు లేకపోవడంపై అప్పీలు చేసుకోకుండా ఇప్పుడు తన ఇంటికి దగ్గరలోని పాఠశాలలో ఖాళీ ఉందని తెలిసి కావాలనే ఇప్పుడు అప్పీలు పెట్టుకున్నాడన్నారు. ఇప్పటికైనా డిఇఓ అతని పదోన్నతి ఉత్తర్వులు సరిచేసి కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన ఖాళీల్లో మాత్రమే నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పాఠశాల విద్యా శాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేసి పదోన్నతిలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర సంఘం ఆందోళనా కార్యక్రమాలను ఉధృతం చేస్తుందన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ అక్రమ పదోన్నతి ఒక పథకం ప్రకారం మాత్రమే జరిగిందని విమర్శించారు. సదరు ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో తన పేరు 59వ నంబర్‌లో వస్తుందని, ఆ సీరియల్ నవంబర్ అయితే తనకు కావాల్సిన పాఠశాల రాదని తెలిసి తన పేరును సీనియార్టీ జాబితాలో లేకుండా డిఇఓ కార్యాలయ సిబ్బందిలో కొందరు కుమ్మక్కై పథకం ప్రకారం చేశారన్నారు.

జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ పెంటపాడు ఎంఇఓ డిఓఓ నుంచి పదోన్నతి ఉత్తర్వులు అందకముందే అతనిని రిలీవ్ చేసి నిబంధనలు అతిక్రమించారని, అతనిని కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి. నరసింహారావు, నాయకులు ఎంవి శ్యాంబాబు, ఏకెవి రామభద్రం, కె.హరిప్రియ, జివి సూరపరాజు, విబివిఎస్ సుబ్రహ్మణ్యం, ఎం. వెంకటేశ్వరరావు, సిహెచ్ పట్టాభిరామయ్య, పూరేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### అక్రమ బదిలీలు రద్దు చేయకుంటే ఆందోళన





విద్యారంగంలో కొందరు ప్రజాప్రతినిధుల సిఫార్సులతో నిర్వహించిన ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను రద్దు చేయకుంటే యుటియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. గుంటూరులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఆగష్టు 14న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను ఉల్లంఘించి ఎటువంటి కౌన్సిలింగ్‌లు నిర్వహించకుండా స్థానిక ప్రజాప్రతినిధుల సిఫార్సులతో పలువురు ఉపాధ్యాయులకు సానుకూలంగా డిప్యుటేషన్లు వేయడం దారుణమన్నారు. ఎటువంటి ప్రణాళికలు లేకుండా పల్నాడు నుంచి డెల్టా ప్రాంతానికి ఉపాధ్యాయులకు డిప్యుటేషన్ వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా డిఇఓ స్పందించి అక్రమ బదిలీలు రద్దు చేయకుంటే... ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం ప్రమోషన్స్ 1996 డిఎస్‌సి నుండి ఇవ్వాలి



యుటియఫ్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప మాట్లాడుతూ ప్రమోషన్స్ 1996 డిఎస్‌సి నుండి ఇస్తేనే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రమోషన్స్ యూనిట్‌లో పేర్లు 1996 నుండి ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి మాట్లాడుతూ డిఇఓ గారు సమస్యలను సృష్టిస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ డిఇఓ గారి నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా న్యాయంగా ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలు అర్హులైన ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఇవ్వాలన్నారు. అర్హత కోల్పోయిన ఉపాధ్యాయులను అక్రమంగా జాబితానందు చేర్చారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎం జయరాజు, రవికుమార్, ఏపి తిమ్మన్న, వరప్రసాద్, శేఖర్ నాయక్, హేమంత్ కుమార్, లతీఫ్, శాంతిప్రియ, ఎన్ఎస్ బాబు, బాబా ఫకృద్దీన్, జాకీర్, హుస్సేన్, నవీన్‌పాటి, జి.మద్దిలేటి, మాధవిలత, కృష్ణవేణి, నారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం



భీమవరం మండలం లోని ప్రాథమిక పాఠశాల, వెంప లో ఒకటో తరగతి చదువుతున్న ఇంజేటి వివేక్ కుమార్ కు అనారోగ్య కారణంగా భీమవరం మండల ఉపాధ్యాయులు అతనికి ఆర్థిక సహాయం అందించే నిమిత్తం రూ.1,12,000/- ఒక లక్షా పన్నెండు వేల రూపాయలు లు విరాళాలు సేకరణ చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని మన భీమవరం గౌరవ శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదగా విద్యార్థి తండ్రికి అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దండు సీతారామరాజు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి. హెచ్ పట్టాభిరామయ్య, యు.టి.ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అబ్రహం, రామకృష్ణ, ప్రసాద్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### సీనియర్ నాయకులు వి.నాగేశ్వరరావు మృతి

పశ్చిమగోదావరి జిల్లా యుటియఫ్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా విశిష్ట సేవలందించిన గార్ల మడుగు ఎయిడెడ్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వి.నాగేశ్వరరావు (68) అనారోగ్యంతో బెంగుళూరులో చికిత్సపొందుతూ అకాల మరణం చెందారు. నాగేశ్వరరావు గారు ఎయిడెడ్, యాజమాన్యం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేసారు. నాగేశ్వరరావు మృతికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి ఒక ప్రకటనలో కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.



## దాచూరి రామిరెడ్డి వైద్య శిబిరం



**ఒంగోలు :** సెప్టెంబర్ 1న రాంనగర్ మున్సిపల్ హైస్కూల్ నందు దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి, విజ్ఞాన కేంద్రం కార్యదర్శి కొమ్మోజి శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 3 సం॥ల నుంచి వేలాదిమంది రోగులకు కార్యకర్తల సమిష్టి కృషితో వైద్యం అందిస్తూ ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంప్ నిర్వహణలో పాల్గొంటున్న డాక్టర్ గోపాలం శివన్నారాయణ, డాక్టర్ బి.హరిబాబు, డా॥ శరత్‌లు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యంపాలు కాకుండా ముందు జాగ్రత్తగా ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకొన్నట్లైతే సులభంగా బిపి, షుగర్‌లను తగ్గించుకోవచ్చు అని తెలిపారు.



ఒంగోలు మున్సిపల్ కమీషన్ పి.నిరంజన్‌రెడ్డి సందర్శించి నిర్మాహకులను అభినందించారు. వైద్య శిబిరం కన్వీనర్ మాదాల వెంకటరావు మాట్లాడుతూ గత 3 సం॥ల నుండి కేవలం రెండు వందల రూపాయలకు రెండు నెలలకు సరిపడా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 1120మంది పేషెంట్స్‌ని పరీక్షించి మందులు అందజేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కె. సుబ్రహ్మణ్యాచారి, డివిఎల్ ప్రసాద్, జె.ప్రకాష్, కె.నారాయణ, యుటియఫ్ నాయకులు డి.వీరాంజనేయులు, ఎస్.రవి, ఓ.వి. వీరా రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ఆర్ఎంపి డాక్టర్లు చలపతి, నాగేశ్వరరావు, వి.మాలకొండయ్య, జి.నరసయ్య, రమేష్ మరియు 100మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1 ఫ్యాప్టో నిరసనలు

## శ్రీకాకుళం జిల్లా

### సిపిఎస్‌ను రద్దు చేయాలి




ఉద్యోగుల ప్రధాన సమస్యగా వున్న సిపిఎస్ రద్దు, ఉపాధ్యా యుల సర్వీస్‌రూల్స్, అప్‌గ్రేడేషన్ సమస్యలు, దసరా సెలవుల్లో బదిలీలను నిర్వహించాలని కోరుతూ సెప్టెంబర్ 1న నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్‌లో ఉపాధ్యాయ సంఘాలు నిరసన చేపట్టాయి. ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పా రావు, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ వివిధ సంఘాల నాయకులు కోత ధర్మారావు, బి.ధనంజయరావు, టి.చలపతిరావు, కె.అప్పల రాజు, యుటియఫ్ నాయకులు కె.ధనలక్ష్మి, బి.రవికుమార్, సువర్ణరాజు, మిస్కా కృష్ణయ్య, బి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జోరువానలో నిరసన



**టెక్కలి :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేస్తున్న సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో పిలుపు మేరకు టెక్కలి యుటియఫ్ నాయకులు సెప్టెంబర్ 1న జోరువానలో నిరసన తెలిపారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని ఓపిఎస్ విధానాన్ని అమలుజేయాలని కోరుతూ ఫ్యాప్టో పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు కుప్పిలి కామేశ్వరరావు, పాలవలస ధర్మారావు, జె.చంద్రశేకర్, వి.సింహాచలం, బసవల రాము, కురమాన దాలయ్య, మారం కుమారస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### ఫ్యాప్టో ఆధ్వర్యాన నిరసనలు

**విజయనగరం టౌన్ :** సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ స్థానిక కోట జంక్షన్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఫ్యాప్టో ప్రతినిధులు కె.శేషగిరి, డి.ఈశ్వరరావు, ఎ.సదాశివరావు, బి.జోగినాయుడు, షేక్ బుకారీబాబు, ఎం.ఎ. స్వామి, ఆర్.కృష్ణ, ఎ.శివవర్మ, జి.నిర్మల, ఎస్.వి.పైడిరాజు, వై.అప్పా రావు పాల్గొన్నారు.

**బొబ్బిలి :**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపా ధ్యాయులు, ఉద్యోగులు ర్యాలీ చేశారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి ర్యాలీ చేపట్టారు.




ఈ సందర్భంగా యుటియఫ్ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి మాట్లాడుతూ సిపిఎస్‌తో లక్షా 84వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పాదయాత్రలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, తక్షణమే హామీని నిలబెట్టుకోవాలని సిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కురుపాం :**




సిపిఎస్‌ను పూర్తిస్థాయిలో రద్దు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1న కురుపాంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యుటియఫ్ నాయకులు బి.జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### ఉపాధ్యాయుల నిరసన




**అచ్యుతాపురం :** సిపిఎస్ రద్దు నిర్ణయాన్ని తక్షణమే ప్రకటించాలని ఉపాధ్యాయులు అచ్యుతాపురంలో సెప్టెంబర్ 1న నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు జి.ఎన్.ప్రకాశ్, జి.మధు, శ్రీనివాసరాజు, చిరంజీవిరావు, ఎం.సూర్యలక్ష్మి, రామ లక్ష్మి, నూకరాజు, సిహెచ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### సిపిఎస్ రద్దు కోసం ధర్నా



సిపిఎస్ రద్దు చేయాలంటూ యుటియఫ్, ఫ్యాప్టో ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ధర్నాలు జరిగాయి. పాత పింఛను విధానాన్నే కొన సాగించాలని డిమాండ్ చేశారు.

**కాకినాడ :** ఐనవిల్లి, కొత్తపేట మండలాల కార్యకర్తలు బాధ్యులు జి.బంగా రాజు, జి.నాగరాజు, బి.శ్రీనివాసరావు, టి.విజయకృష్ణ, కాకి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వమించారు.

**అమలాపురం :** పట్టణశాఖ ప్రధానకార్యదర్శి డి.దుర్గారావు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

**మండపేట :**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ డి.వి.రాఘవులు మాట్లాడారు. సిపిఎస్ విధానాన్ని తక్షణం రద్దు చేయాలన్నారు. పాదయాత్ర సమయంలో జగన్ ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌సి రెడ్డి, జి.శ్రీరామకృష్ణ, సూరిబాబు, సూర్య నారాయణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాజమహేంద్రవరం :**

యుటియఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ విధానానికి వ్యతి రేకంగా ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎస్ విధానాన్ని రాష్ట్రంలో అమలు పరిచిన సెప్టెంబర్ 1వ తేదీన బ్లాక్ డేగా నిర్వహించారు. యుటియఫ్ నగరశాఖ ప్రధానకార్యదర్శి బాల సుంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కూనవరంలో :**

విజయసాధన హైస్కూల్ వద్ద ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు పి.కన్నారావు, ఎం.రాంబాబు, ఎటిఎ నాయకులు సిహెచ్.జితేంద్ర, కె.వీరయ్య, ఎస్.కుమారి, కె.కుమారి, కె.శాంతమ్మ, పి.సరస్వతి, పి.కుమారి, సిహెచ్.మహతి, ఎం.సుజాత, పాయం కుమారి, బి.సురేష్ పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :**

నూతన పింఛను విధానానికి వ్యతిరేకంగా యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు సెప్టెంబర్ 1న ధర్నా నిర్వహించారు. యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి చుక్కల లక్ష్మీ గణేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో యుటియఫ్ కార్యకర్తలు రామలింగేశ్వరరావు, రాజ బాబు, చిన్నారావు, రహేం, రవితేజ, సతీష్, లోవరాజు, దుర్గారావు, ప్రేమసుందరం, రాజ్‌కమల్, నాగవేణి, ఆదిలక్ష్మి, భారతి, గంటమ్మ, అప్పలనరస, పావని పాల్గొన్నారు.

**కిర్లంపూడి :**

కిర్లంపూడి, ప్రత్తిపాడు యుటియఫ్ నాయకులు విజ్ఞాన భారత పాఠశాల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వరరావు, చిన్నారావు, రాజబాబు, దుర్గాజీ, అంగన్వాడీ వర్కుర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాజవొమ్మంగి :**

ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుటియఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఉదయ్, ఎస్.రాజబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల నాయకులు కె.రాంబాబు, ఎం.రాంబాబు, డి.అర్జమ్మ, పి.సత్యనారాయణ, జి.సూర్యనారాయణ, ఎల్.గంగరాజు, పి.రమణ, జి.రమేష్, జి.శ్రీనివాస్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### సిపిఎస్ రద్దుకై ఫ్యాప్టో ర్యాలీ




**భీమవరం :** ఫ్యాప్టో రాష్ట్ర పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో సిపిఎస్ రద్దుపై ర్యాలీ నిర్వహించారు. భీమవరం మండల కేంద్రం ఫ్యాప్టో చైర్మన్ అధ్యక్షతన ర్యాలీ చేసి ఎంఆర్ఓ భీమవరం వారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.గోపీమూర్తి, ఏపిసిపిఎస్ జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య, భీమవరం మండల అధ్యక్ష, కార్యదర్శులు అబ్రహాం, రామకృష్ణప్రసాద్ వివిధ సంఘాల నేతలు ప్రకాశం, ఎన్.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, వి.బ్రహ్మా నందం, ప్రసాద్, ఆకివీడు అధ్యక్షులు, జెవివి జిల్లా అధ్యక్షులు సిహెచ్. ప్రసాద్, సూర్యనారాయణ, బి.నాగేశ్వరరావు, కెవిఎన్ హనుమంత రావు, పి.శ్రీనివాస్, టి.నాగేశ్వరరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజు, ఏపిటిఎఫ్ ప్రధానకార్యదర్శి డిడి ఇస్ట్రాన్ బేబీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతలపూడి :**

సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. చింతలపూడిలో సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పూరేటి శ్రీనివాసరావు, కాంతారావు, వేణు, అప్పారావు, శ్రీనివాసరావు, బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

**గుడివాడ :**



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని, ఇచ్చిన హామీ నిలుపుకోవాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుడివాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నీలం ప్రభాకరరావు, జె.శ్రీనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వి.బేతాళ రావుల ఆధ్వర్యంలో 40మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

## సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శంకర్ విలాస్ సెంటర్ నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన జరిగింది. ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసేటందుకు గత ఎన్నికలలో ప్రస్తుత ముఖ్యమంత్రి వాగ్దానం చేశారని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత దానిమీద ఎక్స్‌పర్ట్ కమిటీ పేరుతో మంత్రుల కమిటీ వేశారని దానిమీద వెంటనే నిర్ణయం తీసుకొని సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ కె.నాగమల్లేశ్వరరావు, వి.వి.శ్రీనివాసరావు, ఫ్యాప్టో జిల్లా కార్యవర్గం సభ్యులు చాంద్‌బాషా, జి.వి.రాజు, ఎం.డి.గౌస్, నరసింహ రావు లతోపాటు ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు ఎండి.షకీలాబేగం, లక్ష్మీకాంత్, జి.వెంకటేశ్వర్లు, టి.వినోద తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

## సిపిఎస్ రద్దు కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన

**చీరాల :** సిపిఎస్ రద్దు కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 1న నిరసన తెలిపారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలు చేయాలని, దసరా సెలవుల్లో బదిలీలు నిర్వహించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు.



ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జి.సూరిబాబు, షేక్ జానీ భాష, పి.సురేష్, కుర్రా శ్రీనివాసరావు, బి.పిచ్చయ్య, ఎస్.రాజేష్, సయ్యద్ జానీభాష, మల్లెల రవి, నాగమల్లేశ్వరరావు, సిహెచ్. వెంకటేశ్వర్లు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ యుటిఎఫ్ ర్యాలీ



**పొదిలి :** సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ పొదిలి ప్రాంతీయ మండలాల ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలతో యుటిఎఫ్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కేశిరెడ్డి, రాష్ట్ర నాయకులు పిల్లి రమణారెడ్డి, ఎస్‌వికె రాజేశ్వరరావు, అబ్దుల్‌హై, పోలు శ్రీనివాసులురెడ్డి, గంజి రమణారెడ్డి, వెన్నెల మల్లి ఖార్జునరావు, చవలం వెంకటేశ్వర్లు, విజయగోపాల్, చిలక మోహన్ రావు, బూదాల ప్రసాద్, సానికొమ్ము సత్యనారాయణ, బీంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

## సిపిఎస్‌ను రద్దు చేయాలి




సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో ఆధ్వర్యాన సెప్టెంబర్ 1న గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన దినం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ ఎన్.నవకోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సిపిఎస్‌ను అమలు చేసిన సెప్టెంబర్ 1ని బ్లాక్‌డేగా ప్రకటిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా నాయకులు సిహెచ్.శివరామి రెడ్డి, రాష్ట్ర కో-చైర్మన్ కె.వెంకటేశ్వరరావు, పి.ఆదినారాయణ, జిల్లా ఫ్యాప్టో కో-చైర్మన్లు జి.రాజమనోహర్, వి.ఉదయభాస్కర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ చిట్టేటి రమేష్ పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా

**తిరుపతి :**

ఉద్యోగులకు భద్రత కల్పించి సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ & ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, సహాధ్యక్షులు డి. నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్ రెడ్డి, ఎ.పద్మజ, మండల నాయకులు ఆర్.నాగరాజు, బి.వి.రమణ, మునిరామయ్య పాల్గొన్నారు.

## కడప జిల్లా

### సిపిఎస్‌ను రద్దు చేయాలి



ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలకు శాపంగా మారిన సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కన్వీనర్ జి.వి. నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం వచ్చి 3 నెలలు అవుతున్నా రద్దు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనల విషయాన్ని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పండితుల అప్‌గ్రేడేషన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎంతోకాలంగా ఉపాధ్యాయులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. దసరా సెలవుల్లో బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్.వెంకట సుబ్బరాజు, కె.బాలగంగిరెడ్డి, యుటియఫ్ సిపిఎస్ జిల్లా కన్వీనర్ తుపాకుల మురళీ, యుటియఫ్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, మహబూబ్ బాష, కె.చంద్రశేఖర్, శ్రీహరి, శశిధర్, చంద్రమౌళి, ఫ్రాన్సిస్, చెన్న కేశవులు, రఫీ పాల్గొన్నారు.

**రాయచోటి :**

సిపిఎస్‌ను రద్దు చేయాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవిచంద్రనాథ్‌రెడ్డి, వైసి రెడ్డప్పరెడ్డి, రామాంజులు, సుధాకర్, వాసుదేవరెడ్డి, అజజూర్ రెహమాన్, మున్వర్‌బాషా, నాగరాజు, వెంకటసుబ్బయ్య, హఫీజుల్లా, వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ బాషా, మురళీకుమార్, రామమోహన్‌రెడ్డి, శివారెడ్డి, లక్ష్మినారాయణ, రఘుప్రసాద్ పాల్గొన్నారు.

**బద్వేలు :**



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి అనంతరం తహశీల్దార్ కె.వెంకటరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘ నాయకులు మాదన విజయ్‌కుమార్, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, జి.వెంకట సుబ్బారెడ్డి, శశిధర్ కుమార్, పి.వి.చంద్రశేఖర్, గురు ప్రసాద్, చక్రపాణి, శివప్రసాద్, రామసుబ్బారెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

**రాజంపేట :**

ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వై.ఎస్.జగన్ వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఫ్యాప్టో అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు.

## కర్నూలు జిల్లా

సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో జిల్లా చైర్మన్ హెచ్.తిమ్మన్న అధ్యక్షత వహించారు.



ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర నేతలు జి.హృదయరాజు, సురేష్‌కుమార్, ప్రకాష్, సుధాకర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. యుటియఫ్ జిల్లా నాయకులు జయరాజు, రవికుమార్, వీరారెడ్డి, హేమంత్ కుమార్, ఇతర సంఘాల నేతలు కమలాకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

**ఎమ్మిగనూర్ :**




సిపిఎస్ రద్దు చేయాలని ఫ్యాప్టో నాయకులు కె.కృష్ణ, జె.యల్లప్ప, జి.బసవరాజు, కె.కాశీం, ఎన్.నాగమణి, ప్రసన్నరాజు, బి.రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అడివన్న, బాబయ్య, పాటిల్ ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :**

సిపిఎస్ రద్దు అయ్యేంత వరకు పోరాటాలు కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు జవహర్‌నాయక్, అమీర్‌హమద్, బాలాజీరావు, జాకీర్‌హుస్సేన్ అన్నారు. సెప్టెంబర్ 1న అంబేడ్కర్ స్ఫూర్తి కేంద్రం నుంచి ఉపాధ్యాయులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటరత్నం, గోవిందు, జక్కం దాసురాం, బాలాజీ నాయక్ తదితరులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

**కోవెలకుంట్ల :**

సిపిఎస్‌ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి సెప్టెంబర్ 1న ర్యాలీ నిర్వహించారు. కోవెలకుంట్ల ఫ్యాప్టో చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ బాబా ఫకృద్దీన్ మాట్లాడారు. ఫ్యాప్టో నాయకులు వెంకటయ్య, నబీరసూల్, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, కిరణ్, మదార్‌వలి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మనోహర్, హుస్సేన్‌బాష, అనిల్, రవీంద్రారెడ్డి, రహ్మతుల్లా, మహబూబ్‌వలి, ఓబులేసు పాల్గొన్నారు.

**బనగానపల్లె :**

సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఫ్యాప్టో కన్వీనర్ బి.మాధవస్వామి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రకాష్, ఫ్యాప్టో నాయకులు మనోహర్, మధుసూధన్, దస్తగిరి, మద్దిలేటి నాయక్, నాగరాజు, ఓబులేసు, వెంకటకృష్ణుడు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1 నిరసన ర్యాలీలు విజయవంతం

ఫ్యాప్టో ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు మరియు బదిలీలు వెంటనే నిర్వహించాలని అనంతపురం జిల్లాలో అనంతపురం, ఉరవకొండ, తాడిపత్రి కేంద్రాల్లో 3 చోట్ల నిరసన ర్యాలీలు నిర్వహించడమైనది.

**అనంతపురం :**




అనంతపురం జిల్లా కేంద్రంలో ఎన్‌జిఓ హోమ్‌నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని, కమిటీలతో కాలయాపన చేయ రాదని, ప్రభుత్వం నిర్లక్ష్యము చేస్తే మరిన్ని ఉద్యమాలతో ముందు కెళ్తామన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయ బదిలీలు లేవని, దసరా సెలవుల్లో బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కోశాధికారి సాయినాథ్‌బాబు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటేశ్వర రావు, నాయకులు శ్రీనివాసులు, హెన్రీ, చంద్రమోహన్, కొండప్ప, లింగమయ్య, రామకృష్ణ, సుబ్బరాయుడు, గోపాల్, శివరుద్ర తదితరులు పాల్గొన్నారు. ఇతర సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :**

ఉరవకొండ పట్టణంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ర్యాలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి టవర్‌క్లాక్ మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్పచౌదరితోపాటు ర్యాలీలో నాయకులు నాగరాజు, రాజశేఖర్, శేఖర్, దస్తగిరి, రఘు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**తాడిపత్రి :**

ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ తాడిపత్రి తహశీల్దార్ కార్యాలయం వరకు జరిగింది. తహశీల్దార్‌కి సిపిఎస్ రద్దు కొరకు, బదిలీలు చేయాలని వినతిపత్రం ఇవ్వడమైనది. జిల్లా కార్యదర్శి రఘురామయ్య ఆధ్వర్యంలో నాయకులు సూర్యనారాయణ, రామకృష్ణ, లక్ష్మినారాయణ, నారాయణస్వామి, పరిజీవలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది రామ్ జెఠ్మలానీ కన్నుమూత



ప్రముఖ న్యాయవాది, కేంద్ర మాజీ మంత్రి రామ్‌జెఠ్మలానీ కన్నుమూశారు. ఆయన వయస్సు 95 ఏళ్లు. గతకొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సెప్టెంబర్ 8న తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

1923 సెప్టెంబర్ 14న సింధ్ ప్రావిన్సులోని సిఖర్పూర్‌లో జన్మించారు. సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాదిగా ఎన్నో కేసులు వాదించారు. బార్ కౌన్సిల్ చైర్మన్‌గానూ బాధ్యతలు నిర్వహించారు.

ఆరు, ఏడో లోక్‌సభలలో సభ్యుడిగా ఉన్నారు. ముంబై నుంచి రెండు సార్లు బీజేపీ నుంచి గెలిచారు. వాజ్‌పేయి సర్కార్‌లో న్యాయశాఖ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

# యస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు


ఏలూరులో


శ్రీకాకుళంలో


రాష్ట్ర కార్యాలయంలో


గుంటూరులో


ఒంగోలులో


కాకినాడలో


విశాఖలో


నెల్లూరులో


కర్నూలులో

# జిల్లా మధ్యంతర కౌన్సిల్


అనంతపురంలో


కృష్ణాలో


నెల్లూరులో


గుంటూరులో


విశాఖపట్నంలో


ప్రకాశంలో

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 11/09/2019 Dt. of Posting 16,17/09/2019 No.of Pages : 60 Lience No. D/VJ/159/2018-20

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు


రాష్ట్ర కార్యాలయంలో


గుంటూరులో



ప్రకాశంలో


అనంతపురంలో


కర్నూలులో


శ్రీకాకుళంలో


కడపలో


నెల్లూరులో


తిరుపతిలో


అమలాపురంలో


భీమవరంలో


విశాఖలో


విజయనగరంలో

To

______________________________

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao